నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
18వ వసంతంలోకి...




బుధవారం 22, జనవరి 2025 8 పేజీలు

## నేడే ఇల్లందులో మంత్రి పొంగులేటి పర్యటన

### అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు



**ఇల్లందు టౌన్,సూర్య(మేజర్‌న్యూస్)-** పలు అభివృద్ధి పనులను ప్రారంభించేందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ, గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి బుధవారం సాయంత్రం ఇల్లందుకు వస్తున్నారని ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు మంగళవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మొదటగా జిల్లాలోని నేలకొండపల్లి మండలంలో ఉదయం నుండి మధ్యాహ్నం వరకు పలు అభివృద్ధి పనులను ప్రారంభించి సాయంత్రం నాలుగు గంటలకు ఇల్లందు, లలితాపురం బిటి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని దమ్మాలపాటి పేర్కొన్నారు.

2లో



# బినామీలను నమ్మి మోసపోకండి

- అర్హత కలిగిన వారందరికీ ప్రభుత్వ పథకాలు
- కమర్షియల్ భూములకు రైతు భరోసా వర్తించదు.. వాళ్లు వ్యవసాయం చేస్తే ఇస్తాం
- పథకాల జాబితాలో పేరు రానివారు మళ్లీ దరఖాస్తు చేసుకోవచ్చు
- వలస ఆదివాసీలు పోడు పేరుతో అడవులు నరికితే ఉపేక్షించేది లేదు

జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్

**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్) -** ప్రభుత్వ పథకాలు ఇప్పిస్తామని ఎవరైనా బినామీలు మీ వద్దకు వచ్చి డబ్బులు అడిగితే అలాంటి వారిని నమ్మి మోసపోవద్దని భద్రాద్రి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. మంగళవారం చంద్రుగొండ మండలం మద్దుకూరు గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణలో నిర్వహించిన ప్రజాపాలన గ్రామసభను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించారు. అనంతరం లబ్ధిదారుల జాబితాను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్యదర్శి, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల, పదకాల లబ్ధిదారుల జాబితాను గ్రామసభలో చదివి వినిపించారు.

2లో



## ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హుల ఎంపిక

### జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

- పథకాల అమలు నిరంతర ప్రక్రియ
- నూతన కార్యక్రమాల లబ్ధిదారుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి
- ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం 6వ డివిజన్‌లో నిర్వహించిన గ్రామ/ వార్డు సభలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్

7వ పేజీలో...

## విలువలకు నిలువెత్తు ప్రతిరూపం నేటి దినపత్రిక సూర్య

### ఎస్సై మహమ్మద్ రఫీ..



**ఏన్కూర్ సూర్య మేజర్ న్యూస్:** నేటి దినపత్రిక సూర్య విలువలతో కూడిన వార్తలతో సమాజానికి దిశ నిర్దేశం చేస్తుందని ఏన్కూర్ ఎస్సై మహమ్మద్ రఫీ అన్నారు. మంగళవారం పోలీస్ స్టేషన్లో సూర్య దినపత్రిక 2025 క్యాలెండర్‌ను ఎస్ఐ రఫీ ఆవిష్కరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. సమాజంలోపత్రికల పాత్ర కీలకమైందనిఅన్నారు.సంచలన కథనాలు, సమాజాన్నిచైతన్య పరిచే కథనాలు ఎన్నో ప్రచురిస్తూ సూర్య పత్రిక ముందుందన్నారు. మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా తమ ప్రయాణాన్ని మార్చుకుంటూ ఎప్పటికప్పుడు వాస్తవ కథనాలకు ప్రజలకు సూర్య అందిస్తుందని ఆయన కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఏన్కూరు సూర్య విలేకర్ సయ్యద్ పాషా, హెడ్ కానిస్టేబుల్ కొండయ్య పోలీస్ సిబ్బంది రమేష్, సీతారామరాజు, నరేష్, వినయ్ తదితరులు పాల్గొన్నారు.

## అప్రమత్తతే ఆయుధం




- సైబర్ నేరాల పై జిల్లా ప్రజలు అప్రమత్తంగా ఉండాలి
- గుర్తింపు లేని మల్టీ లెవెల్ మార్కెటింగ్ కంపెనీల మోసాల బారిన పడకండి
- జిల్లా ఎస్పీ రోహిత్ రాజు

2లో



## అయితగాని జనార్ధన్‌కు తెలుగు కీర్తి అవార్డు

### వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమి, టీ ఏ ఎన్ ఎ బుక్ ఆఫ్ రికార్డ్స్ మరియు శ్రీ శ్రీ కళావేదికల సంయుక్త సత్కారం

**ఖమ్మం, సూర్య మేజర్ న్యూస్:** తెలుగు సాహితీ లోకంలో వివిధ సాహిత్య ప్రక్రియల్లో ప్రతిభను కనబరిచిన వారికి శ్రీ శ్రీ కళావేధిక మరియు వరల్డ్ రైటర్స్ ఫోరం, వరల్డ్ పోయెట్రీ అకాడమి, టీ ఏ ఎన్ ఎ బుక్ ఆఫ్ రికార్డ్స్ వారు సంయుక్తంగా జాతీయ ప్రతిభా పురస్కారాలు అందించారు. విజయవాడ నగరంలో శ్రీ కౌత పూర్ణానంద విలాస్ కళావేధికలో జరిగిన జాతీయ స్థాయి కార్యక్రమంలో ఈ అవార్డుల ప్రధానోత్సవం నిర్వహించారు. ఉమ్మడి తెలుగు రాష్ట్రాలకు చెందిన సాహిత్యంలో ప్రతిభ కనబరిచిన యువ కవులకు, రచయితలకు ఈ అవార్డులు అందజేశారు. విశిష్టమైన ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లాకు చెందిన అయితగాని జనార్ధన్ సాహితీ ప్రతిభకు గాను ఆయనకు తెలుగు కీర్తి అవార్డు అందజేశారు.

2వ పేజీలో...

# నేడే ఇల్లందులో మంత్రి పొంగులేటి పర్యటన

మొదటి పేజీ తరువాయి

సాయంత్రం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ఎదురుగా నిర్మించిన కేంద్ర గ్రంథాలయ భవనాన్ని ప్రారంభోత్సవం చేయనున్నారని తెలిపారు.ఆ తర్వాత ఇల్లందు- ఎన్టీఆర్ సర్కిల్, బుగ్గవాగు సుందరీకరణ శంకుస్థాపన చేయనున్నారని, మున్సిపల్ గెస్ట్‌హౌస్ ఆధునీకరణ పనులకు శంకుస్థాపన, మున్సిపల్ కార్యాలయంలో నిర్వహించే జనరల్ బాడీ సమావేశమునకు హాజరవుతారని దమ్మాలపాటి తెలిపారు. సాయంత్రం 22వ వార్డులోని సింగరేణి గెస్ట్ హౌస్ దగ్గర సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని తెలిపారు. స్థానిక గోవింద్ సెంటర్ పాకాల రోడ్డు సెంట్రల్ లైటింగ్, డివైడర్స్ ప్రారంభోత్సవం, ప్రాథమిక ఆరోగ్య కేంద్ర భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మంత్రివర్యులతోపాటు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, హాజరుకానున్నారని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులు వార్డు కౌన్సిలర్లు, నాయకులు ప్రజాప్రతినిధులు, అన్ని శాఖల అధ్యక్ష కార్యదర్శులు, పాల్గొనాలని కోరారు.

# అయితగాని జనార్ధన్‌కు తెలుగు కీర్తి అవార్డు

మొదటి పేజీ తరువాయి

కార్యక్రమానికి ముఖ్య అతిథిగా బోయి భీమన్న సతీమణి బోయి హైమావతి, శ్రీ శ్రీ కళావేదిక సీ ఈ ఓ డాక్టర్ కత్తిమండ ప్రతాప్, జాతీయ కన్వీనర్ రమావతి, ఈశ్వర్ భూషణ్, బోయపాటి చంద్రశేఖర్, తీగల సుదర్శన్ తో బాటు రెండు తెలుగు రాష్ట్రాల సాహితీ వేత్తలు, కవులు, కళాకారులు పాల్గొన్నారు.

# అప్రమత్తతే ఆయుధం




**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)**– మల్టీ లెవెల్ మార్కెటింగ్ మోసాలపై అలర్ట్ గా ఉండాలని జిల్లా ఎస్పీ రోహిత్ రాజు జిల్లా ప్రజలకు విజ్ఞప్తి చేశారు. వ్యవసాయ ఉత్పత్తులు,హెర్బల్,హెల్త్ కేర్, ఇతర గృహోపకరణాల మార్కెటింగ్ పేరుతో కొత్త తరహా మోసాలు జరుగుతున్నాయని జిల్లా ఎస్పీ మంగళవారం రోజున ఒక ప్రకటనను విడుదల చేశారు.తక్కువ సమయంలో ఎక్కువ లాభాలు ఇస్తామని మల్లీ మల్టీ లెవెల్ మార్కెటింగ్ (పిరమిడ్ మోసాలు) మళ్ళీ ప్రారంభమయ్యాయన్నారు.గొలుసుకట్టుగా అమాయకులను వల వేసి మోసం చేస్తున్నారన్నారు. ఇటీవల కాలంలో రాష్ట్రంలోని కొన్ని జిల్లాల్లో ఈ విధమైన మోసాలకు కొంతమంది వ్యక్తులు పాల్పడుతున్నారని,అలాంటి వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు.ఈ తరహా మోసాల బారిన పడకుండా ప్రజలు ఎప్పటికప్పుడు అప్రమత్తతతో వ్యవహరించాలని కోరారు.విలాసవంతమైన వస్తువులిస్తామని,ప్లాట్లు రిజిస్ట్రేషన్ చేస్తామని,విదేశీ యాత్రలకు పంపుతామని,రకరకాల మాయమాటలతో ఆఫర్లు పెట్టి,ప్రజల నుండి మొదటగా సభ్యత్వాలను స్వీకరించి,వారితో మరికొంతమందిని సభ్యులుగా చేర్పించే ప్రయత్నం చేస్తూ ఎంత ఎక్కువ మందిని సభ్యులుగా చేర్పిస్తే అంత అధిక మొత్తంలో డబ్బులు తిరిగొస్తాయని నమ్మించి ప్రజల్ని మభ్యపెట్టి కొత్త కొత్త టెక్నిక్ లతో సైబర్ నేరగాళ్లు మార్కెట్లోకి వస్తున్నారన్నారు.ఇలాంటి స్కీం లలో తొలుత చేరిన తక్కువ మందికి లాభాలు చూపించి, మిగిలిన అందరి సొమ్ము కొల్లగొడతారని తెలిపారు.ఇలాంటి నూతన స్కీం ల పట్ల, నేరగాళ్ల పట్ల ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాల్సిన అవసరముందన్నారు. ఎటువంటి సంబంధం లేని వాళ్ళు మనకు ఏ విధమైన ఆర్థిక ప్రయోజనం ఊరికే చెయ్యరనే విషయాన్ని గ్రహించాలని తెలిపారు.మనల్ని నమ్మించి,మభ్యపెట్టి, వంచించి మన దగ్గరి,మన ద్వారా మరికొందరి కష్టార్జితాన్ని కొల్లగొట్టడమే మోసగాళ్ల పని అని తెలిపారు.ఇలాంటి నేరాల పట్ల మొబైల్ ఫోన్లను చూసే మనకు పేస్ బుక్ ,వాట్సాప్, టెలిగ్రామ్, ఇన్స్టాగ్రామ్, యూట్యూబ్, ఈ-మెయిల్, ఫోన్ కాల్ ల ద్వారా మీ దృష్టిని ఆకర్షించే ఇటువంటి కుట్రలకు ఎట్టిపరిస్థితుల్లో లొంగవద్దని తెలిపారు.తొందరపడి బాధలను,నష్టాలను కొని తెచ్చుకోవద్దన్నారు.ఒకవేళ మీరు అన్ని జాగ్రత్తలను తీసుకున్నా కూడా మోసపోయిన పక్షంలో ఒక్క క్షణం కూడా ఆలస్యం చెయ్యకుండా 1930 టోల్ ఫ్రీ నంబర్ కి గానీ లేదా మీ సమీప పోలీస్ స్టేషన్ లో నైనా వెంటనే పూర్తి వివరాలతో ఫిర్యాదు చెయ్యాలని సూచించారు.సైబర్ మోసాల బారిన పడిన బాధితులు ఎంత త్వరగా ఫిర్యాదు చేయగలిగితే అంత త్వరగా వారు కోల్పోయిన నగదును తిరిగి పొందవచ్చని తెలిపారు.

# బినామీలను నమ్మి మోసపోకండి







వెంటనే స్పందించిన కలెక్టర్ మళ్లీ దరఖాస్తు చేసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. అధికారులు కూడా వెరిఫికేషన్ చేసి అర్హత ఉంటే వెంటనే వర్తింపజేయాలన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... గతంలో మీ సేవలో ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తు చేసుకునేవారని ఆ దరఖాస్తులు ప్రభుత్వం వద్ద ఉండటం ద్వారా ఎవరు లబ్ధిదారులో ఎవరు లబ్ధిదారులు కాదో అనే విషయం తెలియక ఎంతోమంది తమ పనులు మానేసుకొని ఆఫీసుల చుట్టూ తిరిగే వారని. అలాంటి ఇబ్బందులు ప్రజలు పొడొద్దనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం ప్రజా పాలన ద్వారా అందరి వద్ద దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందన్నారు. స్వీకరించిన దరఖాస్తుల్లో లబ్ధిదారుల పేర్లను గ్రామసభ సాక్షిగా బహిర్గతం చేయడం జరుగుతుందని. ఇలా చేయడం వల్ల అసలైన లబ్ధిదారులు ఎంపిక సులువుగా జరుగుతుందన్నారు. అలాగే అర్హత ఉండి కూడా పేరు రానివారు మరల ఈ గ్రామ సభ ద్వారా దరఖాస్తు చేసుకునే అవకాశం కలుగుతుందన్నారు. అలాగే రైతు భరోసా రైతులు వ్యవసాయం చేసే భూములను మాత్రమే పరిగణలోకి తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే కమర్షియల్ గా వినియోగిస్తున్న భూములకు రైతు భరోసా వర్తించదన్నారు. ఒకవేళ రైతులు తిరిగి అదే భూముల్లో వ్యవసాయం కొనసాగిస్తే అలాంటి వారికి కూడా రైతు భరోసా కల్పిస్తామన్నారు. ఇందిరమ్మ ఇళ్ల పథకం కూడా నిరుపేదలైన వారిని ముందుగా గుర్తించడం జరిగిందన్నారు. ఎక్కువగా పూరి గుడిసెలు, మట్టి ఇళ్ళు, తార్పాలిన్ కట్టుకున్న ఇళ్లు, అలాగే సిమెంట్ బ్రిక్స్ రేకులు వేసుకున్న ఇళ్లకు ఇందిరమ్మ ఇళ్లు వర్తింపచేయడం జరుగుతుందన్నారు. అలాగే భూమి లేని వారు వివరాలు కూడా తీసుకో వడం జరిగిందని. ప్రభుత్వం సూచనల మేరకు వారికి కూడా వర్తింప చేస్తామన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం కింద 2022 సంవత్సరం లో ఉపాధి హామీలో పనిచేసిన భూమిలేని ఉపాధి కూలీలకు, ఈ పథకం వర్తింపజేయడం జరిగిందన్నారు. ఇంకా అర్హులైన వారి పేర్లు రాకుంటే వెంటనే దరఖాస్తు చేసుకోవాలన్నారు. అలాగే ముఖ్యంగా ఈ ప్రాంతంలో వలస ఆదివాసీలు ఎక్కువగా ఉన్నారని అలాంటి వారికి కూడా విద్య, వైద్యం, ఉపాధి, అందిస్తామన్నారు అలాగే వచ్చిన వలస ఆదివాసీలు అడవులను నరకకుండా ఉండాలన్నారు. పోడు పేరుతో అడవులను నరికితే ఎట్టి పరిస్థితుల్లో కూడా ఉపేక్షించేది లేదన్నారు. ముఖ్యంగా వలస ఆదివాసీలు జనావాసాల్లోకి వచ్చి ప్రభుత్వ పథకాలు పొంది లబ్ధి పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ డి ఆర్ డి ఏ విద్య చందన, తహశీల్దార్‌బి సంధ్యారాణి, ఎంపీడీవో బయ్యారపు అశోక్, గుంపెన సొసైటీ వైస్ చైర్మన్ నల్లమోతు వెంకటనారాయణ, పంచాయతీ కార్యదర్శి కృష్ణవేణి, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు నల్లమోతు రమణ, సుంద్రు విజయ్, నల్లమోతు రఘుపతిరావు, నల్లమోతు వేణు, గ్రామస్తులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు..

# వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించిన న్యాయమూర్తి జి.భానుమతి



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)**– జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి జి.భానుమతి మంగళవారం కొత్తగూడెంలోని నాలుగు వసతి గృహాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. కళాశాల బాలికల వసతిగృహము ఏ పవర్ హౌస్ బస్తీ, పోస్ట్ మెట్రిక్ గర్ల్స్ హాస్టల్ ఏ పవర్ ఆఫ్ బస్తి, సింగరేణి ఉమెన్స్ కాలేజీ ఎదురుగా ఉన్న బీసీ బాలికల వసతి గృహము, ప్రభుత్వ గిరిజన బాలికల వసతి గృహములను ఆకస్మిక తనిఖీ చేసి విద్యార్థులకు అందుతున్న సౌకర్యాలపై ఆరా తీశారు. విద్యార్థులకు నాణ్యమైన విద్యతో పాటు మెరుగైన సదుపాయాలు కల్పించాలని వార్డెన్స్ కు ఆదేశించారు. ఈ సందర్భంగ వసతి గృహం లోని తరగతి గదులు, కిచెన్ రూం, స్టోర్ రూమ్ లను న్యాయమూర్తి పరిశీలించారు. పారిశుధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని హాస్టల్ సిబ్బందిని ఆదేశించారు. విద్యార్థులకు అందిస్తున్న ఆహార మెనూ ను పరిశీలించి నాణ్యమైన ఆహారాన్ని విద్యార్థులకు అందించాలని హాస్టల్ వార్డెన్ కు తెలిపారు. ఈ నాలుగు హాస్టల్స్ లలో ఆహారపు మెనును, సమయపాలన పాటించని సిబ్బంది పట్ల న్యాయమూర్తి అసహనం వ్యక్తం చేసారు. న్యాయమూర్తి తో పాటు డిప్యూటీ లీగల్ ఎయిడ్ డిఫెన్స్ కౌన్సిల్ పి.నిరంజన్ రావు, సీనియర్ న్యాయవాది మెండు రాజమల్లు తనిఖీ లో పాల్గొన్నారు.

# టేకులపల్లిలో గ్రామ సభలు





**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)** – టేకులపల్లి మండలంలోని ముత్యాలపాడు క్రాస్ రోడ్ పంచాయతీ, రాంపురం, చుక్కల బోడు, రోళ్ళపాడు, పెట్రాంచెలక, కుంటాల్ల, ఎర్రాయిగూడెం, ముక్కంపాడు, బర్లగూడెం గ్రామపంచాయతీలలో మంగళవారం గ్రామ సభలను అధికారులు నిర్వహించారు. ఈ సందర్భంగా ముత్యాలంపాడు క్రాస్ రోడ్ గ్రామపంచాయతీ గ్రామ సభలో కాసేపు గందరగోళం నెలకొంది. నిజమైన లబ్ధిదారులు ఎంపిక చేయట్లేదని అనర్హులని ఎంపిక చేశారని గ్రామస్తులు కాసేపు ఆందోళనకు దిగారు. దీంతో అధికారులు లబ్దిదారులు దరఖాస్తు ఇవ్వాలని వాటిని పరిశీలించి ఎంపిక చేస్తామని స్పెషల్ ఆఫీసర్ ఏడిఏ లాల్ చందు తెలిపారు. పలు పంచాయతీలలో ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కోసం జరుగుతున్న గ్రామ సభలు, గందరగోళం మధ్య కొనసాగాయి. ఒకే కుటుంబంలో ఎక్కువ మంది పేర్లు ఉన్నాయని, నిజమైన లబ్దిదారుల పేర్లు లేవని ముత్యాలపాడు క్రాస్ రోడ్ పంచాయతీ గ్రామంలోని గ్రామసభలో అర్హులైన లబ్దిదారులకు ఆత్మీయ రైతు భరోసా జాబితాలో పేర్లు రాలేదని అసలైన లబ్దిదారులు ఎంపిక చేయాలని కుంటల్ల, చుక్కలబోడు, ముత్యాలపాడు క్రాస్ రోడ్ గ్రామపంచాయతీలో గ్రామస్తులు ఆందోళన చేపట్టారు. స్థానిక సంస్థల ఎన్నికల కోసం ప్రభుత్వం డ్రామాలు ఆడుతుందంటూ ప్రజలు మండి పడుతున్నారు. మార్పు కోసం కాంగ్రెస్‌కు ఓటేస్తే మా బతుకులను ఆగం చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాగా, ఈ నెల24 వరకు గ్రామ సభలు కొనసాగనున్నాయి.

# ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ జిల్లా కన్వీనర్‌గా జనపరెడ్డి గోపి కృష్ణ ఎన్నిక

**కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్)**– ఇండియన్ లీగల్ ప్రొఫెషనల్స్ అసోసియేషన్ (ఐ.యల్.పి.ఏ.) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ నూతన కన్వీనర్ గా కొత్తగూడెం జిల్లా కోర్టు సీనియర్ న్యాయవాది జనపరెడ్డి గోపి కృష్ణ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కొత్తగూడెం పట్టణంలోని ఐ.యల్.పి.ఏ. జిల్లా కార్యాలయంలో కోర్ కమిటీ సమావేశంలో గోపి కృష్ణ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం గోపి కృష్ణ మాట్లాడుతూ తనపై నమ్మకంతో తనకు జిల్లా కన్వీనర్ భాధ్యతలు ఇచ్చిన రాష్ట్ర కమిటీకి ధన్యవాదాలు తెలిపారు. బాబా సాహెబ్ అంబేద్కర్, జ్యోతిరావు పూలే ఐడియాలజీ ను ముందుకు తీస్కోనిపోవుటకు కృషి చేస్తానని, న్యాయవాదులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడం కోసం రాజీలేని పోరాటాలు సంఘం తరుపున చేస్తానని తెలిపారు. గోపి కృష్ణ నియామకం పట్ల సీనియర్ న్యాయవాదులు వి.వి. సుధాకర్ రావు, కోదుమూరి సత్యనారాయణ, యస్.విజయ భాస్కర్ రెడ్డి, ఎర్రపాటి కృష్ణ, నర్సింగోజు నరసింహాచారి, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# తుది శ్వాస వరకు ప్రజాక్షేత్రంలోనే





**సోలార్ విద్యుత్ తో పేదల కళ్ళల్లో వెలుగులు..**

**ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..**

**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్ ) –** తనకు రాజకీయ బిక్ష పెట్టి, తనను కొడుకులా ఆదరించిన నియోజకవర్గ ప్రజలకు సేవ చేసుకుంటూ తుది శ్వాస వరకు ప్రజాక్షేత్రంలోనే ఉంటానని స్థానిక శాసనసభ్యులు జారే ఆదినారాయణ అన్నారు. సోలార్ విద్యుత్ ప్రాజెక్ట్ లో గండగులపల్లి గ్రామం ఎన్నికైన సందర్భంగా ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయం ఆవరణంలో మంగళవారం సోలార్ ప్రాజెక్టు పై అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారుమూల గిరిజన గ్రామాలు, రైతుల కోసం రాష్ట్ర ప్రభుత్వం నూటిక నూరు శాతం సబ్సిడీతో అందించే సోలార్ విద్యుత్తు వినియోగాన్ని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని ఆయన ప్రజలను కోరారు. ఈ క్రమంలోనే సోలార్ పైలెట్ ప్రాజెక్టుగా గండగులుపల్లి గ్రామం ఎంపిక అవడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సోలార్ వినియోగంపై ఆయన ప్రజలకు అవగాహన కలిగించారు. ఎండ వేడికే విద్యుత్ తయారయ్యి తద్వారా వచ్చిన విద్యుత్ ను ఇంట్లో విద్యుత్ తో నిత్యవసరంగా వాడుకునే వస్తువులకు విద్యుత్ సరఫరా అవుతుందన్నారు. ఈ దిశలోనే రైతులకు కూడా పంట భూములలో విద్యుత్ సరఫరాతో బోర్లను త్వరలోనే ఏర్పాటు చేయనున్నట్లు ఆయన తెలిపారు. గ్రామాల అభివృద్ధి కోసం సాయి శక్తుల కృషిచేసి ప్రజా సంక్షేమానికి బాటలు వేస్తానన్నారు. అంతేకాకుండా స్త్రీ శక్తి పథకాలలో ప్రభుత్వం మంజూరు చేసే కార్యక్రమాలను సద్వినియోగం చేసుకొని మహిళలు అభివృద్ధి చెందాలన్నారు. మహిళా సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని మహిళలను చైతన్యవంతం చేయటం కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉచిత బస్సు, గృహలక్ష్మి, ఉచిత గ్యాస్, డోక్రా మహిళలకు రుణాలు వంటి కార్యక్రమాలను చేపట్టడం జరిగిందన్నారు. నియోజకవర్గ ప్రజల బిడ్డగా ప్రజలకు సేవ చేసి రుణం తీర్చుకునే భాగ్యం దేవుడు కల్పించాడని, నిత్యం ప్రజల కోసం పాటుపడతానని తెలిపారు. విద్యుత్ అధికారుల పనితీరు భేష్ గా ఉందని ఇప్పటికే నియోజకవర్గంలో 4 విద్యుత్ నూతన స్తంభాలను అమర్చడం జరిగిందని తెలిపారు. జిల్లా మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, బట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాసరెడ్డి సహాయ సహకారాలతో నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేయడం కోసం పాటుపడతానన్నారు. ఈ కార్యక్రమంలో విద్యుత్ శాఖ ఎస్ఇడి మహేందర్, డి ఈ నందయ్య, ఏ ఈ లు రమేష్, సాయికిరణ్,రవి, సబ్ ఇంజనీర్ వెంకట్, విజయ్, శివ శంకర్, ఎస్ఎల్ఐ రత్నాజీ, సురేష్, మాజీ ఎంపీపీ సోయం ప్రసాద్, మండల కాంగ్రెస్ నాయకులు చిన్నశెట్టి యుగంధర్, ఎర్రా వసంతరావు,గిరిజన సహకార సంఘం అధ్యక్షులుమడకం రాజేష్, మాజీ సర్పంచ్ కొరసా సాగర్,కాంగ్రెస్ పార్టీ యువజన నాయకుడు కాసాని నాగప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# భద్రాచలంలో నాలుగు రోజులు గ్రామసభలు నిర్వహించాలి

**గ్రామసభలోనే అధికారులు అర్హులను గుర్తించాలి...**

**అధికారులు హడావుడి చేయవద్దు**

**లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా ఉండాలి.**

**అర్హులకు అన్యాయం జరుగుతే ఊరుకొం**

**సిపిఐఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులుబాల నర్సారెడ్డి డిమాండ్...**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్)–** ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే అతిపెద్ద గ్రామ పంచాయతీగా ఉన్న భద్రాచలం మేజర్ గ్రామపంచాయతీలోనాలుగు రోజులు గ్రామ సభలు నిర్వహించాలని ప్రభుత్వ సంక్షేమ పథకాల లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా జరగాలని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు బాల నర్సారెడ్డి డిమాండ్ చేసారు. ఈనెల 26న ప్రభుత్వం ప్రారంభించే నాలుగుసంక్షేమ పథకాలు అర్హులైన వారికె అందాలంటే భద్రాచలం పట్టణంలోఉన్న 23 వార్డులలో ఒకరోజుకు ఐదు వార్డులు చొప్పున నాలుగు రోజులపాటు గ్రామ సభలు నిర్వహించి గతంలో దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులను అదేవిధంగా నూతనంగా దరఖాస్తు చేసుకునే లబ్ధిదారుల జాబితాలను తయారు చేసి పారిదర్శకంగా అర్హులను గుర్తించాలన్నారు. ఇప్పటికే రేషన్ కార్డులు, సొంత ఇల్లు,లేక వేలాది మంది పేదలు రేవంత్ రెడ్డి సర్కార్ సొంత ఇంటి కల నెరవేరుస్తుందని ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారన్నారు. అర్హులైన పేద ప్రజలకు ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, రైతు భరోసా, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశ పెడుతున్న పలు సంక్షేమ పథకాలు పేదలకు అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలన్నారు. ఒక్కరోజు గ్రామ సభ పెట్టి అధికారులు ప్రజలను గందరగోళానికి గురి చేయవద్దని ఆయన హితవు పలికారు. ఇందిరమ్మ ఇండ్లు రేషన్ కార్డులు సర్వే కొరకు అధికారులు, బిఎల్ఓల ను తూ..తూ మంత్రంగా సర్వే నిర్వహించమని ఒత్తిడికి గురి చేయటం సరైనది కాదని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాలు అందాలంటే అధికారులు హడావుడి చేయవద్దనిఆయన సూచించారు. గ్రామ సభలో లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా లేకుంటే సిపిఐ ఎం ఆధ్వర్యంలో పేదల పక్షాన పోరాటం చేస్తామని హెచ్చరించారు.

# వైభవోపేతంగా ఇల్లందు పట్టణంలో శ్రీ కుసుమ హరినాధుల ఊరేగింపు




**ఏకరూప దుస్తులు ధరించిన ప్రచార సేవా సమితి సభ్యులు**

**కోలాటం, డప్పు డాన్సులతో ఉర్రూతలూగించిన మహిళలు**

**ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందు పట్టణంలో ఈనెల 18 నుండి 20 వరకు మూడు రోజులపాటు నిర్వహించిన శ్రీ కుసుమ హరినాధ 80వ ఆనంద మేళోత్సవాలు సోమవారం రాత్రి తో ముగిశాయి. శ్రీ కుసుమ హరినాధుల చిత్రపటాలకు భక్తిశ్రద్ధలతో పూజా కార్యక్రమాలు నిర్వహించిన భక్త బృందం చివరి రోజున ఊరేగింపు కార్యక్రమాన్ని అత్యంత వైభఓపేతంగా నిర్వహించారు. మేళ తాళాలు, మంగళ వాయిద్యాలతో పట్టణంలోని పటేల్ చౌక్ నుండి బయలుదేరి అంబజార్, జగదంబ సెంటర్, పాత బస్టాండ్ బుగ్గవాగు సెంటర్ నుండి తిరిగి పటేల్ చౌకు సభా ప్రాంగణానికి చేరుకున్నారు. అత్యంత శోభానమాయంగా, విద్యుత్ దీపాలతో అలంకరించిన హంస వాహనంపై కుసుమ హరినాధుల ప్రతిమలను ఊరేగించారు. దారి పొడుగునా కుసుమ హర నామస్మరణతో భక్తజనులు పెద్ద ఎత్తున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా కుసుమహరినాధులను దర్శించిన భక్తులకు నిర్వాహకులు తీర్థప్రసాదాలను అందజేశారు. ఈ ఉత్సవాలకు ఖమ్మం, కొత్తగూడెం, జిల్లాల నుండి కాకుండా తెలుగు రాష్ట్రాలలోని మనుబోలు, మచిలీపట్నం, హనుమకొండ, కర్నూలు, రాజమండ్రి, హైదరాబాద్, వరంగల్, పొదిలి, బరంపురం, దువ్వాడ, విజయవాడ, నెల్లూరు, చిట్టి పాలెం, గుంటూరు, ఒంగోలు, అనకాపల్లి, కావలి, ఆకివీడు, జీడిమెట్ల, మంగళగిరి, గంటలమ్మ పాలెం, జనగామ తదితర ప్రాంతాల నుండి కుసుమ హరినాధ ప్రచార సేవ సంస్థ సభ్యులు హాజరయ్యారు. అంతేకాకుండా ఈ ఆనంద మేలోత్సవంలో ఉపన్యాసకులు తాము చేసిన ప్రసంగాలు భక్తుల హృదయాలకు ఆ కట్టు కుపోయాయి.

**మూడు రోజులపాటు శ్రమించిన ఇల్లందు సేవా సమితి సభ్యులు**




శ్రీ కుసుమ హరినాధ ప్రచార సంస్థ హైదరాబాద్ వారిచే ఇల్లందు పట్టణంలో నిర్వహించిన 80 వ ఆనంద మేలు ఉత్సవాలలో కుసుమ హరినాధ సేవ సమితి ప్రచార సంస్థ సంయుక్త కార్యదర్శి పుల్లూరు స్వరాజగుప్త, కోశాధికారి పుల్లూరు హరనాథ్, మహిళా ప్రతినిధి పుల్లూరు జ్యోతి, సభ్యులు పుల్లూరు పుల్లూరు సురేష్, పుల్లూరు సతీష్, జొన్నల ఉపేంద్రనాథ్, లూరు రవి కుమార్, నవీన్ తదితరులు అధిక శ్రమ కోడ్చి వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తజనులకు భోజన, వసతి సౌకర్యాలను కల్పించారు. కార్య దీక్ష పట్టుదలతో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారని, మునుముందు కూడా ఇలాంటి కార్యక్రమాలను నిర్వహించడానికి ముందుకు రావాలని పలువురు పట్టణ ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు.

# కార్మికుల పక్షాన ప్రశ్నించే గొంతుక ఎఐటియుసి ఎర్రజెండా : కే. సారయ్య



**ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్) –** ఎర్రజెండా బలపడితేనే శ్రామిక వర్గానికి మనుగడ అని ఏఐటీయూసీ డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కే సారయ్య అన్నారు. స్థానిక జెకె సివిల్ డిపార్ట్మెంట్ వద్ద మంగళవారం జరిగిన కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ ఫిట్ సమావేశంలో సారయ్య మాట్లాడారు. జెకె సివిల్ డిపార్ట్మెంట్ అధికారుల ప్రభుత్వ అనుబంధ సంఘం మాటలు వట్టి బూటకమని, కార్మికుల పక్షాన నిలబడి వారి హక్కుల సాధనకై పాలకులను నిలదీసే బలమైన గొంతుక ఎర్ర జెండా అని అన్నారు. ఎర్ర జెండా ఎంత బలపడితే పేదలకు, శ్రామిక వర్గానికి సరైన న్యాయం జరుగుతుందని ఆయన అన్నారు. కాంట్రాక్టు కార్మికుల హక్కుల కొసం నిరంతరం శ్రమించె సంఘం కేవలం ఎఐటియుసినెనని,సింగరేణి వ్యాప్తంగా ఉన్న కార్మికులకు బ్యాంకు జీతాలు, మెడికల్ సౌకర్యం, పిఎఫ్ రికవరీ, సింగరేణి లాబీల్లో వాటా, ఇలా అనేక హక్కులు సాదించిన ఘనత ఎఐటియుసిదని, సింగరేణిలా గతంలో ప్రభుత్వం అనుబంధ సంఘాలు వచ్చాయి కనుమరుగు అయినాయి కాని ఎవరు వచ్చిన ఎవరు లేకున్నా ఎఐటియుసి ఎర్రజెండా నిరంతరం కొనసాగుతు 105 సంవత్సరాలుగా కార్మికుల కొసం శ్రమిస్తున్నామని అన్నారు. ఈమధ్య కాలంలో ప్రభుత్వ అనుబంధ సంఘము 10 సంవత్సరాలుగా అడ్రస్ లేని నాయకులు ఏ పార్టీ గెలిస్తే ఆ పార్టీలోకి వెళ్లడం ప్రభుత్వం పోగానే మళ్ళీ అధికార పార్టీలోకి చేరి కార్మికుల కోసం పోరాడుదాం మా యూనియన్ లో చేరండి హక్కులు సాధిస్తామని నక్క వినయాలు వల్లిస్తున్నారని కార్మికులు గమనించాలని అన్నారు.పదిసంవత్సరాలుగా అడ్రస్ లెని నాయకులు పలు పార్టీ లలో పదవులు అనుభవించి ప్రభుత్వం పొగానె మల్లి అధికార పార్టీలో చేరి కార్మికుల కొసం పొరాడుతాం మాయునియన్లొ చేరండి హక్కులు సాదిస్తామని, నక్క వినయాలు వల్లిస్తున్నారని,గతంలో అధికార బిఆర్ఎస్ లొ వుండి ఎమి ఒరగబెట్టినారని ఎద్దేవా చేశారు. నేడు కాంగ్రెస్ అధికారంలోకి రాగానే కార్మికుల పై ప్రేమ ఓలకబోస్తు కార్మికులను తప్పుదోవ పట్టిస్తున్నారని, కార్మికులు వారి మాటలను నమ్మోద్దని కొరారు.అధికారం కొల్పోతె కనబడని సంఘం ఐఎన్టీయుసి గతంలో ఎక్కడున్నారొ కార్మికులు గ్రహించి నిరంతరం కార్మికుల పక్షాన పొరాడె సంఘం ఎఐటియుసి ని బలొపేతం కొసం శ్రమించాలని వారు పిలుపునిచ్చారు ఈ సమావేశంలో ఎఐటియుసి జిల్లా కార్యదర్శి దేవరకొండ శంకర్,ఎం శ్రీనివాస్, పండు, లక్ష్మణ్, రాజలింగం, భావ్ సింగ్, తరుణ్, సురేష్, జగన్, గంగా, లీలావతి, జమున, ఎల్లమ్మ, సైదా, కనకతార తదితరులు పాల్గొన్నారు.

# కారుణ్య నియామకాల కొరకు ముఖాముఖీ

**ఇల్లందు సూర్య (మేజర్ న్యూస్)–** ఇల్లందు ఏరియా జి.యం. వి.కృష్ణయ్య ఆదేశాల మేరకు కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసుడికి జి.యం కార్యాలయం లో మంగళవారంముఖాముఖీ (ఇంటర్వ్యూ) నిర్వహించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ ఇల్లందు ఏరియా జెకె 5 ఉపరితల గని నుండి కారుణ్య నియామకాల కొరకు మెడికల్ ఇన్వాలిడేషన్ అయిన ఉద్యోగి వారసుడికి వారి కుటుంబ సభ్యుల, సాక్షుల సమక్షంలో ఇంటర్వ్యూలు నిర్వహించి అన్నివివరాలు నమోదు చేయడమైనదని, ఇంటర్వ్యూలు పూర్తి అయిన తరువాత అందరిని వైద్యపరీక్షల కొరకు పంపించి తరువాత నియామక ఉత్తర్వులు అందజేయడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ప్రాజెక్ట్ ఆఫీసర్ కృష్ణమోహన్, డి.జి.యం.(పర్సనల్) జి.వి.మోహన్ రావు, ఇంచార్జ్ మేనేజర్ శివప్రసాద్ సీనియర్ పర్సనల్ ఆఫీసర్స్ సుధాకర్, సాయి స్వరూప్, అపర్ణ,శ్రీను తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 22, జనవరి 2025

## గ్రామ సభలో ఎమ్మెల్యే జారెను సన్మానించిన యువ నాయకుడు జల్లిపల్లి కిషోర్



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ ) –** మండల పరిధిలోని సీతారామపురం పంచాయతీలో మంగళవారం నిర్వహించిన గ్రామ సభలో అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పాల్గొని గ్రామ సభ జరుగుతున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ యువ నాయకుడు జల్లిపల్లి కిషోర్ గ్రామ సభకు విచ్చేసిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ ను శాలువాతో ఘనంగా సన్మానించారు. గ్రామ పంచాయతీలో ఉన్న పలు సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. గ్రామ సభలో ప్రజలు చేసుకున్న దరఖాస్తులను అధికారులు పరిశీలించి లబ్ధిదారులను ఎంపిక చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రవీందర్ రెడ్డి, తదితర అధికారులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గ్రామసభలు

### పారదర్శ కంగా లబ్ధిదారులు ఎంపిక

### పథకాల అమలు నిరంతర ప్రక్రియ

### ఎంపీడీవో జములా రెడ్డి



**బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇల్లు , ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసా, రేషన్ కార్డు లకొరకు ప్రజాపాలనలో సమగ్ర కుటుంబ సర్వేలు దరఖాస్తులు చేసుకున్న ప్రతి ఒక్కరికి పారదర్శకంగా లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందని ఎంపీడీవో జమలారెడ్డి అన్నారు. బూర్గంపాడు మండల పరిధిలోని సోంపల్లి , పినపాక పట్టి నగర్, వేపల గడ్డ ,ముసలిమడుగు, కోయగూడెం, తాళ్ల గొమ్మూరు గ్రామాలలో మంగళవారం గ్రామసభలు నిర్వహించారు. గ్రామ సభల ఎంపీడీవో జమలారెడ్డి ,తాసిల్దార్ ముజాహిద్, డిప్యూటీ తాసిల్దార్ రామ్ నరేష్, ఏవో శంకర్ ల ఆధ్వర్యంలో గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు తో నిర్వహించిన ఈ గ్రామ సభలలో ప్రజాపాలన, సమగ్ర కుటుంబ సర్వే లో దరఖాస్తు చేసుకున్న దరఖాస్తుదారులు ఆధారంగా లబ్ధిదారుల వివరాలను సర్వే చేసి ఉన్నత అధికారుల ఆదేశాల మేరకు గ్రామసభలలో వారి వివరాలను బహిరంగంగా వెల్లడించారు. ఇందిరమ్మ ఇల్లు కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారుల వివరాలలో అర్హులు అనర్హులను గ్రామంలో ఇందిరమ్మ కమిటీలు పెద్దలు చర్చించి స్థానిక కార్యదర్శులతో మాట్లాడి అర్హులను ఎంపిక చేయాలని సూచించారు . రేషన్ కార్డు రానివారు దరఖాస్తు చేసుకోవచ్చని సూచించారు. అలాగే ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రైతు భరోసాలలో పేరు నమోదు కానీ వారి వివరాలు కూడా తెలియజేయాలని అన్నారు మండలంలో ఇప్పటివరకు జరిగిన గ్రామ సభలలో మొత్తం 465 దరఖాస్తులు వచ్చినట్లు ఆయన తెలిపారు. ఈ గ్రామ సభలలో పంచాయతీ ప్రత్యేక అధికారులు కార్యదర్శులు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గ్రామ పెద్దలు గ్రామస్తులు పాల్గొన్నారు.

## అధికారుల నిలదీసిన మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి..

### టిఆర్ఎస్ హయాంలో సబ్బండవర్ణాల ప్రజలకు సంక్షేమ పథకాలు

### కొందరికే సంక్షేమ పథకాలు అంటూ ప్రజల మధ్య చిచ్చు

### ప్రభుత్వ భూమి అమ్మకానికి పెట్టీ రైతు భరోసా?



**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)–** ప్రజలకు ఇచ్చిన హామీలు, ఎన్నికల మ్యానిఫెస్ట్ అమలు చేయాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్ పర్సన్ కాపు సీతాలక్ష్మి డిమాండ్ చేసారు. మంగళవారం మున్సిపాలిటీ పరిధిలోని 6వ వార్డులో ప్రారంభమైన వార్డు సభలో ఆమె పాల్గొని మాట్లాడారు. టిఆర్ఎస్ హయాంలో సబ్బండవర్ణాల ప్రజలకు సంక్షేమ పథకాలను దరిచేరిస్తే కాంగ్రెస్ కొందరికే సంక్షేమ పథకాలు అంటూ ప్రజల మధ్య చిచ్చు పెట్టి ప్రభుత్వ పథకాలను దూరం చేస్తున్నారన్నారు. ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని ప్రజలు నిలదిస్తుంటే, ఒక్క హామీ అమలు చేయకుండా పక్కదారి పట్టించేందుకు.. సంక్షేమ పథకాలు అర్హుల గుర్తింపు అని ప్రజల మధ్య చిచ్చు పెట్టేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రయత్నిస్తుందని ఆరోపించారు. ప్రజలను మభ్య పెట్టేందుకే ఈ కార్యక్రమం చేస్తున్నారని, దీని వల్ల ప్రజలకు ఉపయోగం ఏమి లేదన్నారు. ఎన్ని సార్లు రేషన్ కార్డుల కోసం వందలు వందలు ఖర్చులు చేసి జిరాక్సు తీపిచ్చే ప్రజా పాలల్లో ఇచ్చిన దరఖాస్తులను ఏం చేశారని ప్రశ్నించారు. ప్రజాపాలన దరఖాస్తులో ప్రజలు స్వీయ ధ్రువీకరణతో ఇచ్చిన సమాచారం ఆధారంగా ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించాలని వినతిపత్రం అందజేశారు.

## గణతంత్ర దినోత్సవ వేడుకలకు ఏర్పాట్లు చేయాలి : జిల్లా కలెక్టర్ జితేష్ వి.పాటిల్





**కొత్తగూడెం కలెక్టరేట్, సూర్య (మేజర్ న్యూస్) –** గణతంత్ర దినోత్సవ వేడుకలకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ జిల్లా అధికారులను ఆదేశించారు.మాగళవారం ఐడిఓసి కార్యాలయం సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన రిపబ్లిక్ డే వేడుకలకు సంబంధించి సమావేశం లో మాట్లాడుతూ ప్రగతి మైదానంలో అన్ని ఏర్పాట్లు చేయాలన్నారు. స్టేజి ఏర్పాట్లు తో పాటు విద్యా శాఖ ద్వారా కల్చరల్ ప్రోగ్రామ్స్ నిరంతర విద్యుత్ తో పాటు తాగునీరు, సౌండ్ ప్రూఫ్ జనరేటర్ ను అందుబాటులో ఉంచాలని, అదేవిధంగా బారికేటింగ్ పటిష్టంగా చేపట్టాలని, అలాగే ఎంట్రీ, ఎగ్జిట్ గేట్స్ వద్ద వచ్చే అతిధులు, ప్రజలు ఇబ్బందులు పడకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని, పిల్లల సాంస్కృతిక ప్రదర్శనలు, పోలీస్ గౌరవందనం సమయపాలన ఉండాలని సూచించారు. అదేవిధంగా అంబులెన్సు, అగ్నిమాపాక సిబ్బంది అందుబాటులో ఉండాలని, పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేయాలన్నారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ డి.వేణుగోపాల్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యా చందన , వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తప్పవు అదనపు కలెక్టర్ విద్యా చందన







### విద్యార్థులకు మెనూ ప్రకారం న్యాన్యమైన భోజనం అందించాలి

### కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన అదనపు కలెక్టర్



**చంద్రుగొండ సూర్య (మేజర్ న్యూస్)–** రెసిడెన్సి పాఠశాలల్లో, ఆశ్రమ పాఠశాల, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాల్లో ఉంటున్న విద్యార్థుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అదనపు కలెక్టర్ డిఆర్డిఏ విద్యా చందన సిబ్బందిని హెచ్చరించారు. మంగళవారం చంద్రుగొండ మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని జిల్లా అదనపు కలెక్టర్ డిఆర్డిఏ విద్యా చందన, స్థానిక ఎంపీడీవో బయ్యారపు అశోక్ తో కలిసి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ముందుగా పాఠశాల పరిసరాలను క్షుణ్ణంగా పరిశీలించారు. అక్కడే మధ్యాహ్నం భోజనం తింటున్న విద్యార్థుల దగ్గరికి వెళ్లి భోజనం ఎలా ఉందని అడిగి తెలుసుకున్నారు. కొద్దిసేపు విద్యార్థులతో కలిసి ఇష్టాగోష్టిగా మాట్లాడారు. పాఠశాలలో ఉపాధ్యాయుల తీరు ఎలా ఉంది ఉపాధ్యాయులు తమకు విద్యను ఎలా బోధిస్తున్నారు.ఎలాంటి వసతులు కల్పిస్తున్నారని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులు కూడా తమకు భోజనంతోపాటు ఉపాధ్యాయులు మంచిగా చూసుకుంటున్నారని మాకు ఎలాంటి ఇబ్బందులు లేవని తెలిపారు. పాఠశాలలో కోతులు బెడద ఎక్కువగా ఉందన్నారు. ముఖ్యంగా కిటికీలకు జాలీలు లేకపోవడంతో కోతులు క్లాస్ రూమ్ లోకి భోజనశాలలోకి వచ్చి ఆహారం తినే సమయంలో మీదకు వస్తున్నాయని వీటి ద్వారా మాకు గాయాలు కూడా అవుతున్నట్లు ఆమె దృష్టికి తీసుకెళ్లారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు జిల్లాలో ఉన్న అన్ని రెసిడెన్సి కస్తూర్బా గాంధీ బాలికలను సందర్శించడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా చంద్రుగొండ కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం సందర్శించడం జరిగిందన్నారు. అందులో భాగంగా పాఠశాలలోని వంటగదిని, బియ్యం, కూరగాయలను, పాఠశాల పరిసరాలను పరిశీలించడం జరిగిందన్నారు. పాఠశాల గదులుకున్న కిటికీలకు జాలీలు లేకపోవడంతో కోతులు బెడద అధికంగా ఉందన్నారు. దీనిని కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తానన్నారు. అలాగే పాఠశాలలో అక్కడక్కడ కొద్దిగా సిమెంట్ తో కూడిన మరమ్మత్తులు ఉన్నాయని. వాటిని కూడా కలెక్టర్ దృష్టి తీసుకెళ్లి నిధులు మంజూరయ్యేలా చేస్తానన్నారు. విద్యార్థులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూడాల్సిన బాధ్యత ఇక్కడున్న సిబ్బందిదే అన్నారు. అలాగే విద్యార్థుల పట్ల ఎవరైనా నిర్లక్ష్యం వహించిన అట్టివారిపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ డెవలప్మెంట్ అధికారి ఎంపీడీవో బయ్యారపు అశోక్, పాఠశాల స్పెషల్ ఆఫీసర్ కవితా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలి : డిఎస్పి అబ్దుల్ రహమాన్





**కొత్తగూడెం సూర్య (మేజర్ న్యూస్)–** గంజాయికి దూరంగా ఉంటూ విద్యార్థులు లక్ష్యం కొరకు ఎల్లపుడు ఆలోచిస్తూ చదువు పై శ్రద్ధ వహించాలని కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్ సూచించారు. మంగళవారం జిల్లా ఎస్పి బి రోహిత్ రాజు ఆదేశానుసారం ప్రకారం ప్రియదర్శి డిగ్రీ కాలేజీ లో గంజాయి, డ్రగ్ పైన అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి కొత్తగూడెం డిఎస్పి అబ్దుల్ రహమాన్, ఉమ్మడి ఖమ్మం టిఎస్ఎన్ఏబి డిఎస్ పి మధు మోహన్ రెడ్డి ముఖ్య అధితులు గా హాజరయ్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్కూల్ విద్యార్థులు గంజాయి పట్ల జాగ్రత్త వహించాలని, మీ స్నేహితులు లేదా ఎవరైనా గంజాయి కి అలవాటు పడితే సమాచారం ఇవ్వాలని, వారి వివరాలు గొప్యంగా ఉంచుతామని తెలిపారు.అలాగే ఒక్కసారి గంజాయి తో పట్టు పడితే జిల్లా ఎస్ పి పర్యవేక్షణలో లో ప్రతి కేసులో ముద్దాయిలకి శిక్ష పడేలా కేసులు పరిశోధన చేయడం జరుగుతుందన్నారు. గంజాయి సప్లై చేసిన, అమ్మిన లేదా సేవించిన వారిపై నిఘా పెట్టి వారి కదలికలపై పోలీస్ వారి పర్యవేక్షణ ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో 1 టౌన్ సిఐ కరుణాకర్, 3 టౌన్ సిఐ శివ ప్రసాద్, ఎస్ఐ విజయ, హెడ్ కాన్స్టేబుల్ బుల్లయ్య, పిసి శంకర్, హెచ్‌జి వీరన్నలు పాల్గొన్నారు.

## 16 వ వార్డు న్యూ గొల్లగూడెంలో వార్డు సభ



**కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్)–** కొత్తగూడెం మున్సిపాలిటీ పరిధిలోని 16 వ వార్డు న్యూ గొల్లగూడెంలో ఎమ్మెల్యే కూనంనేనిసాంబశివరావు ఆదేశానుసారం మంగళవారం వార్డు సభ కార్యక్రమం ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో అర్హులైన ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లు, రేషన్ కార్డులు, రైతు భరోసాలకు సంబంధించిన లబ్ధిదారుల ఎంపిక జరిగింది. ఈ కార్యక్రమంలో వార్డు కౌన్సిలర్ మాచర్ల రాజకుమారి , మున్సిపల్ కమిషనర్ శేశాంజన్ స్వామి, మున్సిపల్ సానిటరీ ఇన్స్పెక్టర్ వాట్ ఆఫీసర్ మరియు మున్సిపల్ సిబ్బంది సిపిఐ పట్టణ సహాయ కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్ వార్డు ప్రజలు పెద్దలు పాల్గొన్నారు.

## జెన్కో, ట్రాన్స్కో, డిస్కంల లో ఆర్టిజెన్సును విద్యార్హతతో కన్వర్షన్ చేయాలని జేఏసీ ధర్నా



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** పాల్వంచ ట్రాన్స్ కో జెన్ కో డిస్కంలో ఉన్న 20వేల మంది ఆర్టి జెన్స్ ని విద్యార్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని ప్రభుత్వానికి జేఏసీ ఆధ్వర్యంలో పాల్వంచ కే టి పి ఎస్ గేట్ ముందు జరుగుతున్న నిరాహార దీక్ష భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఏఐటీయూసీ అధ్యక్షులు కంచర్ల జమలయ్య ప్రారంభించి మాట్లాడారు. కన్వర్షన్ చేయటం వలన విద్యుత్ సంస్థలపై పెద్దగా ఆర్థిక భారం పడదని రాష్ట్ర ప్రభుత్వానికి తెలియజేశారు. 20వేల మంది ఆర్టిజన్స్ విషయంలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన మోసాన్ని సవరించి కన్వర్షన్ చేయాలని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఈ శిబిరం ద్వారా తెలియజేస్తామన్నారు. స్టాండింగ్ ఆర్డర్స్ ప్రకారం ఐదు సంవత్సరాలు పూర్తి చేసుకున్న ప్రతి ఆర్టిజెన్సీకి కార్మికుడికి ఇంక్రిమెంట్ గ్రేడ్ ప్రమోషన్ ఇవ్వాలని కానీ ఇంతవరకు ఏ ప్రభుత్వం ఇవ్వలేదని విద్యుత్ సంస్థలో పనిచేసే 20వేల మంది ఆర్టిజెన్సుని విద్యా అర్హతలను బట్టి కన్వర్షన్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు

## టిఎస్‌సిపిఎస్ఈయూ భద్రాద్రి క్యాలెండర్ ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్



**పాల్వంచ, సూర్య (మేజర్ న్యూస్)–** భద్రాద్రి జిల్లా టి ఎస్ సి పి ఎస్ ఈ యూ టేబుల్ క్యాలెండర్ ని భద్రాద్రి జిల్లా కలెక్టరేట్ సముదాయం లో భద్రాద్రి జిల్లా కలెక్టర్ వి జితేష్ పాటిల్ మంగళవారం ఆవిష్కరించారు. క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం అనంతరం టిఎస్‌సిపిఎస్ఈయూ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీనివాసరెడ్డి అధ్యక్షతన సిపిఎస్ యూనియన్ ముఖ్య భాద్యులతో అత్యవసర సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది . ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ సిపిఎస్ కి వ్యతిరేకంగా గత 8 సంవత్సరాలుగా టి ఎస్ సి పి ఎస్ ఈ యూ చేసిన ఉద్యమాన్ని, సాధించిన గ్రాట్యూటీని ఫ్యామిలీ పేషెంట్ ని గురించి వివరించారు. జరిగింది . అలాగే ఏప్రిల్ 1వ తేదీ నుండి కేంద్ర ప్రభుత్వం తీసుకురాబోతున్న యూ పి ఎస్ ని వ్యతిరేకిస్తూ టిఎస్‌సిపిఎస్‌సియు ఆధ్వర్యంలో హైదరాబాదులో రాష్ట్రవ్యాప్త ధర్నా నిర్వహించబోతున్నట్టుగా దానికి దానికి సన్నాకంగా చేసే కార్యక్రమాల గురించి కార్యక్రమాల గురించి వివరించడం జరిగింది. ఇకనుండి సిపిఎస్ యూనియన్ నినాదం నో సిపిఎస్–నో యుపిఎస్–ఓన్లీ ఓపిఎస్ అని చెప్పారు. ఈ కార్యక్రమంలో టిఎస్‌సిపిఎస్ఈయూ భద్రాద్రి జిల్లా అధ్యక్షుడు తుక్కాని శ్రీ నివాస్ రెడ్డితో పాటు జిల్లా ప్రధాన కార్యదర్శి రాజశేఖర్, జిల్లా ట్రెజరర్ జానీ మియా, జిల్లా ఉపాధ్యక్షుడు నాగు నాయక్ జిల్లా జాయింట్ సెక్రటరీ శ్రీనివాస్, జిల్లా కార్యదర్శి పాల్వంచ మండల అధ్యక్షుడు రామకృష్ణ, జిల్లా ముఖ్య బాధ్యులు రాంబాబు, కిరణ్, రాజేశ్వరరావు, మురళి, రఘురాం,సుందర్,నరసింహ రావులు పాల్గొన్నారు....

## ప్రజపాలన గ్రామసభ నిర్వహించిన మండల అధికారులు







### ప్రజా పాలనలో దరఖాస్తుదారుల పేర్లు లేకపోవడంతో గందరగోళం

### అధికారుల తీరుపై ప్రజల అసహనం

### గ్రామ సభను పరిశీలించిన మండల ప్రతేక అధికారి రుక్మిణిదేవి

**జూలూరుపాడు,సూర్య(మేజర్ న్యూస్) –** మండలంలోని 8 గ్రామ పంచాయతీల్లో మంగళవారం మండల అధికారులు ప్రజాపాలన గ్రామసభ లను నిర్వహించారు .తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన రైతు భరోసా,కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు పథకాల్లోని లబ్ధిదారుల జాబితాను అధికారులు విడుదల చేసారు. అనంతారం గ్రామంలో జరిగిన ప్రజా పాలన గ్రామసభను మండల ప్రత్యేక అధికారి రుక్మిణీదేవి పరిశీలించారు. ఎంపిడిఓ కరుణాకర్ రెడ్డి అనంతారం,గాంధీనగర్ పంచాయతీల్లో,మండల తహశీల్దార్ స్వాతి బిందు చింతల తండా,బొజ్జ తండా పంచాయితీల్లో,మండల వ్యవసాయ అధికారి దీపక్ ఆనంద్ సాయిరాం తండా,నల్లబండబోడు పంచాయతీల్లో,ఎంపీఓ తులసీరామ్ గురువాగు తండా,శంభుని గూడెం గ్రామ పంచాయతీ కార్యాలయాల్లో ప్రజాపాలన గ్రామసభలను నిర్వహించారు. గ్రామ సభల్లో అధికారులు ప్రకటించిన జాబితాలో అర్హత ఉన్న దరఖాస్తుదారుల పేర్లు లేకపోవడంతో ప్రజలు అధికారులతో వాగ్వాదానికి దిగారు. తాము గతంలో ప్రభుత్వం నిర్వహించిన ప్రజా పాలన కార్యక్రమంలో దరఖాస్తులు చేసుకున్నప్పటికీ లబ్ధిదారుల జాబితాలో తమ పేర్లు రాలేదని అధికారుల తీరుపై ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకానికి జాతీయ ఉపాధి హామీ పథకంలో 20 రోజులు పని దినాలు చేసి ఉన్న వారికి మాత్రమే ఈ పథకం వర్తిస్తుందని రాష్ట్ర ప్రభుత్వం నిబంధన విధించడంతో ప్రజల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. కొందరు తాము జాతీయ ఉపాధి హామీ పథకంలో పనికి వెళ్లిన ప్లేస్ స్లిప్పులు ఉన్నాయని,అయినా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకంలో లబ్ధిదారులుగా తమ పేర్లు రాలేదని వాపోయారు. మరి కొందరు రేషన్ కార్డులు,ఇందిరమ్మ ఇండ్లు పథకాల్లో అసలైన లబ్ధిదారులుగా తాము ఉన్నప్పటికీ ప్రభుత్వ అధికారులు ఏ ప్రాతిపదికన తమ పేర్లను తొలగించారో వివరించాలని నిలదీశారు. అధికారులు వారికి నచ్చచెప్పే ప్రయత్నం చేసారు. ప్రభుత్వ సూచనల మేరకు అర్హులైన వారి వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరిస్తామని తెలపడంతో శాంతించారు. అనంతరం అధికారులు ప్రజల వద్ద నుంచి దరఖాస్తులు స్వీకరించారు. ప్రజా పాలన గ్రామ సభ కార్యక్రమంలో ఆయా పంచాయతీ కార్యదర్శులు ,ఇందిరమ్మ ఇండ్ల కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## రంగాకిరణ్ ఆధ్వర్యంలో సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమం



**కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్) –** జాతీయ పార్టీ ఆదేశానుసారం భారత రాజ్యాంగం 75 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోడీ, జాతీయ పార్టీ అధ్యక్షులు జేపీ నడ్డా ఆధ్వర్యంలో దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్న సంవిధాన్ గౌరవ్ అభియాన్ కార్యక్రమాన్ని భారతీయ జనతా పార్టీ భద్రాద్రి కొత్తగూడెంలో జిల్లా అధ్యక్షులు కె వి రంగాకిరణ్ ఆధ్వర్యంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రామానికి ముఖ్య అతిథిగా సన్నే ఉదయ్ ప్రతాప్ హాజరయ్యారు. ఈ సందర్భంగా రంగ కిరణ్ మాట్లాడుతూ స్వాతంత్రం వచ్చి 75 సంవత్సరాలలో బాబాసాహెబ్ అంబేద్కర్, రాజ్యాంగాన్ని గౌరవించిన పార్టీ ఏదైనా ఉంది అంటే అది కేవలం భారతీయ జనతా పార్టీ అని పేర్కొన్నారు. దాదాపు 50 నుంచి 55 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ పార్టీ అంబేద్కర్ కు ఎటువంటి గుర్తింపు కానీ భారతరత్న ఇవాలేదామె విమర్శించారు. అంబేద్కర్ ను,రాజ్యాంగాన్ని గౌరవించి 1990 లో భారతరత్న ఇచ్చి పంచ తీర్థ వంటి అయిదు ప్రదేశాలను గుర్తించి గౌరవించిన పార్టీ భారతీయ జనతా పార్టీ అని ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వివరంగా తెలిపారన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జిల్లా అధ్యక్షులు కోదమసింహం పాండురగాచార్యులు,జిల్లా అధికార ప్రతినిధి పోనిశెట్టి వేంకటేశ్వర్లు,తాళం మనికంఠ, గంధం ప్రసాద్ ,బండారు చందు ,చంద్రరావు,సాయి కిరణ్,భోగి కృష్ణ, రాయుడు నాగేశ్వరరావు,శంకర్,బీజేపి నాయకులు పాల్గొన్నారు.

## మానవత్వం చాటుకున్న మాజీ జడ్పీటీసీ పైడి వెంకటేశ్వరరావు..



**దమ్మపేట సూర్య (మేజర్ న్యూస్ )** రోడ్డు ప్రమాదానికి గురై రెండు కాళ్లకు తీవ్ర గాయాలైన వ్యక్తిని ఆసుపత్రికి తరలించి క్షతగాత్రుడి పాలిట దైవంగా నిలిచిన జిల్లా రాజకీయ సీనియర్ నాయకులు, మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు పై పలువురు ప్రశాంశలు కురిపిస్తున్నారు వివరాల్లోకి వెళితే మండల కేంద్రంలోని గుర్తు తెలియని వ్యక్తి నిర్లక్ష్యంగా ద్విచక్ర వాహనాన్ని నడిపి మండల పరిధిలోని గురువాయుగుడి గ్రామానికి చెందిన తాటి పోతురాజు అనే వ్యక్తిని ద్విచక్ర వాహనంతో బలంగా ఢీ కొనడంతో తీవ్ర గాయాలు పాలైన తాటి పోతురాజును చూసి చెల్లించి పోయిన మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావు స్వయంగా ఆయన వాహనంపై స్థానిక ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకెళ్లి దగ్గర ఉండి ప్రాథమిక వైద్యం చేయించి అత్యవసర వైద్యం కొరకు క్షతగాత్రుని ఖమ్మం తరలించి ప్రమాద భారి నుండి వెంటనే స్పందించి కాపాడిన మాజీ జెడ్పిటిసి పైడి వెంకటేశ్వరరావును పలువురు రాజకీయ సీనియర్ నాయకులు అభినందిస్తున్నారు ప్రాథమికంగా జరిగే వైద్యంలో నేనున్నానంటూ అభయమిచ్చి క్షతగాత్రుడికి ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా ధైర్యాన్ని నింపిన మాజీ జెడ్పిటిసి పైడి ఇప్పటివరకు ఎందరో ప్రాణాలను నిలిపి ఎందరికో సేవలు అందించిన పైడి తీరు పట్ల పలువురు హర్షం వ్యక్తం చేస్తున్నారు

## ఘనంగా ప్రారంభమైన జెన్కో ఇంటర్ ప్రాజెక్ట్ హాకీ, బాస్కెట్బాల్ టోర్నమెంట్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** ఇంటర్ ప్రాజెక్ట్స్ హాకీ , బాస్కెట్బాల్ క్రీడలు విద్యుత్ కళాభారతి క్రీడా మైదానం లో మంగళవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ క్రీడలకు ముఖ్య అతిథులుగా చీఫ్ ఇంజనీర్లు పాలకుర్తి వెంకటేశ్వరరావు, మేక ప్రభాకర్ రావు, కే శ్రీనివాస్ బాబు, మోక్షవీరు, పాల్గొని క్రీడలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని కొనియాడారు. ఈ క్రీడలను డిప్యూటీ స్పోర్ట్స్ ఆనంద్ పర్యవేక్షించారు. క్రీడల కార్యదర్శిలు వీర స్వామి. మహేష్ . వెంకటేశ్వరావు సివిల్ వైటీఎంకె రాజు ముత్తయ్య ఏడి. శ్రీధర్ అన్ని కార్మిక సంఘాల అసోసియేషన్ల పాల్గొన్న టీములు కేటీపీఎస్ 5 6 దశలు ఏడోదశ భూపాల్ పల్లి బి టి పి ఎస్ పులిచింతల పోచంపాడు ఇలియాజ్ రఫీ లు రిపరీలుగా వ్యవహరించారు ఈ మ్యాచ్లు రౌండ్ రాబిన్ పద్ధతిలో జరుగుతాయి.

## లబ్ధిదారుల ఎంపిక నిష్పక్షపాతంగా జరగాలి



### పేద ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందాలి

### సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న

**పినపాక సూర్య (మేజర్ న్యూస్)–** రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్‌కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరుకు లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా చేపట్టాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు నిమ్మల వెంకన్న సూచించారు. మంగళవారం ఈ బయ్యారం క్రాస్ రోడ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. దేశవ్యాప్తంగా వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాల కోసం ప్రభుత్వాలు వేలాది కోట్లు ఖర్చు చేస్తున్నాయని, 1952 నుంచే దేశంలో సంక్షేమ పథకాలు అమలవుతున్నా..అట్టడుగు వర్గాల స్థితిగతుల్లో మార్పు మాత్రం రావడంలేదన్నారు. అమలులో లోపాలు, జవాబుదారీతనం లేకపోవడం, గ్రౌండ్ లెవల్ పరిస్థితుల కారణంగా అర్హులైన వారికి నేటికీ దక్కాల్సిన ఫలాలు పూర్తి స్థాయిలో అందడం లేదన్నారు. ఇన్నేండ్లలో సంక్షేమ, అభివృద్ధి ఫలాలు అర్హులైన లబ్ధిదారులకు చేరితే దేశంలో ఇంకా ఆకలి కేకలు, పేదరికం, నిరుద్యోగం, వలసలు ఎందుకున్నట్లు అని ప్రశ్నించారు. సంక్షేమ పథకాల అమలు కోసం ప్రత్యేక వ్యవస్థ ఉంటే ప్రజలకు సరైన న్యాయం జరుగుతుందన్నారు. ఆ దిశగా ప్రభుత్వాలు ఆలోచన చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి దుబ్బ గోవర్ధన్, మండల కమిటీ సభ్యులు మడివి రమేష్, నట్టి శంకరయ్య, తదితరులు పాల్గొన్నారు.

# ఇంగ్లీష్ తో ఆత్మ విశ్వాసం పెంపొందించే కృషి చేయాలి...

**-జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, -ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన జిల్లా స్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలంపియాడ్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్**






**ఖమ్మం (సూర్య బ్యూరో):**
ఇంగ్లీష్ తో విద్యార్థుల ఆత్మ విశ్వాసం పెంపొందించే కృషి చేయాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. మంగళవారం ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ ఆసోసియేషన్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని డిపిఆర్సి భవనంలో జరిగిన జిల్లా స్థాయి తెలంగాణ ఇంగ్లీష్ ఒలింపియాడ్ లో ముఖ్య అతిథిగా కలెక్టర్ పాల్గొన్నారు.


ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఖమ్మం ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇంగ్లీష్ భాషలో రాణిస్తే జీవితంలో ఉన్నత శిఖరాలకు చేరుకుంటారని అన్నారు. చరిత్రలో జరిగిన అనేక అద్భుత విషయాలను ప్రజలకు అందిస్తున్న మాధ్యమం భాష అని, అందుకే భాషల్లో రాణిస్తే ఇతర సబ్జెక్టు లలో కూడా విషయ పరిజ్ఞానాన్ని తేలికగా నేర్చుకుంటారని ఆయన అన్నారు. ప్రభుత్వ పాఠశాలలకు వచ్చే పేద విద్యార్థులను తమ సొంత పిల్లలుగా భావించి ఉపాధ్యాయులు వారికి విద్యను అందించాలని, తద్వారా వారిని తరతరాల పేదరికం నుండి బయటపడేలా చేయాలని అన్నారు. ఇంగ్లిష్ లో ఆత్మ విశ్వాసంతో సంభాషణలు చేసేలా అందరూ ప్రోత్సహించాలని కలెక్టర్ సూచించారు. విద్యార్థులకు ఉపయోగపడేలా సబ్జెక్టు ఫోరం లు అనేక కార్యక్రమాలు నిరంతరం నిర్వహించాలని, ఆ రకంగా మంచి కార్య( కమం నిర్వహించిన ఎల్టా (ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్) ఖమ్మం వారిని అభినందించడమే కాకుం డా, కార్యక్రమం నిర్వహణకు తోడ్పాటు అందించిన 26 మంది ఆంగ్ల ఉపాధ్యాయులను కలెక్టర్ స్వయంగా సన్మానించి అభినందించారు. కార్యక్రమంలో పాల్గొన్న శిక్షణ సహాయ కలెక్టర్ మృణాల్ శ్రేష్ట మాట్లాడుతూ, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ఇంత అద్భుతంగా ఆంగ్లం లో ఉపన్యాసం ఇవ్వడం స్ఫూర్తివంతంగా




ఉందని, ఇదే రకమైన ఆత్మ విశ్వాసం భవిష్యత్ లోనూ కొనసాగించాలని విద్యార్థులకు సూచిం చారు. విద్యార్థులు ఇలాం టి కార్యక్రమాల్లో పాల్గొనడం ద్వారా తమ ప్రతిభ ను మరింత మెరుగు పరచుకోవాలని ఉత్సాహపరిచారు. ఈ కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి సోమశేఖరాశర్మ, డిసిఇబి సెక్రటరీ నారాయణ, సిఎంఓ రాజ శేఖర్, ఇంగ్లిష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జక్కంపూడి జగదీష్, బత్తిని రామనాదం గౌరవ సలహాదారు కె. శ్రీనివాసరావు, ట్రెజరర్ సువర్ణ ప్రసాద్, భాస్కర్ నెల్లూరి నాగేశ్వర్ రావు, షఫీ, ముజీబ్, అమ్రు, శ్రీను, వసంత, శారద, ఆశ, శ్రీదేవి, జయరాజు, శంకర్, శామ్యూల్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోండి.....

**-తాసిల్దార్ అనంతరాజు.**
**-ఒకటి రెండు చోట్ల ఉద్రిక్తల నడుమ గ్రామసభలు....**
**-అర్హులను మరచి అనర్హులకు పథకాలు ఇచ్చారని అధికారులను నిలదీసిన వైనం....**




చింతకాని సూర్య మేజర్ న్యూస్:–
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను అర్హులైన పేద ప్రజలకు అందజేయాలనే ఉద్దేశంతో సరైన వారిని ఎంపిక చేయాలని గ్రామాల వారీగా గ్రామసభలను నిర్వహించారు. ఈ సభలలో గ్రామాలలో ఉండటానికి ఇల్లు లేని నిరుపేదలకు ఇల్లు మంజూరు చేయాలని ఉపాధి హామీ పనిచేసుకునే నిరుపేదలకు సంవత్సరానికి 12 వేల రూపాయలు అందజేయడానికి గత కొన్ని సంవత్సరాలుగా రేషన్ కార్డుల కోసం ఎదురుచూస్తున్న అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు మంజూరు చేయాలని ఉద్దేశంతో గ్రామసభలు ఏర్పాటు చేయటం జరుగుతుందని మండల తహసీల్దార్ కూరపాటి అనంతరాజు అన్నారు. ఇట్టి గ్రామసభలను మండల ప్రజలు సమర్థవంతంగా నిర్వహించేలా సహకరించాలని తద్వారా ప్రభుత్వ పథకాలు అర్హులైన వారికి అందించే అవకాశం ఉంటుందని అన్నారు. మండలంలో బొప్పారం చింతకాని గ్రామాలలో జరిగిన గ్రామసభలలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు ఆందోళన చేశారు. అర్హులను మరిచి అనర్హులకు ప్రభుత్వ పథకాలను ఇచ్చుకుంటున్నారని అధికారులపై మండిపడ్డారు. ఒకే ఇంటిలో నివాసం ఉంటున్న ముగ్గురు పేరు మీద ప్రభుత్వ పథకాలు ఎలా మంజూరు చేస్తారని అధికారులని నిలదీశారు. కేవలం కాంగ్రెస్ పార్టీకి చెందిన వారికి మాత్రమే పథకాలు వచ్చేలా లిస్టులు రాసుకున్నారని అట్టి లిస్టులను తక్షణమే రద్దుచేసి గ్రామాలలో సమగ్ర సర్వే చేసి అర్హులైన నిరుపేదలు ఎవరు ఎంపిక చేసి వారికి ప్రభుత్వ పథకాలు అందజేయాలని నిరసన తెలియజేశారు.

దీనిపై గ్రామసు_తలకు చింతకాని మండల తాసిల్దార్ పొరపాటు అనంతరాజు వివరణ ఇస్తూ ప్రభుత్వ పథకాల పై ప్రతినెల గ్రామసభలు నిర్వహిస్తామని పథకాలు అర్హత ఉండి ప్రస్తుతం పేరు రాని వారు ఎవరైనా ఉంటే దరఖాస్తు చేసుకోవాలని తెలియజేశారు. పథకాల కు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియని అని ఎవరు ఆందోళన చెందవలసిన అవసరం లేదని అర్హులైన పేదలను ఎంపిక చేసి పథకాలు అందేలా చూస్తామని అన్నారు బొప్పారం గ్రామంలో జరిగిన గ్రామసభలో కొందరు యువకులు గందరగోళం సృష్టించిన క్రమంలో చింతకాని మండల ఎస్సై ఎస్ కె నాగుల్ మీరా బొప్పారం గ్రామానికి చేరుకొని ఆందోళనకారులకు సర్దిచెప్పి ఆందోళనను విరమింపజేశారు. గ్రామసభలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా చూడాలని గ్రామాలలోని ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులకు సహకరించాలని ఆందోళకారులతో అన్నారు. ఈ కార్యక్రమంలో మండల స్థాయి గ్రామస్థాయి అధికారులు ఆయా గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# పేదలందరికీ సంక్షేమ పథకాలు

**- గ్రామ సభల ద్వారా ఆమోదం**
**-అధైర్య పడకండి ప్రభుత్వం అండగా ఉంటుంది**
**-ఈనెల 26 నుండి సంక్షేమ పథకాలు ప్రారంభం**
**-టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు**




**బోనకల్, జనవరి 21సూర్య (మేజర్ న్యూస్):**
పేదలందరికీ సంక్షేమ పథకాలు అందుతాయని టీపీసీసీ సభ్యులు పైడిపల్లి కిషోర్ కుమార్ మండల కాంగ్రెస్ అధ్యక్షులు గాలి దుర్గారావు లు అన్నారు. మంగళవారం వారు మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎన్నికల్లో ఇచ్చిన హామీలను నెరవేరుస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అంటేనే ప్రజా ప్రభుత్వం అని అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతాయని ఎవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, దఫాల వారీగా సంక్షేమ పథకాలు అమలవుతాయన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో మరో నాలుగు పథకాలు అయినా ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రైతు భరోసాలు ఈనెల 26 నుండి ప్రారంభం కానున్నట్లు తెలిపారు. ప్రస్తుతం జరుగుతున్న గ్రామసభల్లో లబ్ధిదారుల ఎంపికలు చేస్తారని ఎవరూ ఆందోళన చెందవద్దని తెలిపారు. ఈనెల 23వ తేదీ వరకు ప్రతి గ్రామపంచాయతీలలో గ్రామసభలను అధికారులు నిర్వహిస్తున్నారని ప్రతి ఒక్కరూ కూడా అధికారులకు, ప్రభుత్వానికి సహకరించాలన్నారు. నిరుపేదల సొంతింటి కల నెరవేర్చేందుకు ఇందిరమ్మ ఇళ్ల పథకానికి ప్రభుత్వం ప్రవేశపెట్టిందని రాష్ట్రంలో ఇందిరామ్మ రాజ్యం వెలుగులు నింపుతుందన్నారు. పంటలు పండించే రైతులకు రూ. 15,000, రైతు కూలీలు, కౌలు రైతులకు రూ. 12, 000 అందిస్తుందని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా ఆహార భద్రత కార్డును ప్రభుత్వం మంజూరు చేస్తుందని పాత ఆహార భద్రత కార్డులలో మార్పులు చేర్పులు చేసుకునే అవకాశం కల్పిస్తుందని తెలిపారు ఈ అవకాశాన్ని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని సూచించారు ఈ నాలుగు సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికి కూడా అందుతాయి అని ఎవరు కూడా ధైర్యం కోల్పోవద్దు అన్నారు కొంతమంది ప్రభుత్వం అమలు చేసే పథకాలపై బురద చల్లాలని ప్రయత్నం చేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వం ఇలాంటి తాటాకు చప్పుళ్ళకు భయపడదని అన్నారు.

# ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అందుతాయి

**- గ్రామసభ కార్యక్రమంలో పాల్గొన్న మట్ట దయానంద్ విజయకుమార్**



**సత్తుపల్లి మేజర్ సూర్యా న్యూస్:**
మండలం పరిధిలోని తుంబూరు గ్రామంలో తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రజా పాలన–గ్రామసభ ను నిర్వహించడం జరిగింది .ఈ కార్యక్రమంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్టా దయానంద్ విజయ్ కుమార్ పాల్గొన్నారు. ఈ గ్రామ సభ ప్రారంభంలో అధికారుల గ్రామ ప్రజల మధ్య కొద్దిగా సేపు ఉద్రిక్తత నెలకొన్నది అధికారులు సరైన సూచనలు ప్రజలకు తెలియజేయకపోవడం వలన ఈ ఉద్రిక్తత నెలకొన్నదని పలువురు వాబోయినారు . ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు డాక్టర్ మట్ట దయానంద విజయ్ కుమార్ ఈ కార్యక్రమం చేరుకొని గ్రామ ప్రజలకు కచ్చితంగా ప్రభుత్వం ద్వారా వచ్చే పథకాలు ప్రతి ఒక్కరికి అందుతాయని ఎవ్వరు కూడా చింతించవద్దని ప్రజలకు సర్ది చెప్పి ఉద్రిక్తతను ఆపినారు. ఈ కార్యక్రమంలో సత్తుపల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దోమ ఆనంద్ బాబు, ఆర్డిఓ జ్ ఈ , పంచాయతీ కార్యదర్శి,మండల కాంగ్రెస్ నాయుకులు,గ్రామ నాయుకులు,కార్యకర్తలు,గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హుల ఎంపిక.....

## - జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-పథకాల అమలు నిరంతర ప్రక్రియ,-నూతన కార్యక్రమాల లబ్ధిదారుల జాబితాపై అభ్యంతరాలు ఉంటే తెలియజేయాలి

-ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం 6వ డివిజన్ లో నిర్వహించిన గ్రామ/ వార్డు సభలలో పాల్గొన్న జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

ప్రభుత్వ పథకాల అమలుకు పారదర్శకంగా అర్హులను ఎంపిక చేస్తున్నామని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.మంగళవారం జిల్లా కలెక్టర్, ఖమ్మం రూరల్ మండలం గోళ్ళపాడు గ్రామం, ఖమ్మం నగరం 6వ డివిజన్ లో నాలుగు నూతన పథకాల అమలుపై నిర్వహించిన గ్రామ/ వార్డు సభలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ప్రభుత్వం నూతనంగా అమలు చేయనున్న నాలుగు పథకాల అర్హుల ప్రాథమిక జాబితాను పరిశీలించి చేర్పులు, మార్పులు ఏవైనా ఉంటే చర్చ పెట్టుకోవాలని అన్నారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, ఇందిరమ్మ ఇండ్లు, రైతు భరోసా, నూతన రేషన్ కార్డుల మార్గదర్శకాలను గ్రామ వాట్సప్ గ్రూపులు, న్యూస్, అధికారుల ద్వారా తెలియజేశామని అన్నారు. 4 నూతన కార్యక్రమాలకు సంబంధించి క్షేత్ర స్థాయి పరిశీలన చేసి లబ్ధిదారుల యొక్క ప్రాథమిక జాబితా గ్రామసభలలో పెడుతున్నామని, ఎక్కడ ఎటువంటి దాపరికాలు లేకుండా, పూర్తి పారదర్శకంగా ప్రజలకు తెలిసేలా పథకాల అమలు ఉంటుందని, జాబితాలో అనర్హులు ఎవరైనా ఉంటే వివరాలు అందించాలని మళ్లీ



విచారణ చేయిస్తామని అన్నారు. ప్రాథమిక జాబితాలో అర్హులు ఎవరైనా లేని పక్షంలో గ్రామ సభలలో లేదా ఎంపీడీవో కార్యాలయం, తహసిల్దార్ కార్యాలయాలలో ఉన్న ప్రజా పాలన కేంద్రాలలో మళ్లీ దరఖాస్తులను తీసుకుంటున్నామని కలెక్టర్ తెలిపారు. ఆ దరఖాస్తులను పరిశీలించి అర్హులైన వారికి పథకాల లబ్ది చేకూరుస్తామని అన్నారు. గ్రామ సభ/వార్డు సభల వద్ద హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసినట్లు, జాబితా లో పేర్లు సరిచూసుకోనుటకు, జాబితాలో పేర్లు లేని వారికి దరఖాస్తు పెట్టుకొనుటకు అధికారులు సహకరిస్తారని కలెక్టర్ తెలిపారు.ప్రస్తుతం గ్రామ సభలలో పెట్టిన జాబితా, ప్రాథమిక జాబితా మాత్రమేనని తుది జాబితా కాదని, ప్రజలు ఎవరు ఆందోళన చెందకుండా ఉండాలని, పథకాల అమలు నిరంతర ప్రక్రియ అని, అర్హులందరికీ పథకాలు అందుతాయని కలెక్టర్ అన్నారు.ఈ సమావేశంలో ఖమ్మం రూరల్ మండల ప్రత్యేక అధికారిణి/జిల్లా బిసి సంక్షేమ అధికారిణి జి. జ్యోతి, ఖమ్మం ఆర్డీవో నర్సింహారావు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు సరిత, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రాంప్రసాద్, ఎంపీడీఓ కుమార్, ఏపీఎం శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి ధనలక్ష్మి, అధికారులు, పాల్గొన్నారు.

---

# విద్య అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలి...

-ఐఐటి, జేఈఈ ప్రవేశాల ఆన్లైన్ కోచింగ్ తీసుకుంటున్న విద్యార్థినులకు నిపుణులతో గైడెన్స్ అందించాలి

-కళాశాల ప్రాంగణంలో ప్రతి బ్యాచ్ కు గుర్తుగా మొక్కలు నాటాలి, -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

-డా. బి.ఆర్. అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్







**ఖమ్మం (సూర్య బ్యూరో):**

విద్యార్థినులు విద్యావకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. మంగళవారం జిల్లా కలెక్టర్, స్థానిక డా. బి.ఆర్. అంబేద్కర్ సెంటినరీ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ బాలికల జూనియర్ కళాశాలను తనిఖీ చేశారు. కళాశాలలో డిజిటల్ ల్యాబ్ లో ఆన్ లైన్ ద్వారా ఐఐటి, జేఈఈ వంటి వివిధ పోటీ పరీక్షలకు అందిస్తున్న శిక్షణను పరిశీలించి, కళాశాలలో మౌళిక సదుపాయాలను గురించి అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఐఐటి, జేఈఈ ప్రవేశాలపై ఆన్లైన్ కోచింగ్ తో పాటు వివిధ కెరియర్ గైడెన్స్ పై విద్యార్థులకు నిపుణులచే అవగాహన కల్పించాలని, అదే విధంగా పోటీ పరీక్షలకు అందిస్తున్న శిక్షణలో కూడా నిపుణులను ఏర్పాటు చేసి పిల్లలకు మెరుగైన అవగాహన అందేలా చూడాలని తెలిపారు. కళాశాలలో మౌళిక సదుపాయాల కల్పన విషయంలో కావాల్సిన వసతుల గురించి అడిగి తెలుసుకున్నారు. టాయిలెట్లు సరిపోను ఉన్నట్లు, త్రాగునీటికీ ఇబ్బంది లేదని, కిచెన్ రూమ్ వర్షానికి కురుస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపాల్ తెలిపారు. కళాశాలలో జిమ్ సామాగ్రి నీడలో





ఏర్పాటు చేయాలని, పిల్లలు వినియోగించుకునేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. కళాశాల కాంపౌండ్ చుట్టూ గ్రీనరీ ఉండే విధంగా మొక్కలు నాటాలని, ప్రతి విద్యార్థుల బ్యాచ్ కు గుర్తుగా కిచెన్ గార్డెన్ లో మొక్కలు నాటి వాటి సం౦ ́క్షణకు చర్యలు తీసుకోవాలని అన్నారు. కళాశాలలో ఎక్కడైనా విద్యుత్ లూజ్ వైర్లు ఉంటే గుర్తించి పరిష్కరించాలని కలెక్టర్ తెలిపారు. కళాశాలలో చేపట్టాల్సిన మరమ్మత్తులు, సౌకర్యాల విషయమై ప్రతిపాదనలు సమర్పించాల న్నారు. ఆడపిల్లలకు గతంలో చదువుకునే అవకాశం ఉండేది కాదని, ప్రస్తుతం ఉన్న విద్య అవకాశాలను పూర్తి స్థాయిలో సద్వినియోగం చేసుకొని జీవితంలో గొప్ప స్థాయికి ఎదగాలని కలెక్టర్ సూచించారు.మనం నిర్దేశించుకున్న లక్ష్యాన్ని ప్రతి రోజు గుర్తుకు తెచ్చుకోవాలని, జీవితంలో గొప్ప స్థాయికి ఎదిగిన తర్వాత మనం మరో 10 మందికి మార్గదర్శనం చేస్తూ, వారు ఎదిగేలా సహాయ సహకారాలు చేయాలని అన్నారు . మంచి ఆహారం తీసుకుంటు ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని కలెక్టర్ తెలిపారు.అనంతరం కలెక్టర్, శిక్షణా సహాయ కలెక్టర్ లు విద్యార్థినులతో కలిసి మధ్యాహ్న భోజనం చేశారు.జిల్లా కలెక్టర్ తనిఖీ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ రాజ్యలక్ష్మి, అధ్యాపకులు, సంబంధిత అధికారులు, తదితరులు ఉన్నారు.

# అర్హులందరికీ పథకాలు

## -కార్పొరేటర్ మేదారపు వెంకటేశ్వర్లు



**ఖమ్మం టౌన్, సూర్య న్యూస్:**

అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ కార్యక్రమాలు అందుతాయని 16వ డివిజన్ కార్పొరేటర్ మేడా రపు వెంకటేశ్వర్లు అన్నారు. మంగళవారం డివిజన్లో ఇందిరమ్మ ఇల్లు, ఇంటి స్థలం, రేషన్ కార్డు సంక్షేమ పథకాలకు సంబంధించి డివిజన్ సభ స్థానిక దంసలాపురం కొత్త కాలనీలో జరిగింది. స్పెషల్ ఆఫీసర్ శ్రీనివాసులు, వార్డ్ ఆఫీసర్ సౌమ్య, ఏఈఓ దివ్య మనిషా, ఇతర సిబ్బంది హాజరయ్యారు. డివిజన్లోని దరఖాస్తుదారుల వివరాలను సభలో చదివి వినిపించారు. అంతేగాక జాబితా లేకుండా కొత్త దరఖాస్తులను సైతం తీసుకున్నారు. ఖమ్మం ఎమ్మెల్యే, రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వరరావు సారథ్యంలో అర్హులందరికీ న్యాయం జరుగుతుందని, ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయని డివిజన్ కార్పొరేటర్ మేడారపు వెంకటేశ్వర్లు తెలిపారు. కార్యక్రమంలో ఆళ్ల అంజిరెడ్డి, డివిజన్ అధ్యక్షుడు సత్యాల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు. సభకు డివిజన్ నుంచి భారీగా స్పందన లభించింది.

# నాగులువంచ గ్రామసభను పరిశీలించిన పోలీస్ కమిషనర్.......



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

మండల పరిధిలో నాగులవంచ గ్రామంలో ఏర్పాటు చేసిన గ్రామసభను పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళవారం పరిశీలించారు. రేషన్ కార్డులు డబల్ బెడ్రూమ్ ఇల్లు రైతు భరోసా ఉపాధి హామీ పథకాలపై లబ్ధిదారుల అభ్యర్థనలను గ్రామ సభలో అధికారులు స్వీకరించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రభుత్వ పథకాల లబ్ధి అర్హులకే అందేలా చర్యలు ఉంటాయని అన్నారు కమిషనర్ వెంట చింతకాని ఎస్ఐ ఎస్.కె నాగుల్ మీరా పోలీస్ సిబ్బంది ఉన్నారు.

# మామిడి ,మల్బరీ రైతులకు అవగాహన సదస్సు





**కల్లూరు, జనవరి 21 (సూర్య న్యూస్):**

మండల కేంద్రము లో ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఆధ్వర్యంలో మామి డి, మల్బరి పంటలపై రైతులకు అవగాహన సద ́స్సు ఏర్పాటు చేశారు. ఉద్యాన శాఖ అధికారి నగేష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రైతు అవగా హన సదస్సు ముఖ్య అతిథులుగా పట్టు పరి శ్రమల శాఖ జిల్లా ఉపసంచాలకులు ముత్యాలు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతులపై ప్రత్యేకమైన దృష్టి పెట్టి పంటలకు పలు రాయితీలు అందిస్తుందని రైతులు పంటల సాగు కొరకు ముందుకు రావాలని కోరారు. ఉద్యాన శాఖ అధికారి నగేష్ ,కృషి విజ్ఞాన కేంద్రం ఉద్యాన శాఖ ప్రోగ్రాం కోఆర్డినేటర్ రవికుమార్, శాస్త్రవేత్త చైతన్య రైతులకు పలు సూచనలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ సెరికల్చర్ ఆఫీసర్ కామేశ్వరావు డ్రిప్ ఫీల్డ్ అసిస్టెంట్లు ఎం. లక్ష్మణ్, టి సుమన్, డి సురేష్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# రుణమాఫీ కాలేదని అధికారుల్ను నిలదీత

## -గందరగోళంలో గ్రామసభలో

కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)

ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు,ఆరు గ్యారంటీ పథకాలు 2లక్షల రుణమాఫీ అమలు చేయకుండా గ్రామ సభలు పేరుతో ప్రజలను మభ్యపెడుతున్నారని మంగళవారం నిర్వహించిన పలు గ్రామ సభలలో అధికారులను ప్రజలు నిలదీశారు.ఈనెల 26న ప్రభుత్వం అందించే నాలుగు రకాల సంక్షేమ పథకాలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా,రేషన్ కార్డులు,రైతు భరోసా,ఇందిరమ్మ ఇళ్లు పై చిన్నగోపతి,రాజ్యతండా,చి న్నమునగాల,అన్నవరం,రామనరసయ నగర్, గద్దలగూడెం, మేకాల కుంట,తీగల బంజర గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించారు. చిన్నగోపతి గ్రామసభలో డిఆర్ఓ సన్నసయ్య,వైరా ఏ డీ ఏ కరుణ శ్రీ పాల్గొనగా ప్రత్యేకాధికారులు ప్రభుత్వం అందించే 4రకాల సంక్షేమ పథకాలు వాటి అమలు గురించి వివరించారు.అర్హులు జాబితాలను చదివి వినిపిస్తున్న క్రమంలో తీగల బంజార, చిన్నగోపతి గ్రామ సభలో ప్రభుత్వ నిబంధనల ప్రకారంలోనే వున్న కానీ రుణమాఫీ కాలేదని,రెండు లక్షల పైన అప్పువున్న ప్రతి రైతు పై మొత్తాన్ని చెల్లించమని మాకు రుణమాఫీ ఎందుకు చేయటం లేదని రైతులు అందోళన చేసారు.అర్హత ఉన్న మాకు ఇండ్లు మంజూరు కాలేదని, పింఛన్ రాలేదని,అర్హత లేనివారు,గ్రామంలో లేనివారి కి ఇందిరమ్మ ఇండ్లు



ఆత్మీయ భరోసా పథకానికి ఏవిధంగా ఎంపిక చేసారని అధికారులను నిలదీశారు.పథకాల కోసం ఎన్ని సార్లు దరఖాస్తు చేయాలనీ ఖర్చు తప్ప ప్రయోజనం లేదన్నారు.తొరలో జరగబోవు గ్రామ పంచాయితీ ఎన్నిక దృష్టిలో ఉంచుకొని పథకాల పేరుతో గ్రామ సభలు నిర్వహించి ప్రజలను మభ్యపెడుతున్నారని ఆనోటా ఈనోటా చెవులు కోరుకుంటున్నారు.మంగళవారం నిర్వహించిన గ్రామ సభలలో ప్రత్యేక అధికారులు మాట్లాడుతూ అర్హత వుండి సెలక్షన్ జాబితాలో పేర్లు రాకపోతే మళ్ళీ దరఖాస్తులు పెట్టాలని గ్రామసభల కు అందుబాటులో లేనివారు,ఎవ్వరైనా కానీ దరఖస్తు చేసుకోవచ్చని,దరఖాస్తు స్వీకరణ కోసం మండలంలో ప్రత్యేకంగా హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేశామని ప్రత్యేకాధికారులు ఎంపీడీఓ రోజా రాణి,ఎంపీఓ రాజేశ్వరి, ఏఓ బాలాజీ, వేణు ,నాగేందర్ రావు,అబ్రహం,వసుందర,రవీంద్ర తెలిపారు.ఈ సభలో గ్రామ కారదర్శి జ్యోతి, ఎఈఓ శ్రీనివాసరావు, ఈసి సునీల్, పాల్గొన్నారు.

# పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలి...

**-రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు**

**-పథకాలకు అర్హుల ఎంపిక నిరంతర ప్రక్రియ ప్రజలు ఆందోళన చెందవద్దు**


**-దరఖాస్తులు సమర్పణ కు చివరి తేదీ ఏమీ లేదు, అపోహలు, తప్పుడు వార్తలు నమ్మవద్దు**

**-గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదు, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమే**

**-గ్రామ సభల నిర్వహణ పై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష చేసిన డిప్యూటీ సి.ఎం., మంత్రులు, సి.ఎస్**









ఖమ్మం (సూర్య బ్యూరో):



పారదర్శకంగా అర్హులకు ప్రభుత్వ కార్యక్రమాల లబ్ది చేకూర్చాలని, పథకాలకు లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ నిరంతరంగా కొనసాగుతుందని, ప్రజలు అనవసరంగా ఆందోళన చెందవద్దని రాష్ట్ర ఉప ముఖ్య మంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు అన్నారు.మంగళవారం రాష్ట్ర ఉపముఖ్యమంత్రి, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర మంత్రులు ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వర రావు, జూపల్లి కృష్ణారావు, రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి లతో కలిసి గ్రామ సభల నిర్వహణ పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ, 4 నూతన పథకాల అమలు కోసం నేడు గ్రామ సభలు ప్రారంభించి రాష్ట్రంలో మొదటి రోజు 4938 గ్రామ/ వార్డు సభలు నిర్వహించడం జరిగిందని అన్నారు. గ్రామ సభలలో ప్రదర్శించిన పథకాల అర్హుల ప్రాథమిక జాబితాలో అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా స్వీకరించి విచారణ చేపట్టాలని, అనర్హులుగా తేలితే జాబితా నుంచి తొలగించాలని ఉప ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. గ్రామ సభలలో పెట్టే ప్రాథమిక జాబితా మంజూరు పత్రం కాదని, కేవలం దరఖాస్తుల స్వీకరణ జాబితా మాత్రమేనని ప్రజలకు తెలియజేయాలని, అర్హులు ఎవరైనా ఉంటే దరఖాస్తులు తీసుకుంటామని విచారించి అర్హులకు తప్పనిసరిగా పథకాలు అందిస్తామని ప్రజలకు స్పష్టంగా అధికారులు తెలుపాలని ఉప ముఖ్యమంత్రి అన్నారు. ప్రభుత్వం అమలు చేసే ప్రజా సంక్షేమ కార్యక్రమాల లబ్ది పొందాలంటే ప్రజలు ఎప్పుడైనా మండలాలు , మున్సిపాలిటీలలో ఏర్పాటు చేసిన ప్రజా పాలన కేంద్రాలలో దరఖాస్తులు సమర్పించ వచ్చని అన్నారు. ప్రజాపాలన కేంద్రాలకు వచ్చే దరఖాస్తులను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ అర్హులను ఎంపిక చేసి పథకాలను వర్తింప చేయడం జరుగుతుందని అన్నారు. రాష్ట్ర నీటి పారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, మన రాష్ట్రంలో 91 లక్షల తెల్ల రేషన్ కార్డులు 2 కోట్ల 80 లక్షల లబ్ధిదారులతో ఉన్నాయని, గత 10 సంవత్సరాలలో నూతన రేషన్ కార్డులు జారీ చేయని కారణంగా ప్రస్తుతం ప్రజల నుంచి అధికంగా డిమాండ్ ఉందని అన్నారు. ప్రజా పాలన, మీసేవ కేంద్రాలలో రేషన్ కార్డు కోసం వచ్చిన దరఖాస్తుల పరిశీలించి అర్హులను ఎంపిక చేయాలని, ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ కార్యక్రమానికి రేషన్ కార్డు లింక్ ఉండటంతో అర్హులందరికీ రేషన్ కార్డు జారి అయ్యేలా చూడాలని, రేషన్ కార్డుల జారీ నిరంతర ప్రక్రియగా కొనసాగుతుందని ప్రజలకు విశ్వాసం కల్పించాలని, నూతన దరఖాస్తులను స్వీకరించాలని, మన దగ్గరకు వచ్చిన ప్రతి దరఖాస్తును విచారించి అర్హత ఉంటే రేషన్ కార్డు జారీ చేయాలని మంత్రి తెలిపారు.రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ, ఇందిరమ్మ ఇండ్ల సర్వే అనంతరం ఇండ్లు లేని దాదాపు 30 లక్షలమంది అర్హులను గుర్తించి వివరాలు జిల్లాలకు పంపామని, వీరిలో ఇంటి స్థలం ఉన్నవారిలో ప్రాధాన్యత క్రమం లో నిరుపేదలను మొదటి విడత కింద తీసుకొని ఇండ్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో మొదటి రోజు 208 గ్రామ పంచాయతీలలో, 42 మున్సిపల్ వార్డులలో మొత్తం 250 సభలు ప్రశాంతంగా జరిగాయని, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు అధికంగా దరఖాస్తులు అందించారని, ప్రతి దరఖాస్తులు పరిశీలిస్తూ విచారించి అర్హులైన ఎంపిక చేసి ప్రభుత్వ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని అన్నారు.

# యూరియా అందించడం లేదని ఆళ్లపాడు రైతుల ధర్నా

## -ముగ్గురు డైరెక్టర్ల రాజీనామా ప్రకటన





బోనకల్, జనవరి 21,సూర్య (మేజర్ న్యూస్): యూరియా అందించడంలో రావినూతల సొసైటీ అధ్యక్షు లు, సీఈవోలు విఫలమ య్యారని ఆరోపిస్తూ మంగళవారం ఆ సొసైటీ ఎదుట ఆళ్లపాడు రైతులు, ముగ్గురు డైరెక్టర్లు ఆందోళనకు దిగారు. రైతులకు మద్దతుగా సొసైటీ డైరెక్టర్లు తోటకూర వెంకటేశ్వరరావు, చినకేశి పెద్ద వెంకయ్య, మరీదు వెంకట్రావులు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మక్క సాగుకు సంబంధించి తడులు పెట్టిన వెంటనే యూరియా అవసరం కావడంతో సొసైటీకి వెళ్లగా అక్కడ కొద్ది మంది రైతులకు మాత్రమే ఇచ్చారని వాపోయారు. రైతులకు యూరియా అందక ఇబ్బందులు పడుతున్న విషయం పై సొసైటీ అధ్యక్షుడిని ను సంప్రదించే ప్రయత్నం చేసినా అందుబాటులోకి రాలేదని ఆరోపించారు. సొసైటీ సమావేశాలను సక్రమంగా నిర్వహించడం లేదని, యూరియా సమస్య పైనా స్పందించడం లేదని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, డీసీసీబీ చైర్మన్ దొండపాటి వెంకటేశ్వరరావులకు ఫిర్యాదు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పారా వెంకట మోహన్రావు, మందా రామారావు. బుంగా నరేష్, ఎస్కె పెంటు సాహెబ్, మల్లాది లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధ్యాయులకు హామీలు వెంటనే అమలు చేయాలి

## -అలుగుబెల్లి నర్సిరెడ్డి



తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-

రాష్ట్ర ప్రభుత్వం ఉద్యోగ ఉపాధ్యాయ ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని పి ఆర్ సి నివేదికను తెప్పించుకొని 01జులై 2023 నుండి అమలు చేయాలని రిటైర్మెంట్ వయసు పెంపు ఆర్థిక సమస్యలకు పరిష్కారం కాదని, పెన్షనర్ల చెల్లింపు వాయిదా కోసం రిటైర్మెంట్ పెంపు సరైనది కాదనీ,ఈ ప్రతిపాదనను విరమించుకొని పెండింగ్ బిల్లులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అలాగే కేజీబీవీ, యుఆర్ఎస్, ఆశ్రమ పాఠశాలల కాంట్రాక్టు,ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు కనీసం వేతనం ఇవ్వాలని గురుకుల పని వేళలు ఉపాధ్యాయ, విద్యార్థులకు అనుకూలంగా మార్చాలని, జిడిపిలో విద్యకు 6 శాతం కేటాయించాలని న్ ఈ పి 2020 ని రద్దు చేయాలని, నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలనిఆదాయపు పరిమితినీ ఎనిమిది లక్షలకు పెంచాలని ,పొదుపు మొత్తాలపై పరిమితిని ఐదు లక్షలకు పెంచాలని డిమాండ్ చేసినారు అలాగే తుక్కగూడ ప్రధానోపాధ్యాయులు రాములు గారిపై దాడిని ఖండించాలని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ( టీ ఎస్ యూ టీ ఫ్ ) ఖమ్మం జిల్లా అధ్యక్షులు శ్రీ షేక్ రంజాన్, జిల్లా కార్యదర్శి ఎం నరసయ్య తిరుమలయపాలెం మండల అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి కేశ్యా ,రవిబాబు,రూరల్ మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు నవీన్ కుమార్ మహేష్ , పౌర స్పందన వేదిక అధ్యక్షులు వై.రవికుమార్ మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# మద్యం సేవించి వాహనాలు నడపవద్దు

-కుటుంబాలకు దూరం కావొద్దు.

-వృత్తి నైపుణ్యము గల వారిని డ్రైవర్లుగా నియమించండి.

-లారీ డ్రైవర్లు ,యజమానులకు అవగాహన సదస్సు.

-సత్తుపల్లి ఎం వి ఐ జే. ఎన్. శ్రీనివాసరావు.

సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:

మద్యం సేవించి వాహనాలు నడపడం ద్వారా తమ కుటుంబాలకు దూరం కావద్దనిసత్తుపల్లి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ జే.ఎన్.శ్రీనివాస రావు అన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా జనవరి 1 నుంచి 31 వరకు రవాణా శాఖ ఆధ్వర్యంలో "జాతీయ రోడ్డు భద్రత అవగాహన మాసోత్సవాలు" జరుగుతున్నాయి. ఈ సందర్భం పరిష్కరించుకుని మంగళవారం సింగరేణి లారీ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో లారీ యజమానులకు, డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఎం వి ఐ శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా మాట్లాడ ుతూ వృత్తి నైపుణ్యం గల వారిని మాత్రమే డ్రైవర్లుగా నియమించాలని లారీల యజమానులకు సూచించారు. డ్రైవర్లు విధిగా ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు జరగడానికి కారణాలను , పరిష్కార మార్గాలను వివరించారు . డ్రైవర్లు వాహనం నడిపేటప్పుడు తమ జాగ్రత్తతో పాటు ఎదుటివారి అజాగ్రత్తను కూడా అంచనా వేయాలని సూచించారు.రోడ్డుపై వచ్చే, పోయే వాహనాలను సరిగా గమనించకపోవడం, సెల్ఫోన్లో మాట్లా డుతూ, పరధ్యానంలో వాహనాలు నడపడం వల్ల ప్రమాదాలకు గురవుతున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రోడ్డు సిగ్నల్స్, డ్రైవింగ్ పట్ల అవగాహన లేకపోవడం, , వాహనాలు కండిషన్ లో లేకపోవడం, మద్యం సేవించి, వేగంగా వాహనాలు నడపడం తదితర కారణాలచే రోడ్డు ప్రమాదాలు ఎక్కువగా జరుగుతున్నాయని వివరి ంచారు. డ్రైవర్లచే రోడ్డు భద్రతా ప్రతిజ్ఞ రోడ్డు భద్రత విషయంలో బాధ్యతగల పౌరునిగా ట్రాఫిక్ పోలీసులకు, మోటర్ వెహికల్ అధికారులకు సహకరిస్తానని, ప్రమాదాలకు పాల్పడకుండా వాహనాలు నడుపుతానని,మితిమీరిన వేగంతో, అవగాహన రాహిత్యంతో, అతివేగంగా, జాగ్రత్తగా వాహనం నడపనని లారీ డ్రైవర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సహాయ మోటర్ వెహికల్ ఇన్స్పెక్టర్ దినేష్ , సింగరేణి లారీ ఓనర్స్ అసోసియేషన్ సంఘ బాధ్యులు రమేష్ రెడ్డి, మౌలాలి, చిన్నంశెట్టి శ్రీనివాసరావు, రాంబాబు ,రవాణా శాఖ సిబ్బంది పాల్గొన్నారు.






# మండలంలో రసాభసగా గ్రామసభలు

-నిరసన వ్యక్తం చేసిన ఆయా గ్రామాల ప్రజలు.

ఏన్కూరు సూర్య మేజర్ న్యూస్:

మండలంలో తొలిరోజు గ్రామసభలు మంగళవారం రసాభాస జరిగాయి. ఆయా గ్రామాల్లో ప్రజలు అక్కడక్కడ నిరసన వ్యక్తం చేశారు. మండల పరిధిలోని భగవాన్ నాయక్ తండ, గార్లఒడ్డు, రాజలింగాల, రాయమాదారం, నాచారం, మూల పోచారం, కోదండరాంపురం, బురదరావుపురం, ఆరికాయలపాడు, శ్రీరామగిరి, గంగుల నాచారం గ్రామాలలో మండల అధికారులు గ్రామ సభలు నిర్వహించారు. గ్రామసభల్లో అక్కడక్కడ నిజమైన అర్హులు పేర్లు లేవని అనర్హుల పేర్లు ఎక్కువగా ఉన్నాయని అధికారులను ప్రజలు నిలదీశారు. ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోస పథకాలలో తమ పేర్లు లేవంటూ ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం అధికారులు మాట్లాడుతూ జాబితాలో పేర్లు లేని వారు దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. అర్హులైన వారందరికీ దశలవారీగా పథకాలు అందజేస్తామని హామీ ఇచ్చారు. ఈ గ్రామ సభలో మండల అభివృద్ధి అధికారి సకినాల రమేష్, తహసిల్దార్ శేషగిరిరావు, ఎంపీఓ నారాయణ, మండల వ్యవసాయ అధికారి నరసింహారావు, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.



# పోలీస్ బందోబస్తు ఏర్పాట్లను పర్యవేక్షించిన పోలీస్ కమిషనర్

ఖమ్మం (సూర్య బ్యూరో):

ప్రభుత్వ పథకాలకు లబ్దిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గ్రామ సభలు కొనసాగుతున్న నేపథ్యంలో ఖమ్మం కమిషనరేట్ పరిధిలోని గ్రామ సభల వద్ద శాంతి భద్రతల సమస్య తలెత్తకుండా స్థానిక పోలీసులు ఏర్పాటు చేసిన బందోబస్తు ఏర్పా ట్లను పర్యవేక్షించేందుకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ మంగళ వారం పలు గ్రామ సభలు సందర్శించి స్థానిక బందోబస్తు నిర్వహిస్తున్న SHO లు , సెక్టార్ పోలీస్ ఆఫీసర్లతో మాట్లాడారు. ఖమ్మం నియోజ కవర్గం పరిధిలోని మంచుకొండ, మధిర నియోజకవర్గం పరిధిలోని నాగుల వంచ, పాలేరు నియోజకవర్గం పరిధిలోని మధులపల్లి గ్రామ సభలను సందర్శించి ఏలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా అప్రమత్తంగా వుండాలని పోలీస్ అధికారులకు సూచించారు. ఏదైన సమస్యలకు వెంటనే హాజరు కావాలని ఆదేశించారు.





# కోతల నడుమ అరకొర లబ్ధిదారుల జాబితా

-గ్రామ సభలు తీరుపై సీపీఎం మండిపాటు

చింతకాని సూర్య మేజర్ న్యూస్:



అర్హులకే పెద్దపీట వేస్తు న్నామని ఊదరగొట్టిన కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామ సభల్లో జాబితా చూస్తే, అనర్హులకే పెద్దపీట వేసినట్లు స్పష్టం అవుతుందని సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాల రావు విమర్శించారు. చింతకాని మండల పార్టీ కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో గ్రామ సభల్లో ప్రజలు చేసిన ఆందోళనతో సర్కారు తీరు అర్థం అవుతుందన్నారు. షరతుల నడుమ కొందరికే పథకాలు అందేలా జాబితా ఉందని దుయ్యబట్టారు. ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పేరుతో ఉపాధి హామీ నిభందనలు తొలగించి అర్హులైన వారికి రూ. 12వేలు అందించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా ఇందిరమ్మ ఇండ్ల ఎంపికపై కసరత్తు లేకుండానే అధికార పార్టీ నాయకుల సూచించిన జాబితాకే మొగ్గు చూపిస్తున్నారని ఎద్దేవా చేశారు. అర్హులైన వారికి ఇందిరమ్మ పథకాలు అందించకుంటే సీపీఎం పార్టీ పెద్ద ఎత్తున ప్రజా ఉద్యమాలు కొనసాగించాల్సి వస్తుందని హెచ్చరించారు. ప్రజలకి గ్యారంటీ లేని పథకాలతో ప్రజలకి ఎలాంటి భరోసా ఇవ్వలనుకొన్నారో చెప్పాలని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి రచబంటి రాము, మండల సీనియర్ నాయకులు వత్సవాయి జానికీరాములు, మండల కమిటీ సభ్యులు నన్నక కృష్ణమూర్తి, దేశబోయిన ఉపేందర్, గద్దం కోటేశ్వర రావు పాల్గొన్నారు.

# సమగ్ర కుటుంబ సర్వేలో పాల్గొన్న ఉపాధ్యాయులకు రెన్యుమరేషన్ ను వెంటనే విడుదల చేయాలి

-పిఆర్టియు అర్బన్ మండల అధ్యక్షులు గుడిపూడి శ్రీనివాసరావు

ఖమ్మం, సూర్య (మేజర్ న్యూస్):



తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సమగ్ర ఇంటింటి కుటుంబ సర్వే లో పాల్గొన్న ఉద్యోగ, ఉపాధ్యాయులకు ప్రభుత్వం ప్రకటించిన రెన్యూమ రేషన్ వెంటనే మంజూరు చేయాలని ఖమ్మం అర్బన్ మండల పిఆర్టియు అధ్యక్ష కార్యదర్శులు గుడిపూడి శ్రీనివాసరావు, బి రవి కిరణ్ డిమాండ్ చేశారు. ఒక పూట పాఠశాలకు వెళ్లి, మరొక పూట ఇంటింటి సర్వేలో పాల్గొని, పూర్తి సమాచారాన్ని సేకరించడంలో అనేక ఇబ్బందులను ఎదుర్కొని, సర్వేని విజయవంతంగా పూర్తి చేశారని, అయినా నేటి వరకు ప్రభుత్వం ప్రకటించిన పారితోషకం ఇంతవరకు అందలేదని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే రెన్యుమరేషన్ విడుదల చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పి ఆర్ టి యు నాయకులు పారుపల్లి వెంకటేశ్వరరావు, మరీదు రాములు, అచ్యుతరావు, నవీన్ కుమార్, మురళీకృష్ణ, గోపాలస్వామి సిబ్బంది సత్యనారాయణ, రంగారావు, ధనలక్ష్మి, వెంకట కుమారి సునీత నాగేంద్రమ్మ, కరుణ, ఝాన్సీరాణి, నాగమణి తదితరులు పాల్గొన్నారు

# ఖమ్మంలో ప్రారంభమైన వార్డు సభలు

సూర్యప్రతినిధి ఖమ్మం



ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 1 నుంచి 20 వ డివిజన్ లలో మంగళవారం వార్డు సభలు కోలాహలంగా ప్రారంభమయ్యాయి ఇవి మూడు రోజులు జరుగు తాయి.ఒక్కో డివిజన్లో ఒక్కొక్క ప్రదేశంలో వార్డు సభ ఏర్పాటు చేసి ఈ వార్డు సభలలో స్పెషల్ ఆఫీసర్, వార్డ్ ఆఫీసర్, కంప్యూ టర్ ఆపరేటర్ మున్సిపల్ సిబ్బ ందిని ఉంచి పలు పథకాలకు దరఖాస్తు లు స్వీకరించారు. సభల్లో దరఖా స్తులు ఇవ్వనివారు నేడు కార్పొరేషన్ కార్యాలయంలో ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 1 నుంచి 20 డివిజన్ లలో వార్డు సభలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ వార్డు సభల్లో మంగళవారం అప్లికేషన్స్ ఇవ్వడం కుదరని 1 నుంచి 20 డివిజన్ లోని వారికోసం నేడు ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందువల్ల అప్లికేషన్ ఇవ్వనివారు ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చి ఇవ్వగలరు.



# వైరా మున్సిపాలిటీ పరిధిలో గ్రామాల్లో గ్రామసభలుప్రారంభం

**-24 దాకా నిర్వహణ. 4 పథకాల కోసం అర్హుల గుర్తింపు**

**-అర్హత ఉన్నా పేర్లు లేకపోతే మళ్లీ దరఖాస్తుల స్వీకరణ**

**-గ్రామసభల్లో జాబితా ప్రదర్శన 26న పథకాల ప్రారంభం**



వైరాసూర్యమేజర్ న్యూస్ః-

వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఒకటి నుంచి ఏడు వార్డులలో గ్రామసభలు నేటి నుండి ప్రారంభమయ్యాయి 24 దాకా నిర్వహించి నాలుగు పథకాల కోసం అర్హులను గుర్తిస్తారని కమిషనర్ వేణు మున్సిపల్ చైర్మన్ సూతకాని జైపాల్ తెలిపారు. ఒకటో వార్డు బాల యేసు ప్రాంగణంలో ఐదో వార్డు సాయిబాబా మందిరంలో ఆరో వార్డు ఏడో వార్డు బ్రాహ్మణ పల్లి. సిరి స్కూల్ లో జరిగిన గ్రామ సభల్లో వార్డ్ ఆఫీసర్లు ఐ భాస్కర్ పద్మ ప్రదీప్ లక్ష్మి. షేక్.భాషా సాహెబ్ పిసరసింహారావు కౌన్సిలర్లు మరికంటి డిడి కుమారి మాదినేని సునీత లగడపాటి లక్ష్మీరాజ్యం పణితి ఉష ఆధ్వర్యంలో జరిగి వార్డు సభ నిర్వహించారు ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఆయా గ్రామసభల్లో రేషన్ కార్డులు ఇళ్ల స్థలాల లిస్ట్ లో పేరు లేని వారు మరలా నమోదు చేసుకోవచ్చని ఆయన తెలిపారు4ప్రతిష్టాత్మక పథకాలకు సంబంధించి అర్హులను గుర్తించేందుకు గ్రామసభలు నిర్వహిస్తున్నారు. ఇందిరమ్మ ఇళ్లు, రైతుభరోసా,కొత్త రేషన్‌కార్డుల పంపిణీ, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, పథకాల కోసం లబ్ధిదారులను గుర్తించేందుకు మంగళవారం నుంచి 24వ తేదీ వరకు గ్రామసభలు నిర్వహించనున్నారు. అనంతరం.. ఈ పథకాలను 26న ప్రభుత్వం లాంఛనంగా ప్రారంభించనుంది. ప్రజాపాలన దరఖాస్తులు, గతంలో మీ-సేవ కేంద్రాల్లో వచ్చిన దరఖాస్తులు, కులగణన, ప్రభుత్వం వద్ద ఉన్న పేద కుటుంబాల సమాచారం ఆధారంగా లబ్దిదారుల తాత్కాలిక జాబితా సిద్ధం చేశారు. దాని ఆధారంగా ఆయా కుటుంబాల ద్వారా సమగ్ర సమాచారం రాబట్టారు. ఇప్పటికే గ్రామ పంచాయతీల్లో కార్యదర్శుల సమక్షంలో వివిధ శాఖల అధికారులు, ఎంపీడీవోల సహకారంతో సర్వే నిర్వహించారు. నాలుగు పథకాలకు సంబంధించి లబ్దిదారుల జాబితాను గ్రామసభల్లో ప్రజల ముందు వెల్లడిస్తారు. అక్కడ



వచ్చే అభ్యంతరాలుఅభ్యర్ధనలను ఆధారంగా చేసుకొని తుది అర్హులజాబితాను సిద్ధం చేశారుసాగుకు యోగ్యమైన భూమికి ఎకరాకు ఏడాదికి రైతుభరోసా కింద రూ.12వేలు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కింద భూమిలేని ఉపాధి కూలీలకు ఏటా రూ.12వేలు రెండు విడతల్లో అందించనున్నారు. నిరుడు కనీసం 20 రోజుల పాటు ఉపాధి హామీ పనులు చేసిన వారికే ఇందిరమ్మ భరోసా పథకం వర్తించనుంది. ఇక ప్రభుత్వ నిబంధనల ప్రకారం అర్హులైన వారికి కొత్త రేషన్‌కార్డులు ఇందిరమ్మ ఇళ్లు అందనున్నాయి.

ప్రజాపాలన కులగణన సర్వేతోపాటు 2014నుంచి ఇప్పటివరకు కొత్తరేషన్ కార్డులకోసం మీసేవ ద్వారా సమర్పించిన దరఖాస్తులను సాంకేతిక సమాచారం ద్వారా అర్హులను గుర్తించారు. వాటి ఆధారంగా ఆ కుటుంబాల వద్దకువెళ్లి క్షేత్రస్థాయి పరిశీలన చేపట్టారు. గ్రామ, వార్డు సభల్లో ఆమోదం తర్వాత కొత్తకార్డుల జారీకి చర్యలు చేపట్టారు. ఇదిలాఉండగాసర్వేలో పేర్లు రానివారు తిరిగి గ్రామసభల్లో దరఖాస్తులు సమర్పించొచ్చునని కమిషనర్ వేణు అధికారులు చెబుతున్నారు. సంక్షేమ పథ కాలు అర్హులందరికీ అందుతాయని ప్రజలకు వారు భరోసా కల్పిస్తున్నారు. మం డలంలోని గ్రామాల్లో ఎంపీడీవో ఆధ్వర్యంలో గ్రామ సభలు నిర్వహించారు వైరా మున్సిపాలిటీ పరిధిలో జరిగిన వార్డు సభల్లో గ్రామ సభ ప్రత్యేక అధికారి ఇటుకల భాస్కర్ మున్సిపల్ శాఖ అధికారులు ఇందిరమ్మ వార్డు కమిటీ సభ్యులు ఆయా వార్డుల్లో ఉన్న ప్రజలు పాల్గొన్నారు వార్డు సభలకు ప్రజల నుండి మంచి స్పందన లభించింది.

# పదవి కన్నా బాధ్యత గొప్పది.....

**-విద్యార్థులతో కలిసి మధ్యాహ్న భోజనం చేసిన మాజీ ఉప సర్పంచ్....**



**చింతకాని సూర్య మేజర్ న్యూస్:-**

మండల పరిధిలోని నేరడ గ్రామం లో ప్రజా పాలన గ్రామసభలో పాల్గొన్న అనంతరం గ్రామంలో గల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజన ఏర్పాట్లను ఉపసర్పంచ్ దూసరి గోపాల్ రావు పరిశీలించారు. విద్యార్థులుతో కలిసి గ్రామ మాజీ ఉప సర్పంచ్ దూసరి గోపాలరావు మధ్యాహ్న భోజనం చేశారు. విద్యార్థులకు మధ్యాహ్న భోజనం ప్రభుత్వ నిబంధనలకు అనుగుణంగా మెనూ ప్రకారం సక్రమంగా అన్నం కూరలు రుచికరంగా నాణ్యతగా ఉంటున్నాయా అని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల విద్యా బోధన మధ్యాహ్న భోజనం తదితర సమస్యలు ఉంటే తవ దృష్టికి తేవాలని అని వారిని కోరారు. తను గ్రామ ఉపసర్పంచ్ గా పనిచేసిన ఐదు సంవత్సరాలు పాఠశాలలో సందర్శించిన విధంగానే ఎల్లప్పుడూ పాఠశాల బాగోగులు పై దృష్టి పెడతానని తనకు పదవి కంటే బాధ్యత ముఖ్యమైనదని అన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసరావు షేక్ నాగుల మీరా మట్ట కాలేశ్వరరావు పాల్గొన్నారు.

# పట్టించుకోని స్పెషల్ అధికారులు...

**-మాది కాదు అన్నట్టుగా వదిలేసిన బెటాలియన్ పోలీసులు.**

**-దీని ఫలితంగా హైవే రోడ్డు పై వెళుతున్న ప్రయాణికుల పై చిమ్ముతున్న మురుగునీరు**





**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

సత్తుపల్లి మండల పరిధిలోని గంగారం గ్రామంలో ఉన్న 15 బెటాలియన్ గేటు పక్కనే ప్రవహిస్తున్న మురుగునీరు రాజమండ్రి-ఖమ్మం హైవే పై పారుతూ ఆ రోడ్డుపై ప్రయాణించే ప్రయాణికులపై చిమ్ముతూ అసౌకర్యానికి గురిచేస్తుంది. ఈ మురుగు నీరు రోడ్డు పైకి రావడంతో ద్విచక్ర వాహనదారులు మురుగునీరు పైన పడి బండ్లు జారిపోతు ప్రమాదాలకు గురవుతున్నారు . ఇంత జరుగుతున్న పట్టించుకోవలసిన పంచాయతీ పారిశుద్ధ కార్మికులు గాని స్పెషల్ అధికారులు గాని అటువైపే చూడట్లేదు ఇటు 15 బెటాలియన్ వారు కూడా తమ పక్క నుంచి పోతున్న మురుగు కాల్వ నీ పట్టించుకున్న పాపాన పోలేదు ఫలితంగా ఈ రోడ్డుపై ప్రయాణిస్తున్న ప్రయాణికులకు ఇబ్బందులు పడుతున్నారు దీనిపై ఇకనైనా అధికారులు పట్టించుకుని మురుగునీరు రోడ్డుపై రాకుండా చూడాలని ప్రయాణికులు గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# గ్రామసభల్లో పోటెత్తిన దరఖాస్తు దారులు

**- మొదటిరోజు 2858 దరఖాస్తులు**

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**





పెనుబల్లి మండలంలో మొదటి రోజు గ్రామసభలలో ఒకటి రెండు చోట్ల గందర గోళం నెలకొంది. రైతు భరోసా, ఇందిరమ్మ ఇల్లు, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాల అమలుకై మంగ ళవారం నుండి మూడు రోజులు జరగనున్నాయి. మొదటిరోజు గ్రామ సభలకి దరఖాస్తుదా రులు పుట్టేత్తారు. మొదటి రోజు 11 గ్రామాలలో జరిగిన గ్రామ సభలలో 2858 దరఖాస్తు సమర్పించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నాలుగు పథకాల అమలకు సర్వే అనంతరం మూడు రోజులపాటు గ్రామ సభలు నిర్వహించి అర్హులైన అభ్యర్థుల జాబితా, జాబితాలో పేర్లు లేని వారు గ్రామ సభల్లో దరఖాస్తు చేసుకునే విధంగా అధికారులు గ్రామసభలు నిర్వహించారు. పెనుబల్లి మండలంలో మొదటిరోజు ఉదయం అడవి మల్లెల, గణేష్ పాడు, గంగ దేవి పాడు, గౌరారం, కారాయి గూడెం గ్రామాల్లో మధ్యాహ్నం భవనపాలెం, చింతగూడెం, చౌడారం, ఎర్ల బంజర, కందిమల్ల వారి బంజర్, తుమ్మలపల్లి గ్రామాల్లో మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఆయా పంచాయతీ కార్యాలయాల్లో, రైతు వేదికల వద్ద గ్రామసభలు నిర్వహించి దరఖాస్తులను స్వీకరించి నివేదికలను పొందుపరిచారు. నాలుగు పథకాలలో అర్హులైన అభ్యర్థుల పేర్లు నమోదు కాలేదని, అనర్హుల పేర్లు జాబితాలో దర్శనం ఇస్తున్నాయని ప్రజలు ఆరోపిస్తున్నారు. పంచాయతీ కార్యదర్శులు సర్వేను సక్రమంగా నిర్వహించలేదని సర్వేలలో అవకతవకలు చోటు చేసుకున్నాయన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి. మొదటిరోజు గౌరారం, అడవి మల్లెల గ్రామ సభలో లబ్దిదారులు అభ్యంతరాల నడుమ మొదటిరోజు గ్రామసభలు విజయవంతంగా ముగిసాయి.

# ఉపాధి హామీ పథకానికి దీనికి సంబంధం లేకుండా ఇవ్వాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీతో ముడిపెట్టి భూమిలేని పేదలకు సైతం మొండి చేయి చూపుతున్నారని భూమిలేని పేద కూలీలందరికీ ఈ పథకాన్ని అమలు చేసి 12,000 ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి అదేవిధంగా ఇందిరమ్మమీ ఇల్లు ఎంపికలో వికలాంగులను సైతం విస్మరించారని రేవంత్ రెడ్డిప్రభుత్వ ఉద్దేశాన్ని అధికారులు కింద స్థాయి నాయకులు అపహాస్యం చేస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లువచ్చే విధంగా చర్యలు చేపట్టాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు .అదేవిధంగా ఇళ్ల స్థలాలు లేని పేదలను గుర్తించి వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సత్తుపల్లి పట్టణంలో ఒకటో వార్డులో గ్రామసభలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది దాంతోపాటు సత్తుపల్లి పట్టణంలో వ్యవసాయ కూలీలకు ఈ పథకం లేకుండా చేశారని వ్యవసాయ కూలీలకు సత్తుపల్లి పట్టణంలో కూడా ఇందిరమ్మ భరోసా పథకం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా ఉపాధి హామీ పథకాన్ని మున్సిపాలిటీ పరిధిలో కూడా ఏర్పాటు చేయాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు . ఈ కార్యక్రమంలో ఈ సిపిఐ టౌన్ కార్యదర్శి నెంబర్ రామకృష్ణ మహిళా సమైక్య డివిజన్ కన్వీనర్ ఎస్.కె రంజాన్ బి షేక్ లాల్ మహమ్మద్ అజయ్ కుమార్ శ్రీను అంజమ్మ సరోజిని దేవి చెత్తమ్మ తదితరులు పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
బుధవారం 22 జనవరి 2025

# ఘనంగా ముగిసిన పోలీస్ వార్షిక క్రీడలు

**-ఓవరాల్ చాంపియన్ గా సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ జట్టు, - వ్యక్తిగత విభాగంలో పురుష, మహిళ కానిస్టేబుళ్లు (CAR)**

**-విజేతలకు బహుమతుల ప్రదానం చేసిన పోలీస్ కమిషనర్**













**ఖమ్మం (సూర్య బ్యూరో):**
పోలీస్ హెడ్ క్వార్టర్స్ లోని పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన పోలీస్ వార్షిక గేమ్స్ అండ్ స్పోర్ట్స్ మీట్ - 2025 మంగళవారం సాయంత్రం ఘనంగా ముగిసింది. మూడు రోజుల పాటు నిర్వహించిన క్రీడా పోటీల్లో జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు. ముగింపు వేడుకలకు పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫైనల్ మ్యాచ్ 100 మీటర్ల పరుగు పందెం, వైరా VS ఖమ్మం రూరల్ డివిజన్ల టాగ్ ఆఫ్ వార్ పోటీలను ఆసక్తిగా తిలకించారు. టాగ్ ఆఫ్ వార్ ఫైనల్ లో ఖమ్మం రూరల్ విజయం సాధించారు. ఆనంతరం ఖమ్మం టౌన్ ,ఖమ్మం రూరల్, వైరా ,కల్లూరు, డివిజన్లు, ఆర్మ్ డ్ రిజర్వ్ , ట్రాఫిక్ నుంచి పాల్గొన్న పోలీసు క్రీడాకారుల నుండి గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం స్పోర్ట్స్ మీట్ కు ప్రతీకగా సూచించే పోలీస్ క్రీడ పతకాన్ని పోలీస్ కమిషనర్ గారికి క్రీడాకారులు అందించారు. పోలీస్ స్పోర్ట్స్ మీట్లో వ్యక్తిగత చాంపియన్ గా సిఏఆర్ కానిస్టేబుల్ బి.గణేష్, మహిళ కానిస్టేబుల్ L.భావాని నిలిచారు. ఓవరాల్ చాంపియన్ గా సిటీ ఆర్మ్డ్ రిజర్వ్ జట్టు నిలిచింది. స్పోర్ట్స్ మీట్లో విజేతలుగా నిలిచిన విజేతలకు, జట్లకు ట్రోఫీలు, మెడల్స్, మెమెంటోలు అందజేశారు. ఈ సందర్భంగా పోలీస్ కమిషనర్ మాట్లాడుతూ.... మారుతున్న పరిస్థితులలో పోలీసింగ్ అనేది చాలా సవాల్ తో కూడినదని అలాంటి చాలెంజ్ లను సమర్థవంతంగా ఎదుర్కోనిప్రజలకు మెరుగైన సేవలు అందిచాలంటే శారీరక ఆరోగ్యం, మానసిక దృఢత్వం కలిగి వుండటం పోలీసు సిబ్బందికి చాలా కీలకమని అన్నారు.పోలీస్ స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ 2025 పండుగ వాతావరణంలో కొనసాగిందని, పోలీసులకు మానసిక ఒత్తిడిని తగ్గించి వారిలో క్రీడా స్ఫూర్తిని కల్పించేందుకు స్పోర్ట్స్ మీట్ ను నిర్వహించినట్లు తెలిపారు. పోలీసు అధికారులు, సిబ్బందిఉత్సాహంగా పోటీల్లో పాల్గొని, తమ క్రీడా ప్రతిభను ప్రదర్శించారని అన్నారు.క్రీడలు విజయవంతంగా నిర్వహించడంలో కృషి చేసిన పోలీసు అధికారులు, ఫిజికల్ ఎడ్యుకేషన్ డైరెక్టర్లు, పోలీసు అధికారులను అభినందించారు.ఈ క్రీడల్లో కబడ్డీ, వాలీబాల్, టగఫ్ వార్, క్రికెట్, షటిల్ బాట్మింటన్, షాట్పుట్, డిస్కస్త్రో, హైజంప్, లాంగ్జింప్, రన్నింగ్ 100 మీటర్స్, 200 మీటర్స్, 400 మీటర్స్, 800 మీటర్స్, 1500 మీటర్స్, 4ఐ100 మీటర్స్ రిలే, 4ఐ400 మీటర్స్ రిలే తదితర విభాగాల్లో పోటీలు నిర్వహించారు. మహిళా పోలీస్ లు కూడా ఎంతో ఉత్సాహంతో పాల్గొవడం జరిగింది. కార్యక్రమంలో అడిషనల్ డీసీపీ ఆడ్మిన్ నరేష్ కుమార్, అడిషనల్ డీసీపీ లా&ఆర్డర్ ప్రసాద్ రావు, ఏఆర్ అడిషనల్ డీసీపీలు కుమారస్వామి, విజయ బాబు, ట్రైనీ ఐపిఎస్ రుత్విక్ సాయి, ఏసీపీలు రమణమూర్తి, తిరుపతి రెడ్డి, రహెమాన్, సాంబరాజు, ఫణిందర్ , రవి, ఫణిందర్, వేంకటేశ్, సర్వర్, నర్సయ్య, సుశీల్ సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# డిప్లొమా ఫలితాల్లో యస్.బి.ఐ.టి విద్యార్థుల విజయ దుందుభి



**ఖమ్మం (సూర్య బ్యూరో):**
నిన్న స్టేట్ బోర్డ్ ఆఫ్ టెక్నికల్ ఎడ్యూకేషన్ వారు ప్రకటించిన డిప్లొమా ఫస్ట్ సెమిస్టర్ ఫలితాలలో యస్. బి.ఐ.టి. కళాశాలకు చెందిన విద్యా ర్థులు ఉత్తమమైన ఫలితాలను సాధించారు. సి.యస్.సి. విభాగము నుండి 4 గురు, ఈ.సి.ఈ., విభాగము నుండి 3 గురు, ఈ.ఈ.ఈ. నుండి 2 విద్యార్థులు 9.8 మార్కులు సాధించారు. సి.యస్.సి. నుండి 11 మంది, ఈ.సి.ఈ., నుండి 7 గురు, ఈ.ఈ. ఈ. నుండి 4 గురు విద్యార్థులు 9.5 మార్కులు సాధించారు.ఉత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ, సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా౹౹ జి. ధాత్రి, ప్రిన్సిపల్ డా. జి. రాజ్ కుమార్, అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, డా. జె. రవీంద్రబాబు, డా. యస్. శ్రీనివాసరావు, ఏ.ఒ. జహారుద్దీన్ మరియు అధ్యాపకులు అభినందనలు తెలియజేసారు.

# అర్హులైన వాళ్ళు అందరికీ ఇల్లు రేషన్ కార్డులు ఇవ్వాలి.. వడ్డెం విజయ్



**ఖమ్మం టౌన్ సూర్య మేజర్ న్యూస్**
జనవరి 21 ఖమ్మం నగరం నేటి నుంచి జరిగే గ్రామ సభల్లో ఖమ్మం కార్పొరేషన్ పరిధిలోని అన్ని డివిజన్లో రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ఉన్నా వాళ్ళకి ఇల్లు మరియు స్థలాలు లేని వాళ్ళకి డబల్ బెడ్ రూమ్ ఇల్లు ఇవ్వాలని కార్యకర్తలకు అర్హత ఉన్నవారికి అందరికీ ఈ లబ్ధి చేకూరే విధంగా చూడాలని తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని ఆశాఖకు సంబంధించిన అధికారులను ఖమ్మం తెలుగుదేశం పార్టీ పార్లమెంటు అడక్ కమిటీ సభ్యులు నగర మాజీ అధ్యక్షులు వడ్డెం. విజయ్ కోరారు. ఈ అవకాశాన్ని 60 డివిజన్లోని ప్రజలు గ్రామ సభలో పాల్గొని దానికి సంబంధించిన అధికారులను కలవమని విజ్ఞప్తి చేస్తున్నాము

# ఇందిరమ్మ ఇంటి నమూనా నిర్మాణ పనులను పరిశీలించిన హౌజింగ్ పీడీ



**బోనకల్, జనవరి 21సూర్య (మేజర్ న్యూస్):**
పేదల సొంతింటి కల నెరవేర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా చేపట్టిన ఇందిరమ్మ ఇండ్లు పథకంలో భాగంగా బోనకల్ మండల కేంద్రంలోని స్థానిక తహాశీల్ కార్యాలయం ప్రక్కన నూతనంగా చేపడుతున్న ఇందిరమ్మ నమూనా ఇల్లు నిర్మాణ పనులను గృహ నిర్మాణ శాఖ పీడీ బి శ్రీనివాసరావు మంగళవారం పరిశీలి ంచారు. జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా నాలుగు సంక్షేమ పథకాలు ప్రారంభం కానున్న నేపథ్యంలో ఇందిరమ్మ నమూనా ఇంటి నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. ప్రజలంతా ఇంటి నమూనాను చూసేం దుకు రానున్నందున పనులను పకడ్బందీగా జరిపించాలనికోరారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ అనిశెట్టి పున్నం చందర్, ఎంపీడీవో రమాదేవి, గిర్ధావర్ గుగులోతు లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ పథకానికి దీనికి సంబంధం లేకుండా ఇవ్వాలి

## - సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ.



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**
రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాన్ని ఉపాధి హామీతో ముడిపెట్టి భూమిలేని పేదలకు సైతం మొండి చేయి చూపుతున్నారని భూమిలేని పేద కూలీలందరికీ ఈ పథకాన్ని అమలు చేసి 12,000 ఇవ్వాలని సిపిఐ జిల్లా కార్యదర్శి అదేవిధంగా ఇందిరమ్మమీ ఇల్లు ఎంపికలో వికలాంగులను సైతం విస్మరించారని రేవంత్ రెడ్డిప్రభుత్వ ఉద్దేశాన్ని అధికారులు కింద స్థాయి నాయకులు అపహస్యం చేస్తున్నారని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లువచ్చే విధంగా చర్యలు చేపట్టాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు .అదేవిధంగా ఇళ్ల స్థలాలు లేని పేదలను గుర్తించి వారికి కూడా ఇందిరమ్మ ఇల్లు ఇవ్వాలని సత్తుపల్లి పట్టణంలో ఒకటో వార్డులో గ్రామసభలో వినతి పత్రం ఇవ్వడం జరిగింది దాంతోపాటు సత్తుపల్లి పట్టణంలో వ్యవసాయ కూలీలకు ఈ పథకం లేకుండా చేశారని వ్యవసాయ కూలీలకు సత్తుపల్లి పట్టణంలో కూడా ఇందిరమ్మ భరోసా పథకం ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు అదేవిధంగా ఉపాధి హామీ పథకాన్ని మున్సిపాలిటీ పరిధిలో కూడా ఏర్పాటు చేయాలని దండు ఆదినారాయణ డిమాండ్ చేశారు .ఈ కార్యక్రమంలో ఈ సిపిఐ టౌన్ కార్యదర్శి నెంబర్ రామకృష్ణ మహిళా సమైక్య డివిజన్ కన్వీనర్ ఎస్.కె రంజాన్ బి షేక్ లాల్ మహమ్మద్ అజయ్ కుమార్ శ్రీను అంజమ్మ సరోజిని దేవి చెత్తమ్మ పాల్గొన్నారు.

# రసాభాసగా గ్రామ సభలు

**-జాబితాలోతమపేర్లు రాలేదని అర్హులైన లబ్ధిదారుల గగోలు.**

**-అధికారులను నిలదీసిన సీపీఎం పార్టీ శ్రేణులు, - ఎట్టకేలకు దిగివచ్చిన అధికారులు.**

**- అర్హులైన వారి పేర్లు జాబితాలో చేర్పుతో ఫలించిన సీపీఎం పార్టీ పోరాటం.**





**ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)-**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న నాలుగు గ్యారెంటీ పథకాలకు సంబంధించి మంగళవారం లబ్ధిదారుల గుర్తింపుకు గ్రామ సభలు నిర్వహిస్తుండగా మండలంలోని తిలక్ నగర్, విజయలక్ష్మి నగర్ గ్రామపంచాయతీలలో పేర్లను గ్రామపంచాయతీ కార్యదర్శులు చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఇల్లందు మండల తహసిల్దార్ కోట రవికుమార్ పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు,ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకాలకు అర్హుల జాబితాను విడుదల చేస్తున్నట్లు తెలిపారు. ఈ జాబితా ప్రజా పాలన సమగ్ర సర్వే,ఇందిరమ్మ పథకాల సర్వే చేసి జాబితా అని తెలిపారు.అనంతరం తీలక్ నగర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి నీలిమా లబ్ధిదారుల జాబితా ప్రకటించారు. పై న తెలిపిన పథకాల లో అనేకమంది అర్హుల పేర్లు జాబితాగల్లంతయ్యాయి. గ్రామసభ లో అర్హులైన ప్రజలు తమ పేర్లు జాబితా లో రాలేదని రసాభాస చేశారు. ఈ సందర్భంగా సీపీఎం పార్టీ జిల్లా నాయకులు అబ్దుల్ నబీ ప్రభుత్వ పథకాలు వివరించారు.జాబితాను తప్పుల తడకగా ప్రకటించారు. పేర్లురాని అర్హులందరి పేర్లు జాబితా లో చేర్చాలని డిమాండ్ చేశారు. 4 పథకాలను ఎంతమంది లబ్ధి దారులకు మంజూరు చేసారో పేర్లు ఎంపిక చేసి ప్రకటించాలని పట్టు బట్టారు. అధికారు తాము జాబితా లోని పేర్లు తెలప డమే తమ పని అని ఎంపిక ప్రక్రియ ఇప్పుడు లేదని అధికారులు దాటవేశారు. వెంటనే లబ్ధి దారుల పేర్లు ఎంపిక చేసి ప్రకటించాలని డిమాండ్ చేశారు. దీంతో అర్హులైన లబ్ధిదారుల పేర్లను చేర్చి ప్రకటించారని నబి పేర్కొన్నారు.

**-సింగరేణి వేధింపులు ఆపాలి - అఖిల పక్షం**

ఈ క్రమంలో జరిగిన గ్రామ సభలో అఖిలపక్ష నాయకులు తహసీల్దార్ కోట రవికుమార్ , విజయలక్ష్మి నగర్ కార్యదర్శి సందీప్ లకు వినతి పత్రాన్ని అందజేశారు.సింగరేణి అధికారుల వేధింపుల గురించి మొర పెట్టుకున్నారు. తాము తాతల కాలంనుండి ఇక్కడ నివసిస్తున్నామని ఈరోజువరకు సింగరేణి అధికారులు నిర్బందం విధిస్తూ ఇబ్బందుల పాలు చేస్తున్నారని, తమ ఇల్లు రిపేర్ కూడ చేసు కో నివ్వడం లేదని,ఇక్కడినుండి ఖాళీ చేయండి ఇది సింగరేణి స్థలం అని అభద్రతా భావాన్ని కలిగి స్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమం లో మాజీ ఎంపీటీసీ పూనెం సురేందర్, తిలక్ నగర్ మాజీ సర్పంచ్ దనసరి స్రవంతి, రాజు, ఎట్టి హరికృష్ణ, సీపీఐ వెన్నంపల్లి శ్రీనివాస్,సదానందం, మాజీ ఉప సర్పంచ్ తాండ్ర నాగరాజు,క్లింట్ రోచ్ , చాందావత్ రమేష్, గుళ్ళ సదయ్య, లాలు,సీసీ స్వర్ణ లత,అంగన్వాడీ, వీ ఓ ఏ సుల్తానా, వెంకట రాజం, గుండేటి శివ,శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# నన్ను ధరించు నిన్ను రక్షిస్తా

**-నన్ను ధరించి నీ ప్రయాణం సాగించు..., -హెల్మెట్ ధరించండి, ప్రాణాలను కాపాడుకోండి...**

**-భద్రాచలం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ సంగం వెంకట పుల్లయ్య...**



**భద్రాచలం, సూర్య (మేజర్ న్యూస్ ) -**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న జాతీయ రోడ్డుభద్రత మహోత్సవాల నేపథ్యంలో భద్రాచలం కూనవరం రోడ్డులో ఉన్న రవాణా శాఖ ఆవరణలో వాహనదారులకు అవగాహన సదస్సు తో పాటు ప్రమాదాలను నివారించడంలో హెల్మెట్ ఆవశ్యకతను ప్రజలకు అందించేం దుకు మోటార్ వెహికల్స్ ఇన్స్పెక్టర్ శ్రీ సంగం వెంకట పుల్లయ్య వినూత్న ప్రచారాన్ని నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడారు. హెల్మెట్ ధరించకుండ ప్రయాణిస్తున్న ద్విచక్ర వాహన డ్రైవర్లకు హెల్మెట్ ఆవశ్యకతను వినూత్నంగా వివరించారు. బాధ్యత గల పౌరులుగా, తప్పకుండా హెల్మెట్ పెట్టుకొని ప్రయాణం చేయాలనే సందేశాన్ని స్పష్టం చేస్తూ, హెల్మెట్ ధరించకుండా ప్రయాణం చేస్తున్న వారికి నమస్కారం చేయడం ద్వారా అవగాహన కల్పిం చడం చాలా మందిని ఆలోచింపజేసింది."నన్ను ధరిం చు - నిన్ను రక్షిస్తా" అనే సందేశంతో, హెల్మెట్ ధరిం చడమంటే ప్రాణాల పట్ల బాధ్యతగల మనుగడ అని ప్రజలకు వివరించారు. హెల్మెట్ రిక్వెస్ట్ చేస్తోంది: "నన్ను ధరించి నీ ప్రయాణం సాగించు. నీ ప్రాణా లను కాపాడుతా" అంటూ ప్రజల దృష్టిని ఆకర్షిం చారు. భద్రాచలం ఆర్టీఏ కార్యాలయంనకు వచ్చే దరఖా స్తుదారులు, డ్రైవర్లకు ఉదాహరణలతో అవగాహన కల్పిస్తు న్నట్లు ఎంవిఐ వెంకట పుల్లయ్య తెలిపారు. ప్రతిరోజూ జరిగే రోడ్డు ప్రమాదాలు నివారించేందుకు ప్రతి ఒక్కరూ సహకరించాలని, హెల్మెట్ ధరించడంలో నిర్లక్ష్యం చేయవద్దని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో కానిస్టేబుల్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు..

# కొనసాగుతున్న గ్రామ సభలు

**-మండల తాసిల్దార్ రాళ్లబండి రాంబాబు**







**మధిర, సూర్య మేజర్ న్యూస్ :**
మండల పరిధిలోనీ మల్లారం, మునగాల కృష్ణాపురం గ్రామాల తో పాటుగా మిగిలిన గ్రామాలలో మంగళవారం నిర్వహించిన గ్రామ సభలు ప్రశాంతంగా జరిగాయని, ఈ గ్రామ సభలకు మండల స్పెషల్ ఆఫీసర్ ఏ శ్రీనివాసరావు హాజరైనట్లు తాసిల్దార్ బండి రాంబాబు తెలిపారు.ప్రభుత్వ పథకాలకు లబ్ధిదారుల ఎంపిక కోసం తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా గ్రామ, వార్డు సభలు కొనసాగుతు న్నాయనీ 4 పథకాలకు దరఖాస్తుల స్వీకరణ, లబ్ధిదారుల ఎంపికను చేపడుతున్నట్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇళ్ల పథకాలకు దరఖాస్తులు స్వీకరించి గ్రామసభల్లోనే లబ్ధిదారులను ఎంపిక చేయనున్నట్లు తెలిపారు. ఈ నెల 24 వరకు కొనసాగనున్న గ్రామసభల్లో ప్రభుత్వ సంకల్పం, పథకాల వివరాలను ప్రజలకు తెలియజేసి అభిప్రాయాలను సేకరిస్తున్నాతన్నారు. మంగళవారం ఆయా గ్రామాల్లో జరిగిన గ్రామసభలను స్థలము ఉండి ఇందిరమ్మ ఇళ్ల కోసం దరఖాస్తు చేసుకున్న లబ్ధిదారులు 1122 మంది, స్థలము లేకుండా ఇందిరమ్మ ఇళ్ల కోసం 887 మంది లబ్ధిదారు, 1410 మంది రేషన్ కార్డ్ లబ్ధిదారులు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 1553 మంది లబ్ధిదారులు ఎంపిక చేసినట్లు తెలిపారు . రేషన్ కార్డులు రానివారు 519 మంది, ఇందిరమ్మ ఇళ్ల కొరకు 387 మంది, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా కొరకు 313 మంది, రైతు భరోసా కొరకు 22 మంది నుండి కొత్తగా దరఖాస్తులు స్వీకరించినట్లు ఆయన తెలిపారు.

## గ్రామ సభలను పరిశీలించిన ఎమ్మెల్యే జారే ఆదినారాయణ..





**దమ్మపేట, సూర్య (మేజర్ న్యూస్) -**
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సమస్యల పరిష్కారానికి ఏర్పాటుచేసిన గ్రామసభల ను మండల పరిధిలోని మొండి వర్రె గ్రామంలో మంగళవారం అశ్వరావుపేట నియోజకవర్గ శాసనసభ్యులు జారే ఆదినారాయణ పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పారదర్శకంగా లబ్ధిదారులను ఎంపిక చేసి ప్రతి గ్రామ సభలో స్థానికుల సూచనలు సలహాలు పాటించాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల ఎంపికలో అవకతవకలు జరగకుండా అధికారులు జాగ్రత్తలు వహించాలన్నారు. గ్రామ సభలో మండల వ్యవసాయ అధికారి చంద్రశేఖర్ రెడ్డి, ఎంపీఓ సుధాకర్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మద్దిశెట్టి ప్రసాద్, తదితర అధికారులు ఉన్నారు.

## కేపటి ఒలింపియాడ్ శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థుల ప్రభంజనం









**కొత్తగూడెం టౌన్,సూర్య (మేజర్ న్యూస్)-**
పట్టణపరిధిలోని స్థానిక భజనమందిర్ రోడ్ లోని గల శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు కేపటి ఒలింపి యాడ్ లో మంచి ఫలితాలతో ప్రభంజనం సృష్టించారు.సోమవారం వెల్లడించిన ఫలితాలలో పాఠశాలకి చెందిన 31 మంది విద్యార్థులు కాష్ ప్రైజ్ తో పాటు, బంగారు పతకాలు, ప్రశంసపత్రాలు గెల్చుకున్నారని పాఠశాల ప్రిన్సిపాల్ వి. యస్. ఎన్ మూర్తి తెలిపారు. 8వ తరగతికి చెందిన నక్క మెహాల్ రూ 2000 ల ప్రైజ్ 6వ తరగతికి చెందిన హర్ష ఉదయ రామ్ మరియు అలియా రూ 1000 ల ప్రైజ్ గెలిచారు. 28 మంది విద్యార్థులు బంగారు పథకాలు సాధించారు. ఈ సందర్భంగా పాఠశాల యాజమాన్యం విద్యార్థులను, వారి తలితండ్రులను అభినందించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఏజీఎం జయప్రకాష్, కోఆర్డినేటర్ వెంకట్, డీన్ శ్రీ రామకృష్ణ, సీ-ఇంచార్జి హరి కృష్ణ విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందించారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## శ్రీ చైతన్య ఉడాన్ క్రీడల ఆరంభోత్సవ వేడుకలు




**సూర్య ప్రతినిధి ఖమ్మం**
స్థానిక పుట్టుకోట రోడ్డున గల శ్రీ చైతన్య గ్లోబల్ విస్తా స్కూల్ నందు ఉడాన్ క్రీడల ప్రారంభోత్సవ వేడుకలు మంగళవారం ఘనంగా జరిగాయి, విద్యాసంస్థలు డైరెక్టర్ మళ్ళెంపాటి శ్రీవిద్య, పాఠశాలల డి.జి. యమ్ చేతన్ మాధుర్ పోస్టర్ ను విడుదల చేసారు.ఈనెల 24, 25 తేదీలలో జరగనున్న ఈ ఓపెన్ ఉడాన్ క్రీడోత్సవాలకు ముఖ్యఅతిథిగా ప్రముఖ బ్యాడ్మింటన్ క్రీడాకారిని అర్జున అవార్డు గ్రహీత సిక్కిరెడ్డి విచ్చేయుచున్నారు. జోనల్ లెవెల్ లో విజేతలుగా నిలిచిన శ్రీచైతన్య విద్యార్థులే కాకుండా ఓపెన్ టోర్నమెంట్ లో భాగంగా మొత్తం 100 పైగా వేరే పాఠశాల విద్యార్థులు సభ్యత్వం నమోదు చేసుకోగా, రేపటితో నమోదు పూర్తికానున్నది కావున మిగిలిన ఉత్సాహవంతులు పాల్గొన వచ్చునని విద్యాసంస్థల యాజమాన్యం తెలిపినది. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ జయసుధ, శ్రీచైతన్య కళాశాల ఏ.జి.యమ్. బ్రహ్మం, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

**- ఆహార భద్రత కార్డులు, ఇందిరమ్మ ఇళ్లు నిరంతరం**

**- గ్రామ సభలను సద్వినియోగం చేసుకోవాలి**



**బోనకల్, జనవరి 21 సూర్య (మేజర్ న్యూస్):**

పేదలకు బాసటగా నిలిచేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ఈనెల 26 నుంచి నాలుగు సంక్షేమ పథకాలను శ్రీకారం చుట్టనున్నదని సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, ముష్టికుంట్ల కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు పిల్లలమర్రి నాగేశ్వరరావు అన్నారు. మంగళవారం ఆయన సూర్య మేజర్ న్యూస్ తో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క ఆధ్వర్యంలో ఈ ప్రజా పాలన ప్రభుత్వం ఆహార భద్రత కార్డులకు నిరంతరం దరఖాస్తు చేసుకునే పద్ధతిని ప్రభుత్వం కల్పించిందన్నారు. అర్హత ఉన్న వారికి దశలవారీగా ప్రభుత్వ పథకాల అందనున్నట్లు ఆయన పేర్కొన్నారు. గతంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మక చేపట్టిన ప్రజా పాలన కార్యక్రమంలో సంక్షేమ పథకాల కొరకు దరఖాస్తులు చేయని వారు ఈ గ్రామ సభలలో దరఖాస్తు చేసుకునే అవకాశం ప్రభుత్వం కల్పించిందన్నారు. రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా ఇందిరమ్మ ఇల్లు ఆహార భద్రత కార్డులు పారదర్శకంగా అందించేందుకే ప్రభుత్వం గ్రామ సభలను ఏర్పాటు చేసిందన్నారు. ఆహార భద్రత కార్డులు జారీ నిరంతర ప్రక్రియని అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి ఆహార భద్రత కార్డులను ప్రభుత్వం అందిస్తుందని ఇది నిరంతర ప్రక్రియను ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. గతంలో ఉన్న ఆహార భద్రత కార్డులో చేర్పులు, మార్పులు చేసుకునే అవకాశం కూడా ప్రజా ప్రభుత్వం వెసులుబాటు కల్పించింద న్నారు. అత్యంత ప్రతిష్టాత్మకంగా గణతంత్ర దినోత్సవం రోజున కాంగ్రెస్ ప్రభుత్వం పేదలకు అందించనున్న నాలుగు సంక్షేమ పథకాల జాబితాలో పేర్లు లేని వారు గ్రామసభలలో దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు. పేదలు రైతాంగ సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమం ఆదర్శంగా నిలుస్తుంది అన్నారు. ప్రజలకు సంక్షేమ అభివృద్ధి ఫలాలు అందేలా చూడడమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని, ప్రజల అభ్యున్నతిని దృష్టిలో పెట్టుకుని పలు సంక్షేమ పథకాలు ప్రభుత్వం ప్రవేశపెడుతుందన్నారు. ప్రభుత్వం ప్రాధాన్యత గల సంక్షేమ పథకాలపై ప్రత్యేక శ్రద్ధ వహించి పక్కగా అమలయ్యేలా చూస్తుందన్నారు.

# పేరు రాలేదని ఎవరు దిగులు చెందవద్దు!

**- ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య**

**-డిసిసిబి డైరెక్టర్ మేకల మల్లి బాబు యాదవ్**

**కామేపల్లి సూర్య మేజర్ న్యూస్**



రుక్కీతండా గ్రామ పంచాయతీ లో ప్రజా పాలన నాలుగు గ్యారంటీల ప్రాధమిక లబ్దిదారుల గుర్తింపు జాబితా తయారి గ్రామ సభ పంచాయతీ ప్రత్యేక అధికారి బి. విజయ్ కుమార్ అధ్యక్షతననిర్వహించడం జరిగింది. ఇట్టి గ్రామ సభకు ముఖ్య అతిధిగా విచ్చేసిన ఇల్లందు నియోజకవర్గ ఎమ్మెల్యే గౌరవనీయులు శ్రీ కోర%శీ% కనకయ్య మాట్లాడుతూ.పేరు రాలేదని ఎవరు దిగులు చందవద్దని తెలంగాణ రాష్ట్రం జనవరి 26న ప్రవేశ పెట్టబోయే నాలుగు పథకాలపై కార్యదర్శులు స్వయంగా వెళ్లి స్థలం ఉండి ఇల్లు లేని వారు, స్థలం ఇల్లు లేని వారు పేర్లు నివేదిక తయారు చేశారు.అందరికీ రేషన్ కార్డులు ఇవ్వడం జరుగుతుంది.ఈ నివేదికపై ఎవరికైనా అభ్యంతరాలు ఉంటే రాతపూర్వకంగా అభ్యంతరాలు తెలియజేస్తే మరల సర్వే నిర్వహించి అర్హులైన ప్రతి ఒక్కరికి పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఎవరు గొడవలు పెట్టుకోవద్దని, మీ పేరు రాలేదని దిగులు చెందకుండా ఏమైనా సమస్యలు తలెత్తితే ప్రతి గ్రామాలలో సహాయ కేంద్రాలను ఏర్పాటు చేసాము వాటిని ప్రజల సద్వినియోగపరచుకోవాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో ,డీసీసీబీ డైరెక్టర్ మేకల మల్లి బాబుయాదవ్ ,ఇల్లందు మార్కెట్ కమిటీ చైర్మన్ గుగులోతు రాంబాబు ,మార్కెట్ కమిటీ డైరెక్టర్ మాలోత్ భావ్ సింగ్ ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గింజల నరసింహా రెడ్డి. పంచాయతీ కార్యదర్శులు ఎండి ఫజల్. ఏ.రాంబాబు .మరియు ఇందిరమ్మ కమిటీ సభ్యులు గుగులోత్ రవి. చిన్నబోయిన వీరబాబు. బానోతు దానియా కురసం రాధమ్మ.,గ్రామ పెద్దలు,మహిళా సమాఖ్య సభ్యులు ,లబ్దిదారులు అంగన్వాడీ,ఆశ వర్కర్ల ,గ్రామ పంచాయతీ సిబ్బంది ప్రత్యేక అధికారి, లైన్ డిపార్ట్మెంట్ సభ్యులు , పూర ప్రజా ప్రతినిధులు, వ్యవసాయ శాఖ వారు , పోలీస్ శాఖ వారు యూత్ కమిటీ సభ్యులు , గ్రామ ప్రజలు పెద్దయెత్తున పాల్గొనడం జరిగింది.

# కాంగ్రెస్ రాష్ట్ర ఇచ్చిన ఆరు గ్యారెంటీ హామీలను అమలు చేయాలి

**-సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి డిమాండ్.**

**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**



స్థానిక రావి వీర వెంకయ్య భావనం లో సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ సమావేశం మోరంపూడి వెంకట్రావు అధ్యక్షతన జరిగినది. ఈ కార్యక్రమం సందర్భంగా సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యురాలు మాచర్ల భారతి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని అన్నారు .రాష్ట్ర ప్రభుత్వం పట్టిస్తాత్మకంగా ఆరు గారంటీల్ని అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అదేవిధంగా గ్రామ సభలు పేరుతో ప్రజా సమస్యలు పరిష్కరించకుండా కాలయాపన చేస్తుంది అని అంతేకాకుండా స్థానిక సంస్థల్లో స్థానిక సంస్థల్లో గెలుపు కోసమే ఈ గ్రామ సభలు నిర్వహిస్తున్నారని అన్నారు .ఆరుగారెంటీలు రాష్ట్ర ప్రభుత్వం పూర్తిస్థాయిలో ఇంప్లిమెంట్ చేయకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆమె ప్రభుత్వాన్ని హెచ్చరించారు ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు జరిగే సిపిఎం రాష్ట్ర 4 వ మహాసభలను జయప్రదం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ మహాసభల్లో సిపిఎం పార్టీ నిర్వహించిన పోరాటాలను సాధించిన విజయాలను సమీక్షించుకొని రాష్ట్ర సమగ్ర అభివృద్ధి కోసం చేయవలసిన పోరాటాలను రూపకల్పన చేసుకొని ప్రజల మధ్య విద్వేషాలు సృష్టించే మతోన్మాద భావాజాలానికి వ్యతిరేకంగా ప్రజలను ఐక్యం చేసి సంఘటితం చేసేందుకు భవిష్యత్తు కార్య చరణ ఈ మహాసభల్లో రూపొందించు కుంటామని ఆమె అన్నారు .ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాదినేని రమేష్, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు, డివిజన్ కార్యదర్శి శీలం సత్యనారాయణ రెడ్డి, సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు మోరంపూడి పాండురంగారావు, సిపిఎం సత్తుపల్లి పట్టణ కార్యదర్శి కొలిక పోగు సర్వేశ్వర రావు, రైతు సంఘం నాయకులు రావుల రాజబాబు, సిపిఎం సత్తుపల్లి పట్టణ కమిటీ సభ్యులు, మోరంపూడి వెంకట్రావు, రమేష్,వలి, పాకలపాటి ఝాన్సీ, భాస్కర్, మరియు తదితరులు పాల్గొన్నారు.

# మాదిగ దండోరా కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**-సత్తుపల్లి మాదిగ యువ బృందం.**



**సత్తుపల్లి మేజర్ సూర్య న్యూస్:**

మంగళవారం సత్తుపల్లి లో మాదిగ యువ బృం దం మాదిగ యువనేత సింగిపోకు రాము అధ్యక్షతన సత్తుపల్లి నియోజక వర్గ యువ మాదిగ బృందం ఈ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఈ సమావేశంలో జై భీమ్ యూత్ ఇండియా రాష్ట్ర కార్యదర్శి , ఆర్కే ఫౌండేషన్ అధినేత మాట్లాడుతూ ఫిబ్రవరి 7 తారీఖు నిర్వహించే లక్ష డప్పులు, వెయ్యి గొంతుల కార్యక్రమంలో సత్తుపల్లి నియోజకవర్గం నుంచి మాదిగ యువత పాల్గొని విజయ వంతం చేయాలని , మాదిగ జాతి బిడ్డలు కులం అని చూడకుండా మేధావి వర్గం అందరు పాల్గొని ఉత్సాహంగా డప్పు కొడుతూ మాదిగ మా జాతి గురించి, మాదిగ జాతి బిడ్డల గురించి హేళనగా మాట్లాడితే వారికి చావు డప్పు కొడతామని ఆయన హెచ్చరించారు .మాదిగ ప్రజలు విద్యావంతులు యువత పాల్గొని ఫిబ్రవరి 7 తారీఖు జరిగే కార్యక్రమంలో పాల్గొని తెలంగాణ నడిబొడ్డు మీద మన జాతి సత్తా చాటుదాం అని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం నాయకులు కోట రాజ్ కుమార్, వలపల మల్లేష్,గౌడవెల్లి వేణుగోపాల్, దడ్డ ప్రసన్నకుమార్, డొక్క కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభల్లో లబ్దిదారుల ఎంపికలపై ప్రజల నిరసన



**బోనకల్, జనవరి 21, సూర్య (మేజర్ న్యూస్):**

మండలంలోని బ్రాహ్మణపల్లి, లక్ష్మీపురం, జానకీపురం, గార్లపాడు, రామాపురం, పెద్దబీరవల్లి, చిన్నబీరవల్లి, రాయన్నపేట గ్రామాల్లో మంగళవారం గ్రామసభలను నిర్వహించారు. గార్లపాడు, జానకీపురం, బ్రాహ్మణపల్లి గ్రామసభలల్లో డీపీవో ఆశాలత పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరి నుంచి దరఖాస్తులు తీసుకుంటామని, పథకాలకు లబ్ది చేకూర్చే నిరంతర ప్రక్రియ కొనసాగుతుందని ప్రజలకు భరోసా ఇచ్చారు. ఇదిలా ఉండగా బ్రాహ్మణపల్లి, లక్ష్మీపురం గ్రామసభల్లో పథకాల ఎంపికలకు అర్హులైనా తమ పేర్లు జాబితాలో ఎందుకు లేవని ప్రశ్నించారు. అధికారులు మరలా వారి నుంచి కొత్తగా దరఖాస్తులు తీసుకొని గ్రామసభలను ముగించారు. ఈ కార్యక్రమంలో మండల ప్రత్యేకాధికారి విజయభాస్కరరెడ్డి, తహసీల్దార్ పున్నం చందర్, ఎంపీడీవో ఆర్. రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

# మధిర సూర్య రూరల్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ



**మధిర సూర్య రూరల్ న్యూస్ లైన్**

మధిర సూర్య రూరల్ నూతన సంవత్సర క్యాలెం డర్ ఆవిష్కరణ మధిర సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫీసు నందు సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు చేతులమీదుగా సూర్య రూరల్ క్యాలెండర్ ను ఆవిష్కరించినారు ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మధు మాట్లాడుతూ ముందుగా సూర్య రూరల్ రిపోర్టర్ దేవిశెట్టి కృష్ణను అభినందిస్తూ ప్రజా సమస్యలను వెలికితీయడంలో సామా న్యులకు ఆరో ప్రాణంగా మధిర నియోజకవర్గ ప్రజల అభిమానాన్ని పొందిందని ఇలానే ముమ్ముందు అనేక సమస్యలను వెలికి తీసి ప్రజల్లో మరింత చైతన్యాన్ని పొందుపరచాలని మధిర నియోజకవర్గం లోని గ్రామీణ ప్రాంతాల్లో కూడా తనకంటూ ఒక స్థానాన్ని స్థాపించి నటువంటి దినపత్రిక సూర్య దినపత్రికని తెలియ ఎజేసినారు ఈ కార్యక్రమంలో ఆంధ్రప్రభ ఆర్సి ఇంచార్జ్ బాలు సాక్షి ఆర్సి ఇంచార్జ్ సాంబిరెడ్డి సూర్య ఆర్సి ఇంచార్జ్ సుంకర సీతారా ములు ప్రైమ్ నైన్ అండ్ ప్రజాపాలన తెలుగు దినపత్రిక ఆర్సి ఇంచార్జ్ పసుపులేటి నాగే ంద్ర శ్రీనివాసరావు సీనియర్ కాంగ్రెస్ నాయకులు అండ్ మున్నూరు కాపు అధ్యక్షుడు ఆళ్ళ కృష్ణ పోలీస్ నిఘ ఆర్ సి ఇంచార్జ్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు

# కాంగ్రెస్ ప్రభుత్వ వ్యవహార శైలిపై మండిపడ్డ ఎమ్మెల్సీ & బిఆర్ఎస్ పార్టీ ఖమ్మం జిల్లా అధ్యక్షులు తాతా మధుసూదన్

## -చెప్పేది కొండంత చేసేది గోరంత అంటూ ప్రభుత్వ హామీల అమలు పై వ్యాఖ్యానించిన మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య, -తెలంగాణ భవన్, ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం

ఖమ్మం (సూర్య బ్యూరో):

ఈరోజు తెలంగాణ భవన్ ఖమ్మం బి ఆర్ ఎస్ పార్టీ జిల్లా కార్యాలయం నందు ఏర్పాటుచేసిన మీడియా సమావేశం నందు ఎమ్మెల్సీ %ఽ% ఖమ్మం జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూదన్ మాట్లాడుతూ, అనేక రకాల అబద్ధాలు ఆడి అమలు చేయలేనటువంటి హామీలను కూడా వారి యొక్క మేనిఫెస్టోలో చేర్చి ఒక అబద్ధాల పునాదుల మీద ఏర్పడింది కాంగ్రెస్ ప్రభుత్వం. మా నాయకుడు కేసీఆర్ గారు ప్రభుత్వం ఇప్పుడే ఏర్పడ్డది దానికి ఒక లక్ష్యం, దిశా నిర్దేశం చేసుకోవడానికి కొంత టైం ఇవ్వాలని మాకు చెప్పారు. ఒక ప్రధాన ప్రతిపక్షంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చినటువంటి హామీల మీద మనం ప్రజల తరఫున ఈ ప్రభుత్వాన్ని ప్రశ్నించాల్సిన అవసరం ఉన్నది కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి వచ్చి పన్నెండు నెలలు గడుస్తున్నా ఇచ్చిన ఏ ఒక్క హామీని నెరవేర్చలేదు. ఇచ్చిన హామీలను అమలు పర్చడంలో కూడా కుట్రలకు తెరలేపారు.. కాంగ్రెస్ ప్రబుత్వమే అబద్దాల పునాదుల మీద ఏర్పడింది. కాంగ్రెస్ పార్టీ అదికారంలోకి రాగానే ముళ్లకంచెలు తొలగిస్తామని చెప్పి ఇప్పుడు అదే ముళ్లకంచెలతో రాష్ట్రంలో అడుగడుగుగా ప్రజాస్వామ్య హాక్కులను హరిస్తున్నారు. గిరిజనుల ఓట్లతో అదికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఉక్కుపాదంతో వారిని అనిచివేస్తుంది. లగచర్ల ఘటనలో ఇప్పటికి గిరిజనులు జైళ్లలో మగ్గుతున్నారు. ఇందిరమ్మ రాజ్యం పేరుతో తెలంగాణాలో మరో ఎమర్జెన్సీ నడుస్తుంది. ప్రతిపక్షాలపై అక్రమకేసులు పెట్టి వేదిస్తున్నారు. మా నాయకులు కేటిఆర్, హారీష్‌రావు గారి పై అక్రమ కేసులు బనాయిస్తున్నారు. అరెస్టు చేయడానికి శతవిధాల ప్రయత్నిస్తున్నారు.. నిన్న నల్లమల లో మైనింగ్ మాఫియాకు వ్యతిరేకంగా ఆ ప్రాంత ప్రజలు తిరగబడ్డారు. మైనింగ్ ఇక్కడ తవ్వొద్దు అని చెప్పి పెద్ద ఎత్తున గొడవ చేశారు. వేలాది ఆటో కుటుంబాలు రోడ్డున పడ్డాయి. ఇల్లందులో సుమంత్ అనే తమ్ముడు కిస్తీలు కట్టలేక ఆత్మహత్య చేసుకున్న సంఘటన మీరందరూ చూశారు. ఒక్క సుమంతే కాదు, ఈ రాష్ట్రంలో అనేకమంది ఆటో బిడ్డలు బలిదానాలు చేసుకుంటున్నారు.

– చేనేత కార్మికుల సిరిసిల్లలో ఏ విధంగా చేసుకున్నారో అదే విధంగా ఇవాళ రాష్ట్ర వ్యాప్తంగా అనేకమంది ఆటో కుటుంబాలు ఆత్మహత్య చేసుకుంటున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డ దగ్గర నుంచి ఎటువంటి స్కీము ఇంప్లిమెంట్ చేయకుండా డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారు ప్రస్తుత కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కూడా తన క్యూ న్యూస్ ఛానల్ నందు కాంగ్రెస్ పార్టీ మంత్రిపొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పై చేసిన వ్యాఖ్యలు, చూపించిన నిజాలు, వారు మంత్రి పదవిలో విఫలమయ్యారా సఫలమయ్యారా అనే సర్వే దీనికి నిదర్శనం. ప్రజలే నిగ్గు తేల్చారు. ప్రజలు ఇది గమనించాలి, అన్ని అవతతవకలకు, హామీల ఎగ్గొట్టడం లో రేసులో ముందున్న కాంగ్రెస్ పార్టీ గురించి ప్రజలందరూ తెలుసుకోవాలి. డైవర్షన్ పాలిటిక్స్ లో దేశంలో అవార్డులు పెడితే మొట్టమొదటి అవార్డు తెలంగాణలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వానికే దక్కుతుంది

**ఈ సందర్భంగా మాజీ శాసనసభ్యులు వెంకట వీరయ్య మాట్లాడుతూ:**




ఈరోజు నాలుగు అంశాలపై ప్రతి గ్రామం యూనిట్ గా గ్రామ సభలు జరుగుతున్నాయి. 24వ తేదీ వరకు ఈ గ్రామసభలు జరిపి వాటిలో నుండి అర్హులైన వారిని తీస్తారు. ఆ గ్రామసభ లోనే ఒక లిస్ట్ పట్టుకొని అర్హుల జాబితా చదువుతున్నారు. ఇది అంతా అప్రజా స్వామికం. ఎన్నిసార్లు ఈ పేద ప్రజలు దరఖాస్తులు చేయాలి, ప్రజా పాలన దరఖాస్తులు, మరల మీసేవ యందు దరఖాస్తులు, ఇదేం చోద్యం. బిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు గృహలక్ష్మి అనే పథకం కోసం కేవలం అధికారులు మాత్రమే అర్హులైన లబ్ధిదారులను ఎంపిక చేశారు . దాని తర్వాత ప్రతి ప్రజా ప్రతినిధి ని ఇన్వాల్వ్ చేశారు. ఇప్పుడు ముందుగానే ఇందిరమ్మ కమిటీలు నిర్ధారణ చేస్తున్నారు. కేవలం కాంగ్రెస్ కార్యకర్తల చే ఏర్పాటు చేయబడ్డ ఈ కమిటీలు అవసరమా? ప్రభుత్వ నిర్లక్ష్యం, మంత్రుల మధ్య ఐక్యత లేకపోవడం వల్లే ప్రభుత్వం హామీలను నెరవర్చలేకపోతుంది. ఈ కార్యక్రమంలో మాజీ శాసనసభ్యులు కొండబాల కోటేశ్వరరావు, మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ లింగాల కమల్ రాజు, మాజీ డిసిసిబి చైర్మన్ కూరాకుల నాగభూషణం, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ ఆర్ జె సి కృష్ణ, మాజీ జిల్లా గ్రంథాలయ చైర్మన్ ఖమర్, మండల పార్టీ అధ్యక్షులు బెల్లం వేణుగోపాల్, టౌన్ పార్టీ అధ్యక్షులు పగడాల నాగరాజు, కార్పొరేటర్ శీలంశెట్టి వీరభద్రం, మధిర నియోజకవర్గ నాయకులు బొమ్మెర రామ్మూర్తి, యూత్ నాయకులు బలుసు మురళీకృష్ణ.

# చెరువుమాధారంలో సోలార్ విద్యుత్ ప్లాంట్ పైలట్ ప్రాజెక్ట్

## -జిల్లాలో ప్రతీ నియోజకవర్గంకు ఒక సోలార్ విలేజ్ ఎంపిక

## -మిగిలిన విద్యుత్ ను గ్రిడ్ కు విక్రయించి ఆర్థిక లబ్ధిపొందాలి, -జిల్లా టీజీఎన్పీడీసీఎల్ ఎస్.ఈ.సురేందర్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లా లోని నేలకొండపల్లి మండలం లోని చెరువుమాధారం గ్రామం ను సోలార్ విద్యుత్ ప్లాంట్ పైలట్ ప్రాజెక్ట్ కు ఎంపిక చేసినట్లు టీజీఎన్పీడీసీఎల్ ఎస్.ఈ.సురేందర్ పేర్కొన్నారు.మంగళవారం గ్రామంలో అవగాహన సదస్సు ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... చెరువుమాధారం గ్రామ పరిధిని మోడల్ సోలార్ విలేజ్ గా తీర్చిదిద్దునున్నట్లు తెలిపారు.గ్రామంలో ఉన్న 1500 సర్వీస్లకు,మరియు మరో 600 వ్యవసాయ సర్వీస్లకు ఉచితంగా సోలార్ విద్యుత్ ను అందించేందుకు ప్రణాళికలు తయారు చేయనున్నట్లు తెలిపారు. బుధవారం నుంచి గ్రామంలో 10 ప్రత్యేక. బృందాలతో సర్వే చేయిస్తామని అన్నారు. ఆధార్ కార్డు,బ్యాంకు పాస్ పుస్తకం,కరెంట్ బిల్లు,పాస్ ఫోటోలు ఫోన్ నెంబర్లు అందించాలని కోరారు. వ్యవసాయ బావులు బోర్ల వద్ద కూడా సోలార్లు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు.రైతులు పాస్ పుస్తకం కూడా అందించాలని సూచించారు.ఎ –ారం రోజుల్లో సర్వేను పూర్తి చేయనున్నట్లు పేర్కొన్నారు. చెరువు మాదారం(పాలేరు), సిరిపురం (మధిర), ఖమ్మం(రఘునాథపాలెం)




శ్రీరామగిరి (వైరా) నియోజకవర్గాలలో సర్వే ను చేపట్టినట్లు తెలిపారు. విద్యుత్ వినియోగించుకోవడంతో పాటు మిగిలిన విద్యుత్తును గ్రేడ్ కు అనుసంధానం చేసి ప్రతి యూనిట్కు ఐదు రూపాయలు చొప్పున చెల్లించినట్లు తెలిపారు. దీని ద్వారా ప్రజలు ఆర్థికంగా ప్రయోజనం పొందుతారని అన్నారు.ఈ కార్యక్రమంలో డి ఈ ఈ చింతమళ్ల నాగేశ్వరరావు, సీనియర్ అకౌంటెంట్ ఆఫీసర్ శ్రీధర్,ఏడిఏ.కోక్య నాయక్,ఏ ఈ.కె. రామారావు, సొసైటీ మాజీ చైర్మన్ ఈవూరి శ్రీనివాస్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గ్రామసభను అడ్డుకున్న గ్రామస్తులు..

## -సోషల్ మీడియా వేదికగా వార్ స్టార్ట్

**తల్లాడ సూర్య మేజర్ న్యూస్:-**



మండల పరిధిలోని గొల్లగూడెం గ్రామపంచాయతీలో మంగళవారం నిర్వహించిన గ్రామసభను గ్రామ స్తులు అడ్డుకున్నారు. ప్రభుత్వం నాలుగు పథకాల అమల్లో భాగంగా లబ్ధిదారులను ఎంపిక చేశారు.వాటిలో భాగంగా అర్హులైన లబ్ధిదారులకు కాకుండా అనర్హుల లిస్టు బయటకు రావడంతో గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేశారు.రైతు ఆత్మీయ భరోసాలో భూములు ఉన్నవారి పేర్లు వచ్చాయని,అన్ని అర్హతలు ఉన్న లబ్ధిదారుల జాబితా రాలేదని గ్రామస్తులు వాపోయారు.ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో కూడా గతంలో ఇల్లు,భూములు,ఆర్థికంగా ఉన్నావారి పేర్లే వచ్చాయని ఆవేదన వ్యక్తం చేశారు.ఒక వర్గానికి సంబంధించిన లబ్ధిదారుల లిస్టు వచ్చిందని,వాటిని పరిశీలించి అధికారులు అర్హులైన జాబితాను తయారు చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.ప్రభుత్వ ఉద్యోగం చేస్తున్న వారికి ఇందిరమ్మ ఇల్లు కేటాయించడం సరైనది కాదు అని,ప్రభుత్వ అధికారులు పారదర్శకంగా అర్హులను గుర్తించి ఇండ్లను కేటాయించాలని గ్రామస్తులు అధికారులు కోరారు.సోషల్ మీడియా వేదికగా కాంగ్రెస్ నాయకులు వార్ తెలంగాణ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలకు లబ్ధిదారుల ఎంపికలో కాంగ్రెస్ పార్టీలోని ఒక గ్రూపు వారినే ఎంపిక జరిగిందని,లబ్ధిదారుల ఎంపిక పారదర్శకంగా లేదని కాంగ్రెస్ పార్టీ నాయకుడు,సర్పంచుల సంఘం రాష్ట్ర మాజీ ఉపాధ్యక్షుడు నారపోగు వెంకట్ సోషల్ మీడియా వేదిక తన అసహనాన్ని వ్యక్తం చేశాడు.ఇదే పరిస్థితి మండలంలోని ప్రతి గ్రామపంచాయతీలో నెలకొందని కాంగ్రెస్ పార్టీ నాయకులే బహిరంగంగానే చర్చించుకుంటున్నారు.ఇకనైనా పార్టీ పెద్దలు కలగజేసుకొని పార్టీ ప్రతిష్టకు భంగం వాటిల్లకుండా ప్రభుత్వ అమలు చేస్తున్న పథకాలలో నిజమైన లబ్ధిదారులకే అందేలా చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల ఎంపికపై అభ్యంతరాలు

## -రీ సర్వే చేసి అర్హులైన వారికి ఇవ్వాలి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల జాబితా పై అభ్యంతరం వ్యక్తం చేశారు. నేలకొండపల్లి మండలం లోని మోటాపురం గ్రామంలో మంగళవారం నిర్వహించిన గ్రామ సభ లో గ్రామస్తులు నిరసన వ్యక్తం చేశారు.అధికారులను నిలదీశారు.అర్హత కలిగిన వారికి ఇవ్వాలని డిమాండ్ చేశారు.ప్రత్యేక అధికారులతో రీ సర్వే చేసి అర్హత కలిగిన వారికి ఇందిరమ్మ ఇళ్ల ను మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.జిల్లా కలెక్టర్ ముజుమ్మిలాఖాన్, స్పెషల్ ఆఫీసర్ యం.రాధ లకు వినతి పత్రాలను అందించారు.వెంటనే సర్వే మరోమారు ప్రారంభించి తగిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు రావెళ్ల కృష్ణారావు,బెల్లం వాసు, బాగం మురళీ,గుగులోత్ చంటి,ఉపేందర్, రామారావు,శ్రీనివాసరావు, నవీన్ కుమార్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



# సాధారణ ప్రసవాల సంఖ్యను పెంచాలి

-జిల్లా వ్యాప్తంగా పీహెచ్సీలకు సరిపడ మందులు అందించాలి

-అందరికీ ఆరోగ్యమే ప్రభుత్వ లక్ష్యం

-జిల్లా వైద్యా ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్.కళావతీబాయి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**

జిల్లాలోని ప్రభుత్వ హస్పిటలలో సాధారణ ప్రసవాల సంఖ్య ను మరింత పెంచాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ బీ.కళావతీబాయి సూచించారు.మండలం లోని బోదులబండ ప్రాధమిక ఆరోగ్య కేంద్రం ను తనీఖీ చేశారు.పలు రికార్డులను పరిశీలించారు. సిబ్బంది కి సూచనలు, సలహాలు అందించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ...జిల్లాలోని ప్రభుత్వ హస్పిటల్ లో ప్రసవాల సంఖ్యను పెంచేలా తల్లిదండ్రులకు అవగాహాన కల్పించాలని సూచించారు.రోగులకు మందుల కొరత లేకుండా 568 రకాల మందులను సిద్ధంగా ఉంచినట్లు పేర్కొన్నారు.ప్రతీ ప్రాధమిక ఆరోగ్య కేంద్రంలో కనీసం 100 రకాల మందులను స్టాక్ ఉంచినట్లు తెలిపారు.అందరీకీ ఆరోగ్యమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పథకాలు ప్రవేశపెడుతున్నట్లు పేర్కొన్నారు. అందుకోసం ప్రభుత్వం హాస్పిటల్ లో కార్పొరేట్ వైద్య సేవలు అందిస్తు



న్నట్లు తెలిపారు. వైద్యులు,సిబ్బంది సమయపాలన పాటించాలని ఆదేశించారు. ప్రతిరోజు వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారమును తీసుకోవాలని అన్నారు. గంటల తరబడి సెల్ఫోన్లను వాడటం వలన ఆరోగ్య సమస్యలు వచ్చే ప్రమాదం ఉందని అన్నారు.కేవలం సంపాదన కోసమే కాకుండా ఆరోగ్యమును కాపాడుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రాజెక్టు అధికారి దుర్గ, బోదులబండ వైద్యాధికారి డాక్టర్ ఎస్ గీత,సిబ్బంది పాల్గొన్నారు.

# కొనసాగుతున్నవిద్యుత్ ఆర్టిజన్ రిలే నిరాహార దీక్షలు

– రెండవ రోజు ప్రారంభించిన మూడిక శ్రీనివాస్ గంట శ్రీనివాస్

– సంఘీభావం తెలిపిన సిఐటి యు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం ప్రసాద్

**ఖమ్మం (సూర్య బ్యూరో):**

విద్యుత్ సంస్థలలో రాష్ట్రవ్యాప్తంగా 20 వేలమంది ఉన్న ఆర్టిజన్ కార్మికులను గతంలో కాంట్రాక్టు కార్మికుల నుండి సంస్థలో విలీనం చేసుకున్నారు కానీ పర్మినెంట్ ఉద్యోగులకు ఇచ్చే వేతనాలు , సెలవులు రిటైర్మెంట్ బెనిఫిట్ లు వేరుగా ఉన్నాయి . ఒకే సంస్థలో పనిచేసే ఉద్యోగులకు రెండు రకాలైన విధివిధానాలు ఉండడాన్ని వ్యతిరేకిస్తూ ఏళ్ల తరబడి పనిచేస్తున్న ఆర్టిజన్లను కన్వర్షన్ చేయాలని డిమాండ్ చేస్తూ రిలే నిరాహార దీక్షలు రెండో రోజు కొనసాగాయి . ఐదు రోజులు చేసే కార్యక్రమాల్లో మిగతా రోజులకు కూడా దీక్షలు కొనసాగుతాయని జేఏసీ నాయకులు పేర్కొన్నారు . ఈ కార్మికులను కన్వర్షన్ చేయడం వల్ల సంస్థల మీద పెద్ద భారం పడదని నాయకులు తెలియజేశారు . ఈ ధర్నాను ఉద్దేశించి 1535 నాయకులు ముడిక శ్రీనివాసరావు , సిఐటియు రాష్ట్ర ఉపాధ్యక్షులు ఎం.ప్రసాద్ మాట్లాడి సంఘీభావాన్ని తెలియజేసినారు . కార్మికుల న్యాయమైన డిమాండ్లను






ప్రభుత్వం యాజమాన్యం కల్పించుకొని చర్చలకి పిలిసి ఈ సమస్యలను పరిష్కరించాలని కోరారు . లేనియెడల కార్మికులను సమీకరించి ప్రత్యక్ష ఆందోళనకు దిగునున్నట్లు వారు తెలియజేశారు . ప్రభుత్వం పట్ల , సంస్థ పట్ల తమకు పూర్తి నమ్మకం ఉందని ఈ సమస్యను వారు పరిష్కరిస్తారని ఆశిస్తున్నామని పేర్కొన్నారు.

దీక్షలో పాల్గొన్నవారు. నాయకులు అన్వర్ , జేఏసీ చైర్మన్ గంట శ్రీనివాసరావు , కన్వీనర్ ఉపేందర్ , జె నరేష్ , కె నాగరాజు , ఎల్వీ కృష్ణారావు , వై కోటేశ్వరరావు , కె. నరసింహారావు , ఎస్.కె సైదులు , డి. గోపి , తేజావత్ , ఆనందరావు , శ్రీకాంత్ , వి. నరేందర్ , ఎన్ కోటేశ్వరావు , ఎస్.డి , అజారుద్దీన్ , సాంబశివరావు , సతీష్ , నరేష్ బాబు , ఎస్ కె బషీర్ ఉద్దీన్ , టి.నాగేశ్వరరావు , కె. రవి , బి.హరి నారాయణ , తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ప్రజా పాలన గ్రామ సభలో మాట్లాడిన ఖమ్మం ఆర్డీవో నరసింహారావు

**తిరుమలాయపాలెం, సూర్య మేజర్ న్యూస్ :-**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని ఖమ్మం ఆర్డీవో నరసింహారావు తెలిపారు మంగళవారం మండలంలోని పిండిప్రోలు కాకరవాయి బచ్చోడు బచ్చోడు తండా అజ్మీర తండా బాలాజీ నగర్ తండా మహ ఒదాపురం పిండిప్రోలు రఘునాధపాలెం రాజారం తాళ్లచెరువు తిమ్మక్కపేట తిప్పారెడ్డిగూడెం



ఆయా గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలో ఆయన పాల్గొని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అర్హత కలిగిన పేదలందరికీ ఇందిరమ్మ ఇల్లు రైతు భరోసా ఇందిరమ్మ ఆత్మీయ భరోసా రేషన్ కార్డులు జారీ సంక్షేపతకాలు ను లబ్ధిదారులకు అందించేందుకు ప్రజా పాలన గ్రామసభలు నిర్వహి స్తుందన్నారు గ్రామాల్లో ప్రజా పాలన గ్రామసభలను మంగళవారం నిర్వహించారు. ఈ సభలకు హాజరైన ఆర్డీవో నరసింహారావు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరమ్మ ఇల్లు, రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, రేషన్ కార్డుల జారీ సంక్షేమ పథకాలను లబ్ధిదారులకు అందించేందుకు ప్రజా పాలన గ్రామసభలు నిర్వహిస్తుందన్నారు. లబ్ధిదారులందరికీ పారదర్శకంగా పథకాలను వర్తింపజేసేందుకు ప్రజా పాలన గ్రామసభలు ఉపయోగపడతాయన్నారు. సర్వేలలో చేసిన జాబితాలలో లబ్ధిదారుల పేర్లు రానిపక్షంలో ప్రజాపాలన గ్రామసభల్లో దరఖాస్తు అందజేస్తే అధికారులు సర్వే చేసి అర్హులైన వారందరికీ పథకాలు వర్తింప చేస్తారన్నారు. తిరుమలాయపాలెం మండలంలోని అన్ని గ్రామసభలు ప్రశాంతంగా జరుగగా పిండిప్రోలు గ్రామసభ రసాభాస జరిగింది. ఏకపక్ష నిర్ణయాలతో లబ్ధిదారులు ఎంపిక జరుగుతుందని టిఆర్ఎస్ పార్టీ నాయకులు ఆరోపించారు. ఈ క్రమంలో అధికారుల జోక్యంతో వ్యవహారం కొంత సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ పీవీ రామకృష్ణ, ఎంపీడీవో షేక్ సోలార్ సాహెబ్, సిడిపివో ఉదయశ్రీ, ఏవో సీతారాం రెడ్డి, ఏంపీఓ సూర్యనారాయణ, డిప్యూటీ తశీల్దార్ కనకం నరసింహారావు పంచాయతీ కార్యదర్శులు టి రాము ఏ అంజయ్య ప్రేమ్ సాగర్ పి వేణు వి నిఖిల్ జి శివ జి మహేందర్ వి వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

# మహిళలపై అణిచివేతకు తిప్పికొట్టాలి...లక్ష్మక్క

**కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్)**



దేశంలో మహిళల పై జరుగుతున్న అణిచివేతకు మహిళలు ఏకమై తిప్పికొట్టాలని ప్రగతిశీల మహిళ సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షురాలు పి.లక్ష్మక్క పిలుపునిచ్చారు.ప్రగతిశీల మహిళ సంఘం ఆద్వర్యంలో రెండు రాష్ట్రాల కమిటి ఐక్యత సభను మంచిర్యాలలో జరగబోవు విలీన సభకు సంభందించిన పోస్టర్ గొడ పత్రిక లను రామనరసయ్య నగర్ గ్రామంలో ఆవిష్కరించారు.ఈ సందర్భంగా లక్ష్మక్క మాట్లాడుతూ... మహిళల పై వరకట్నం వేధింపులు, హత్యాచారాలు,లైంగిక దాడుల రోజు రోజుకు పెరుగుతున్నాయని వాటిని అరికట్టలంటే తిరుగుబాటు చైతన్య ప్రతి ఒక్కరిలో కావాలన్నారు.ఈకార్యక్రమంలో అంగో.శాంతి,ఎస్కె.బియమ్మ, కోయడ అనుసూర్య,భద్రమ్మ,ఖాలి,స్వాతి పాల్గొన్నారు.

# ఖమ్మంలో ప్రారంభమైన వార్డు సభలు




**సూర్యప్రతినిది ఖమ్మం**

ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 1 నుంచి 20 వ డివిజన్ లలో మంగళవారం వార్డు సభలు కోలా హాలంగా ప్రారంభమయ్యాయి ఇవి మూడు రోజులు జరుగుతాయి.ఒక్కో డివిజన్లో ఒక్కొక్క ప్రదేశంలో వార్డు సభ ఏర్పాటు చేసి ఈ వార్డు సభలలో స్పెషల్ ఆఫీసర్, వార్డ్ ఆఫీసర్, కంప్యూటర్ ఆపరేటర్ మున్సిపల్ సిబ్బందిని ఉంచి పలు పథకాలకు దరఖాస్తు లు స్వీకరించారు. సభల్లో దరఖాస్తులు ఇవ్వనివారు నేడు కార్పొరేషన్ కార్యాలయంలో ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలో 1 నుంచి 20 డివిజన్ లలో వార్డు సభలు ఏర్పాటు చేయడం జరిగినది. ఈ వార్డు సభల్లో మంగళవారం అప్లికేషన్స్ ఇవ్వడం కుదరని 1 నుంచి 20 డివిజన్ లోని వారికోసం నేడు ఖమ్మం నగర పాలక సంస్థ కార్యాలయంలో దరఖాస్తుల స్వీకరణ కోసం ప్రత్యేకంగా కౌంటర్ ఏర్పాటు చేయడం జరుగుతుంది. అందువల్ల అప్లికేషన్ ఇవ్వనివారు ఖమ్మం నగరపాలక సంస్థ కార్యాలయానికి వచ్చి ఇవ్వగలరు

# అస్ట్రేలియా లో ఘన స్వాగతం పలికిన సాయి నిఖిల్

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



స్పోర్ట్స్ అధారిటీ పరిశీలన కోసం అస్ట్రేలియా దేశం వెళ్లిన తెలంగాణ ప్రతినిధులకు గువ్వలగూడెం వాసి ఘన స్వాగతం పలికారు.క్రీడల అధ్యయనం కోసం వెళ్లిన తెలంగాణ రాష్ట్ర బృందం కు ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని గువ్వలగూడెం కె చెందిన శాఖమూరి సాయి నిఖిల్ మంగళవారం ఘన స్వాగతం పలికారు. అస్ట్రేలియా వెళ్లిన వారిలో తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ , రాజ్యసభసభ్యులు అనిల్కుమార్,క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ శివసేనారెడ్డి లకు విమనాశ్రాయంలో ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం సన్మానించారు.

# అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతాయి

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–** తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ ఏర్పాటుతోనే పేద ప్రజలకు న్యాయం జరిగిందని కాంగ్రెస్ పినపాక మండల అధ్యక్షులు రామనాథం అన్నారు.పినపాక మండలంలో జరుగుతున్న గ్రామసభలను కాంగ్రెస్ నాయకులతో కలిసి మంగళవారం ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వ పథకాలను నిజమైన లబ్ధిదారులకు అందజేయాలనే ఉద్దేశంతో అర్హులను గుర్తించే క్రమంలో చేసిన సర్వేలో భాగంగా ప్రజాపాలన గ్రామ సభలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సమర్పించిన దరఖాస్తుల పరిశీలన తర్వాత స్థానిక సెక్రటరీల సహాయంతో చేసిన సర్వే ఆధారంగా లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించడం జరిగిందన్నారు. అర్హులైన లబ్ధిదారులకు ప్రభుత్వ పథకాలను అందజేయాలని ఉద్దేశంతో ప్రజా పాలన ప్రత్యేక గ్రామసభలలో జాబితాను ప్రకటించడం జరిగిందని, ప్రతి ఒక్క లబ్ధిదారుడికి న్యాయం చేయాలని, ప్రభుత్వ పథకాలు అందించాలని సదుద్దేశంతో స్థానిక అధికారుల ఆధ్వర్యంలో సర్వే నిర్వహించడం జరిగిందన్నారు. లబ్ధిదారుల ఎంపిక ప్రక్రియ అనేది నిరంతరంగా కొనసాగుతుందని, అర్హులైన లబ్ధిదారులు ఇంకా ఎవరైనా ఉంటే తమ దరఖాస్తులను సంబంధిత అధికారులకు ఇవ్వవచ్చని, అర్హుల జాబితా ఇంతటితో ముగియలేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో మైనార్టీ అధ్యక్షులు బషీరుద్దీన్, కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కొరస ఆనంద్, కొంబట్టిని శీను, సాంబయ్య, నవ్వాతి శ్రీను, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

# పివైఎల్ ఐక్యత సభను జయప్రదం చేయండి



**టేకులపల్లి, సూర్య (మేజర్ న్యూస్)–** నేడు యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణం లో జరిగే రెండు ప్రగతిశీల యువజన సంఘంల విలీన ఐక్యత సభను జయప్రదం చేయాలని ప్రగతిశీల యువజన సంఘం పివైఎల్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సహాయ కార్యదర్శి నోముల భానుచందర్, జిల్లా నాయకులు తోటకూరిసతీష్ కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడారు. సామ్రాజ్యవాద విష సంస్కృతి కి వ్యతిరేకంగా పోరాడుతున్న రెండు సంఘాలు వేర్వేరు నిర్మాణాలు కలిసి ఉండడం వల్ల బలమైన యువజనోద్యమాన్ని నిర్మించలేక పోతున్నామని కాబట్టి రెండు రాష్ట్ర కార్యవర్గలు చర్చించుకుని ఈనెల 22 న ఆలేరు లో విలీన ఐక్యత సభ ఏర్పాటు చేసుకోవడం జరిగిందన్నారు. ఈ సభలోకు ముఖ్య వక్తలుగా టి.పి.టి.ఎఫ్ పూర్వ రాష్ట్ర కార్యదర్శి మైసా. శ్రీనివాస్, సిపిఐ ఎంఎల్ న్యూడెమొక్రసి రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు ఆవునూరి మధు, కే. గోవర్ధన్, బండారి. ఐలయ్య, జనార్ధన్, తదితరులు పాల్గొని ప్రసంగిస్తారని తెలిపారు.ఈ ఐక్యత సభకు యువత అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

# గ్రామసభలు పకడ్బందీగా నిర్వహిస్తున్నాం

### ఈనెల 24వ తేదీ వరకు గ్రామ సభలు

### లబ్ధిదారులు గ్రామపంచాయతీలో దరఖాస్తులు అందజేయవచ్చు

### లబ్ధిదారుల ఎంపిక నిరంతర ప్రక్రియ

### తాసిల్దార్ అద్దంకి నరేష్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు



**పినపాక, సూర్య (మేజర్ న్యూస్)–** సంక్షేమ పథకాల అమలుకు గ్రామ,వార్డు సభలను పకడ్బందీగా నిర్వహిస్తున్నామని పినపాక తాసిల్దార్ నరేష్, ఎంపీడీవో రామకృష్ణ, ఎంపీఓ వెంకటేశ్వరరావు అన్నారు. మంగళవారం అధికారులతో కలిసి 8 గ్రామపంచాయతీలలో గ్రామ, వార్డు సభల నిర్వహణ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు భరోసా, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, కొత్త ఆహార భద్రత కార్డులు(రేషన్ కార్డులు), ఇందిరమ్మ ఇళ్ల పథకాలను ఈనెల 26 నుంచి అమలు చేయనున్న నేపథ్యంలో 24వ తేదీ వరకు గ్రామ సభలు ప్రభుత్వ ఆదేశానుసారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. హాజరయ్యే ప్రజల కోసం అవసరమైన మౌలిక వసతులు కల్పించామన్నారు. సభ ప్రారంభానికి ముందు ప్రభుత్వం జారీ చేసిన సందేశాన్ని చదివి వినిపించారు. హెల్ప్ డెస్క్ లు ప్రత్యేకంగా ఏర్పాటు చేసి కొత్త దరఖాస్తులు, సర్వే పరిశీలన అభ్యంతరాలను స్వీకరించామని తెలిపారు. పథకాలకు సంబంధించిన జాబితాలు సంబంధిత గ్రామపంచాయతీ కార్యాలయాల వద్ద ప్రదర్శించామన్నారు. లబ్ధిదారుల ఎంపిక నిరంతరం కొనసాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వివిధ చోట్ల ఏడీఏ తాతారావు, అగ్రికల్చర్ ఆఫీసర్ వెంకటేశ్వర్లు, సూపర్డెంట్ రమేష్, రెవెన్యూ ఇన్స్పెక్టర్లు బాలకృష్ణ, రమేష్, ఏపీవో వీరభద్రస్వామి, రెవిన్యూ సిబ్బంది, గ్రామపంచాయతీ సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది, అగ్రికల్చర్ ఆఫీసర్లు, వెలుగు సిబ్బంది, సంబంధిత శాఖ అధికారులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద రూ 12వేలు ఇవ్వాలి



**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** జాతీయ ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్ కలిగిన భూమిలేని నిరుపేదలకు ఇందిరమ్మ ఆత్మీయ భరోసా పథకం క్రింద సంవత్సరానికి రూ 12,వేలు ఇవ్వాలని ధన్బాద్ మాజి సర్పంచ్ బానోత్. రాందాస్ కోరారు. మంగళవారం ధన్బాద్ గ్రామపంచాయతీ నందు ఏర్పాటు చేసిన ప్రజాపాలన గ్రామసభలో 2023–2024 సంవత్సరంలో కనీసం 20 రోజులు పని చేసిన వారికీ మాత్రమే అర్హులుగా చూపడం వలన అసలు భూమి నిరుపేదలు, కొన్ని సంవత్సరాలనుండి పనిచేస్తు గత ఏడాది మాత్రమే పని చేయని వారు అందరు ఈ పథకానికి అర్హులు కాలేకపోతున్నారని, కావున జాబ్ కార్డ్ ఉండి భూమి లేని ప్రతి ఒక్కరికి ఆత్మీయ భరోసా పథకం వర్తింపచేయాలనీ ధన్ బాద్ గ్రామ పంచాయతీ స్పెషల్ ఆఫీస్ డా: ఆనందరావు వినతిపత్రం అందజేశారు.ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్యా. రవి, బాచిరెడ్డి , శ్రీకాంత్,నరేష్ , హరి , వీరు, ప్రేమ్ చంద్, యుగేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 17మందితో ఆటో మోటార్ జిల్లా కమిటీ ఎన్నిక



**టేకులపల్లి, సూర్య (మేజర్న్యూస్)–** టేకులపల్లి తెలంగాణ ప్రోగ్రెసివ్ అండ్ మోటార్ వర్కర్స్ యూనియన్ –టియుసిఐ (అనుబంధం) భద్రాద్రి కొత్తగూడెం జిల్లా నూతన కమిటీని17 మందితో మహాసభ ఎన్నుకున్నదని, టియుసిఐ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శి షేక్ యాకుబ్ షావలి మంగళవారం తెలిపారు. అనంతరం, మోటర్ కార్మికుల మహాసభలో మోటర్ యూనియన్ ను టియుసిఐ లోవిలీనం కొరకు ,తీర్మానాన్ని చేస్తూ మహాసభ ఆమోదం పొందారు. ఏడుగురు ఆఫీస్ బేరర్లుగా పదిమంది కార్యవర్గ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు తెలిపారు.జిల్లా అధ్యక్షులుగా, ఎంచంద్రశేఖర్, ఓబీ, డ్రైవర్, కొత్తగూడెం అధ్యక్షులు, ఉపాధ్యక్షులుగా, దనసరి రాజేష్, డ్రైవర్ టేకులపల్లి, రాయల సిద్దు, జూలూరుపాడు, ఆటో డ్రైవర్, ప్రధానకార్యదర్శి, పాయం వెంకన్న, బాడీ లారీ డ్రైవర్ ఇల్లందు, సహాయ కార్యదర్శులుగా, వేల్పుల రమేష్ పాల్వంచ, ఆటో డ్రైవర్, కోశాధికారిగా పిల్లి మల్లేష్, ఆటో డ్రైవర్ ఇల్లందు,కార్యవర్గ సభ్యులుగా, గుగులోత్ మాదార్, డ్రైవర్, టేకులపల్లి, కుక్కమూడి ప్రసాద్, ఆటో డ్రైవర్లుగా శంభునిగూడెం, మధు జూలూరుపాడు, కీసరి వెంకటేష్ దమ్మపేట ఆరుగురిని కోఆప్షన్ సభ్యులుగా మహాసభ ఎన్నుకున్నదని తెలిపారు. ఐదు తీర్మానాలు ఆమోదించామన్నారు. ఆటో ,క్యాబ్ ,మ్యాజిక్ జీవిత చరిత్ర డ్రైవర్లకు రూ 12వేలు వెంటనే ఇవ్వాలని,టిప్పర్ డ్రైవర్లకు కెటిసి లో రెస్ట్ షెడ్డు ఏర్పాటు చేయాలని, మోటార్ సంక్షేమ బోర్డును ఏర్పాటు చేయాలని,అర్హులైన ఆటో మోటార్ డ్రైవర్లకు ఆసరా పింఛన్లు, ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలని తీర్మానించినట్లు తెలిపారు.

# టిబిజికేఎస్ బ్రాంచ్ ముఖ్య సమావేశం



**కొత్తగూడెం సింగరేణి,సూర్య(మేజర్ న్యూస్)–** గుర్తింపు సంఘం ఎఐటియుసి మరియు ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి గెలిచి సంవత్సరం గడిచిన కార్మిక సమస్యలు పట్టించుకోవడం లేదని టిబిజికేఎస్ ఆరోపించారు. టిబిజికేఎస్ బ్రాంచ్ ముఖ్య సమావేశంలో తెలంగాణ బొగ్గు గని కార్మిక సంఘం కార్పొరేట్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రెటరీ కాపు కృష్ణ,సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ కూసాన వీరభద్రం మాట్లాడారు.చందాల పేరుతో కార్మికుని అనుమతి లేనిదే ఎఐటియుసి మరియు ప్రాతినిధ్య సంఘం ఐఎన్టియుసి చందాలు వసూలు చేస్తున్నారన్నారు.ఈ సమావేశంలో కార్పొరేట్ వైస్ ప్రెసిడెంట్ తుమ్మ శ్రీనివాసరావు, కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ గడప రాజయ్య,కేంద్ర సంయుక్త కార్యదర్శి వాసికర్ల కిరణ్ కుమార్,సెంట్రల్ కమిటీ సభ్యులు ప్రసాద్,పిట్ కార్యదర్శి మోయ సూర్యనారాయణ,పివికె పిట్ కార్యదర్శి వెంకటేశ్వర్లు, జె.వి.ఆర్ ఓపెన్ కాస్ట్ పిట్ కార్యదర్శి తిరుపతయ్య ఫిట్టర్,సెంట్రల్ వర్క్ షాప్ పిట్ కార్యదర్శి సూరజ్,అసిస్టెంట్ ఫిట్ కార్యదర్శి అమరేందర్,కిష్టారం పిట్ కార్యదర్శి ఆంజనేయులు,కొత్తగూడెం ఏరియా బ్రాంచ్ సెక్రటరీ అశోక్,సెంట్రల్ వర్క్ షాప్ క్రెడిట్ సొసైటీ డైరెక్టర్ వేముల శైలేష్ కిరణ్,శ్రావణ్, అనుదీప్, హనుమంతు,మురళీ కృష్ణ , ఈ.వెంకటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

# పివైఎల్ జిల్లా కమిటీ సభ్యులుగా సతీష్ ఎన్నిక



టేకులపల్లి,సూర్య (మేజర్ న్యూస్)– ప్రగతిశీల యువజన సంఘం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కమిటీ సభ్యులుగా తోటకూరి సతీష్ ను ఎన్నుకున్నట్లు పివైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి నోముల భానుచందర్ తెలిపారు. మంగళవారం ఇల్లందు పట్టణంలోనే ఐఎఫ్టియు కార్యాలయంలో జరిగిన రెండు జిల్లా కమిటీల సమావేశంలో నూతన జిల్లా కమిటీన 21 మందితో ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. టేకులపల్లి మండల కార్యదర్శిగా పని చేస్తున్న తోటకూరి. సతీష్ని ఎన్నుకోవడం జరిగింది అని ప్రగతిశీల యువజన సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులుగా మోకాళ్ళ. రమేష్ ను ఎన్నుకున్నట్లు తెలిపారు.

# కాంగ్రెస్ మ్యానిఫెస్టో అమలు చేయడంలో విఫలం





సిఐటియూ ఆధ్వర్యంలో 10 కె.పాదయాత్ర చేసిన ఆశా వర్కర్లు

**కొత్తగూడెం సింగరేణి ,సూర్య(మేజర్ న్యూస్)–** ఎన్నికలకు ముందు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో ఇచ్చిన హామీలను అమలు చేయాలని,ఈ సంవత్సర కాలం లో మూడు సార్లు హెల్త్ కమీషనర్ ఇచ్చిన హామీలను అమలు లో ప్రభుత్వం ఘోర వైఫల్యం చెందిందని సిఐటియూ జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ అన్నారు.ఆశా వర్కర్ల సమస్యల పరిష్కారం కోసం ఆశా వర్కర్ల యూనియన్ ఆద్వర్యం లో పాల్వంచ మున్సిపల్ కార్యాలయం నుండి జిల్లా కలక్టర్ కార్యాలయం వరకు వెయి మంది ఆశా కార్మికులు పాదయాత్ర నిర్వహించారు.పాదయాత్ర అనంతరం కలక్టర్ కార్యాలయం ముందు గంట సేపు ధర్నా కార్యక్రమం నిర్వహించారు.ధర్నా సందర్భంగా జిల్లా అధ్యక్షులు పూనెం ఝాన్సి అధ్యక్షత జరిగిన సభలో సిఐటియూ జిల్లా కార్యదర్శి ఎ.జె.రమేష్ మాట్లాడుతూ ఎన్నికలకు ముందు జరిగిన సమ్మె సందర్భంగా రాష్ట్ర వ్యాప్తంగా అన్ని ఆశా వర్కర్ల టెంట్ల వద్దకు ప్రస్తుత ప్రభుత్వం లో ఉన్న ముఖ్యమంత్రి తో సహా మంత్రులంతా వచ్చి వచ్చేది ప్రజా పాలన అని,ఇందిరమ్మ రాజ్యం వస్తుందని,ఆశా వర్కర్లు కోరుకుంటున్నట్లు కాంగ్రెస్ మ్యానిఫెస్టోలో రూ 18 వేలు ఫిక్స్ డ్డ్ వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని,ఈ హామీని ఈ రోజు వరకు అమలు చేయలేదని అన్నారు.ఈ హామీల అమలు కోసం ఈ సంవత్సర కాలం లో మూడు సార్లు వైద్య ఆరోగ్య శాఖ కమీషనర్ కార్యాలయం వద్ద ధర్నా చేయగా ఫిక్స్ డ్ వేతనం ప్రభుత్వం దృష్టికి తీసుకువెల్తామని,మట్టి ఖర్చులను రూ 50 వేలు ఇస్తామని, ప్రమాద భీమా సౌకర్యం కింద రూ 50 లక్షలు ఇస్తామని హామీలు ఇచ్చారని అన్నారు.వీటి అమలు కోసం ప్రభుత్వం దృష్టి పెట్టడం లో వైఫల్యం చెందారని అన్నారు.ఇప్పటికైనా ప్రభుత్వం తక్షణమే ఇచ్చిన హామీలను అమలు చేయాలని ,రాబోయే బడ్జెట్ సమావేశాల్లో రూ 18 వేలు ఫిక్స్ డ్ వేతనం కి నిర్ణయం తీసుకోవాలని లేనియెడల అన్ని జిల్లా కలెక్టర్ కార్యాలయాల ముందు రిలే నిరాహారదీక్షలు చేస్తామని హెచ్చరించారు. సిఐటియూ జిల్లా అధ్యక్షులు కె.బ్రహ్మాచారి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ లను తీసుకువచ్చి ఉన్న కార్మిక హక్కులను కాలరాసే ప్రయత్నం చేస్తున్నారని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ఆశా వర్కర్ల పై పని భారం మోపుతున్నదని అన్నారు.వయసు ఎక్కువ అనే పేరుతో ఆశా వర్కర్స్ ని తొలగించడానికి ప్రయత్నించారని ,ఆ ప్రయత్నాన్ని యూనియన్ గా అడ్డుకున్నామని అన్నారు.అదనపు పని అప్పజెప్పిన ప్రతి సందర్భం లో ప్రభుత్వం తో పోరాడి అదనపు పనిని తగ్గించుకోగలిగామని అన్నారు.ధర్నా సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయం అధికారి మోహన్ రావు కి వినతిపత్రం అందజేశారు.పై సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వం దృష్టికి తీసుకువెతామని హామీ ఇచ్చారు.ఈ పాదయాత్ర, ధర్నా కార్యక్రమం లో సిఐటియూ జిల్లా కోశాధికారి జిలకర పద్మ,ఉపాధ్యక్షులు పిట్టల అర్జున్, దొడ్డ రవి కుమార్,నబీ, సహాయ కార్యదర్శిలు వీరన్న, సత్య, జిల్లా కమిటీ సభ్యులు భూక్యా రమేష్, ఆశా వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు పునేం ఝాన్సీ, కార్యదర్శి ధనలక్ష్మి, ఆశ, నాయకులు జయ, రుక్మిణి, విజయలక్ష్మి, సుశీల, సుగుణ, రమణ, చిన్నక్క, తారా, దేవి, పద్మ, ఉష, తదితరులు పాల్గొన్నారు.




# సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర రాష్ట్ర కార్యదర్శిగా బట్టు వీరన్న నాయక్



**పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)–** సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర నూతన రాష్ట్ర కార్యదర్శిగా పాల్వంచ మండలం కరకవాగు గ్రామానికి చెందిన బట్టు వీరన్న నాయక్ నియమించినట్లు సేవాలాల్ బంజారా సంఘం తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్ తెలిపారు. మంగళవారం వారికి నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ప్రసాద్ నాయక్ మాట్లాడుతూ కొత్తగా నియమకులైనవారు సంఘం నియమ నిబంధనలు లోబడి పని చేయాలని, గిరిజన హక్కుల కోసం గిరిజనుల అభివృద్ధి కోసం సంఘం ఆధ్వర్యంలో పాటుపడాలన్నారు. రాష్ట్ర కార్యదర్శిగా నియామకమైన భట్టు వీరన్న నాయక్ మాట్లాడుతూ తన మీద నమ్మకంతో రాష్ట్ర కార్యదర్శిగా నియమించిన సేవాలాల్ బంజారా సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లావుడియా ప్రసాద్ నాయక్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు నునావత్ రాంబాబు నాయక్ కృతజ్ఞతలు తెలిపారు. గిరిజన జాతి పక్షాన నిలబడి పోరాటం చేస్తానని సంఘ నియమాలకు లోబడి పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బోడ మంగ్యా నాయక్, లక్ష్మీదేవి పల్లి మండల నాయకులు బోడా గణేష్ నాయక్, మంగ్యా నాయక్ కోటి నాయక్, తదితరులు పాల్గొన్నారు.

# స్పష్టత లేని ఇందిరమ్మ సభలు





ప్రశ్నిస్తే మైకు కట్ చేస్తారా ???

అధికారుల వైఖరిపై ధర్నా చేసిన సిపిఎం నాయకులు.

అధికారుల తీరుపై మండిపడ్డ సీపీఎం నేత భూక్యా రమేష్.

**కొత్తగూడెం అర్బన్,సూర్య(మేజర్ న్యూస్)–** కొత్తగూడెం పట్టణంలో మంగళవారం నుండి ప్రారంభమైన ఇందిరమ్మ సభలో ఒకటో వార్డులో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై రేషన్ కార్డులు ఇందిరమ్మ ఇల్లు తదితర సమస్యలపై స్పష్టమైన హామీ ఇవ్వాలని దరఖాస్తుదారులకు జాబుతారీతనంగా రసీదులు ఇవ్వాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు భూక్య రమేష్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతున్న సందర్భంలో సమాధానం చెప్పలేక అధికారులు పోలీసులు ఏకమై మాట్లాడుతున్న మైకు కరెంటు ఆఫ్ చేసి సిగ్గుమాలిన చర్యకు దిగజారి పోవడం నేడు ఇందిరమ్మ సభలు కనబడిందనీ భూక్య రమేష్ అధికారులను ప్రభుత్వాన్ని విమర్శించారు. పేద ప్రజలు అర్హులైన ప్రజలు దరఖాస్తు చేసుకున్న సంక్షేమ పథకాలు వారికి దక్కుతాయన్న ఆశతో వేయికళ్లతో ఎదురుచూస్తున్న ఇందిరమ్మ సభలలో ప్రజల్ని మాట్లాడించకపోవడంపై సిపిఎం పార్టీ తీవ్రంగా వ్యతిరేకించింది. ఈ సందర్భంగా భూక్యా రమేష్ ఆ సభలో మాట్లాడుతూ ఇందిరమ్మ ఇల్లు కేటాయింపులో పారదర్శకత లోపించిందని ,అర్హులైన వారికి కాకుండా అనర్హులకు కూడా ఇందిరమ ఇండ్లు మంజూరు అయ్యాయని ,అర్హత కలిగిన వారికి రేషన్ కార్డులు రాలేదని, రేషన్ కార్డులలో కుటుంబ సభ్యుల పేర్లు నమోదు కాలేదని, ఇందిరమ్మ ఇల్లు దరఖాస్తు చేసుకోవాలంటే రిజిస్ట్రేషన్ పట్టా ఉండాలని, పట్టా లేకుంటే ఇందిరమ్మ ఇండ్లు రాదని, అనేక సమస్యలు ప్రజలు ఎదుర్కొంటున్నారని వాటికి సరైన సమాధానం ఇవ్వలేక అధికారుల వద్ద స్పష్టత లేకపోవడం వల్ల ఇందిరమ్మ సభ అంతా గందరగోళంగా మారి స్పష్టత లోపించిందని భూక్య రమేష్ విమర్శించారు. ఈ సందర్భంగా ఎమ్మార్వో త్రీటౌన్ సీఐ అక్కడికి చేరుకొని సభ వద్దకు చేరుకొని గందరగోళాన్ని సద్దుమణిగేలా చేసి ప్రజల సమస్యలపై స్పష్టత ఇవ్వాలని సిపిఎం నేతలు నిలదీశారు ఈ సందర్భంగా ఎమ్మార్వో మాట్లాడుతూ డబల్ బెడ్ రూమ్ ఇండ్లు గతంలో వచ్చిన వారందరికీ తప్పకుండా కేటాయిస్తామని అర్హులైన వారికి ఇందిరమ్మ ఇండ్లు చేపించి న్యాయం చేస్తామని రేషన్ కార్డులు అందరికీ అందేలా చేస్తామని హామీ ఇవ్వడంతో అక్కడి ధర్నాలు విరమించడం జరిగింది. సిపిఎం నాయకులు, మాడుగుల ప్రభాకర్ ,జ్యోతి, బన్సీలాల్ కుమార్ రమణ తదితరులు పాల్గొన్నారు.